ఊపిరి పోసే ప్రాణదాతలు



నేడు డాక్టర్స్ డే

ప్రతి ఏటా జులై 1వ తేదీన డాక్టర్స్‌డేను నిర్వహించుకుంటున్నాం. రోగుల ప్రాణాలను కాపాడేందుకు వైద్యులు చేసే నిరంతర సేవలను గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అనుక్షణం ఆరోగ్యాన్ని శారీరక, మానసిక స్థైర్యాన్ని అందించే డాక్టర్స్‌కు ఏమిచ్చినా రుణం తీర్చుకోలేం. ఆ ప్రాణదాతలు పోసే ఊపిరితో గుండెల నిండుగా కృతజ్ఞతలు నింపుకొని పదేపదే గుర్తు చేస్తూ ఉండేందుకు వారి కోసం ప్రపంచమంతట ఒక రోజు కేటాయించింది. అదే ప్రపంచ డాక్టర్స్ డే..

వివరాలు 3వ పేజీలో..

డాక్టర్స్ డే శుభాకాంక్షలు



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

ఉమ్మడి నల్లగొండ జిల్లా

ADVT Feature

పేజీలు : 12 | 01 జులై 2024 | ప్రత్యేక అనుబంధం

కాళ్ల చిరచిరకు సమర్థ చికిత్స

కాళ్లలో చిరచిర బాగా ఇబ్బంది పెడుతుంది. కాళ్లలో ఏదో పాకుతున్నట్టు అనిపించటం, కదిలించలేకుండా ఉండకపోవటం చాలా చిరాకు కలిగిస్తాయి. ఈ లక్షణాలు కొందరికి ఎప్పుడో అప్పుడే కనిపిస్తే.. మరికొందరికి రోజూ తలెట్టొచ్చు. ఇవి సాయంత్రం ,రాత్రిపూట ఎక్కువవుతూ ఉంటాయి కూడా. దీంతో నిద్ర రాత్రిపూట ఎక్కువవుతూ ఉంటాయి కూడా. దీంతో నిద్ర సరిగా పట్టక సతమతమవుతుంటారు. ప్రతి పది మందిలో ఒకరు కాళ్ల చిరచిరతో బాధపడుతుంటారు. వీరిలో 2 నుంచి 3శాతం మందిలో సమస్య తీవ్రంగానూ ఉంటుంది. దీనికి కారణమేంటన్నది ఇప్పటికీ కచ్చితంగా తెలియదు. కానీ దీంతో బాధపడేవారిలో కుంగుబాటు, ఆందోళన, గుండెజబ్బులు, అధిక రక్తపోటు, మధుమేహం వంటి ఇతరత్రా సమస్యలూ కనిపిస్తుంటాయి. కాళ్ల చిరచిర ముప్పు పెరగటానికి దోహదం చేసే 22 జన్యు భాగాలను గత అధ్యయనాలు గుర్తించాయి. అయినప్పటికీ దీనికి సంబంధించి జీవసూచికలు మా బయటపడలేదు. వీటిని గుర్తించగలిగితే కాళ్ల చిరచిర నిర్ధరణకు ఉపయోగించుకోవచ్చు. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ పరిశోధకుల బృందం నిర్వహించిన భారీ జన్యు అధ్యయనం కొత్త ఆశలు రేకెత్తిస్తోంది. ఇందులో కొత్తగా 140 జన్యు ముప్పు భాగాలు బయట పడ్డాయి. మగవారిలో కన్నా ఆడవారిలో కాళ్ల చిరచిర ఎక్కువే అయినా జన్యు విశ్లేషణలో ఎలాంటి తేడాలూ కనిపించకపోవటం విచిత్రం. జన్యువులే కాకుండా హార్మోన్ల వంటి ఇతరత్రా అంశాలూ ఇందులో పాలు పంచుకుంటుండొచ్చని ఇది సూచిస్తోంది. నాడులు,మెదడు పనితీరులో కీలక పాత్ర పోషించే గ్లుటమేట్ రిసెప్టర్ 1, 4 అనే జన్యువుల్లో తేడాలు ఉంటున్నట్టూ పరిశోధకులు గుర్తించారు. మూర్ఛను తగ్గించటానికి ప్రస్తుతం వాడుతున్న రెండు మందులతో వీటిని నియంత్రించే అవకాశం ఉండటమూ గమనార్హం. కాళ్ల చిరచిరను ఇవి బాగా తగ్గిస్తున్నట్టు ఇప్పటికే తొలి ప్రయోగ పరీక్షల్లో వెల్లడైంది కూడా. వయసు, లింగ భేదం, జన్యు సూచికల ఆధారంగా కాళ్ల చిరచిర ముప్పు పొంచి ఉన్నవారిని కచ్చితంగా గుర్తించొచ్చనీ పరిశోధకులు చెబుతున్నారు. ఇది విస్తృతంగా అందుబాటులోకి వస్తే చికిత్స తేలిక కాగలదు.



మెట్ఫార్మిన్ మరో మేలు

మధుమేహం గలవారికి మెట్ఫార్మిన్ మందును డాక్టర్లు సూచిస్తుంటారు. ఇది ఇన్సులిన్ సామర్థ్యాన్ని ఇనుమడింపజేస్తుంది. కాలేయం నుంచి విడుదలయ్యే గ్లూకోజు మోతాదులను తగ్గిస్తుంది. శరీరం గ్లూకోజును గ్రహించు కోవటానికి తోడ్పడుతుంది. అంతేకాదు. జీర్ణకోశ, రొమ్ము, మూత్రకోశ క్యాన్సర్ల ముప్పు తగ్గటానికీ తోడ్పడుతున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి. మెట్ఫార్మిన్ ప్రయోజనాల విషయంలో తాజాగా మరో కొత్త విషయం బయటపడింది. ఇది మైలోప్రొలిఫరేటివ్‌నియోప్లాజమ్స్ (ఎంపీఎన్స్) అనే రక్తక్యాన్సర్ ముప్పు తగ్గటానికీ దోహదం చేస్తున్నట్టు వెల్లడైంది. ఈ సమస్య ఎముకమజ్జలోని మూలకణాలు అసాధారణంగా మార్పు చెందటం వల్ల తలెత్తుతుంటుంది. మెట్ఫార్మిన్కు వాపు ప్రక్రియను తగ్గించే గుణముంది. క్యాన్సర్లకూ వాపు ప్రక్రియకూ ప్రత్యక్ష సంబంధం ఉండటం వల్ల ఈ అధ్యయన ఫలితాలు ఆసక్తి కలిగిస్తున్నాయి.

క్యాన్సర్ చికిత్సకు పేగు బ్యాక్టీరియా ఉత్తేజం

క్యాన్సర్ చికిత్సలో ఇమ్యునోథెరపీ రోజురోజుకీ ప్రాచుర్యం పొందుతోంది. ఇది రోగనిరోధక కణాలను కణితుల మీద దాడి చేసేలా పురికొల్పుతుంది. ఈ చికిత్సలో వాడే ఇమ్యూన్ చెప్పాయింట్ ఇన్హిబిటార్ మందులు టి కణాలను ప్రశాంతంగా ఉంచే సహజ మార్గాలను సడలించటం ద్వారా రోగనిరోధక శక్తిని ఉత్తేజితంచేస్తాయి. అయితే ఇమ్యునోథెరపీతో సుమారు ప్రతి ఐదుగురిలో ఒకరికే ఫలితం కనిపిస్తుంటుంది. ఎందుకంటే కొన్ని కణితులు రోగనిరోధక కణాలను అణచి వేస్తుంటాయి. మందుల సామర్థ్యాన్ని తగ్గించేస్తుంటాయి. ఇలాంటి ఇబ్బందిని తొలగించటానికి, చికిత్సకు స్పందించనివారికి ఇమ్యునోథెరపీ ఉపయోగపడేలా తీర్చిదిద్దటంలో వాషింగ్టన్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మెడిసిన్ పరిశోధకులు ముందడుగు వేశారు. ఎలుకల పేగుల్లో ఉండే రుమినోకాకస్ నావస్ అనే బ్యాక్టీరియా ఇమ్యునోథెరపీ ప్రభావాన్ని ఇనుమడింప జేస్తున్నట్టు గుర్తించారు. క్యాన్సర్ కణాల మీద దాడి చేసేలా శరీర రోగనిరోధక వ్యవస్థను సమీకరించటంలో ఈ బ్యాక్టీరియా ముఖ్య పాత్ర పోషిస్తోందని అధ్యయనానికి నేతృత్వం వహించిన మార్కో కొలానా చెబుతున్నారు. ఇమ్యునోథెరపీ మందుల సామర్థ్యాన్ని పెంచే ప్రొబయాటిక్స్‌ను రూపొందించటానికిది తోడ్పడగలదని, ఫలితంగా మరింత ఎక్కువ మంది క్యాన్సర్ బాధితులకు ప్రయోజనం చేకూరగలదని ఆశిస్తున్నారు.





ఊపిరి పోసే ప్రాణదాతలు

ప్రతి ఏటా జులై 1వ తేదీన డాక్టర్స్‌డేను నిర్వహించుకుంటున్నాం. రోగుల ప్రాణాలను కాపాడేందుకు వైద్యులు చేసే నిరంతర సేవలను గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అనుక్షణం ఆరోగ్యాన్ని శారీరక, మానసిక స్థైర్యాన్ని అందించే డాక్టర్స్‌కు ఏమిచ్చినా రుణం తీర్చుకోలేం. ఆ ప్రాణదాతలు పోసే ఊపిరితో గుండెల నిండుగా కృతజ్ఞతలు నింపుకొని పదేపదే గుర్తు చేస్తూ ఉండేందుకు వారి కోసం ప్రపంచమంతట ఒక రోజు కేటాయించింది. అదే ప్రపంచ డాక్టర్స్ డే..



డాక్టర్స్ డే చరిత్ర

జార్జియాలోని విండార్లో డాక్టర్ చార్లెస్ బి. తల్మండ్ గొప్ప వైద్యుడు. ఆయన రోగుల కోసం చేస్తున్న సేవను చూసి ఆయన భార్య బ్రౌన్‌తల్మండ్ ఆశ్చర్య పోయింది. డాక్టర్లు రోగుల కోసం తమ వ్యక్తిగత జీవితాన్ని పక్కన పెట్టి నిరంతరం వారు పడుతున్న తపన, చేస్తున్న సేవలకు గుర్తుగా వారి గౌరవార్థం సంవత్సరంలో ఒక రోజును కేటాయించింది. వారి సేవలను మననం చేసుకుంటూ కృతజ్ఞతగా శుభాకాంక్షలు చెప్పాలని భావించింది.


విండార్లో 1933 మార్చి 30న తొలి డాక్టర్స్ డేను పాటించారు. ఆ రోజున గ్రీటింగ్ కార్డులు పంపడం, అసువులు బాసిన డాక్టర్లకు పూలతో నివాళులర్పించటం ద్వారా తొలి డాక్టర్స్ డే నిర్వహించారు. యుఎస్ 1958 మార్చి 30న డాక్టర్స్ పాటిస్తూ ప్రతినిధుల సభ తీర్మానించింది.

మార్చి 30వ తేదీన నేషనల్ డాక్టర్స్‌డేగా పాటించాల్సిందిగా 1990 అక్టోబర్ 20 జార్జిబుష్ చట్టం చేశారు. మన భారత దేశంలో ప్రతి ఏటా జులై1న నేషనల్ డాక్టర్స్‌డేగా పాటిస్తున్నాం. ప్రముఖ డాక్టర్ బిదన్‌చంద్ర రాయ్ గౌరవార్థం ఈ రోజును నిర్ణయించారు. ఈయన 1882 జులై1 బీహార్‌లోని పాట్నా జిల్లాలో ఉన్న బకీంపూర్‌లో జన్మించారు. తండ్రి పేరు ప్రకాష్ చంద్ర .బిసి రాయ్ 14వ ఏటే తన తల్లిని కోల్పోయారు.

అవివాహితుడైన డాక్టర్ బిసి రాయ్ తన ఆస్తులతో పాట్నాలో ఒక ట్రస్ట్ ఏర్పాటు చేసి సామాజిక సేవలకు దానిని అంకితం చేశారు. 1909–11మధ్య ఇంగ్లాండ్‌లో వైద్యవిద్య పూర్తిచేసుకుని 1911లో భారతదేశానికి వచ్చి కలకత్తాలోని మెడికల్ కాలేజీలో ప్రొఫెసర్‌గా పనిచేశారు. జాదవపూర్ టిబి హాస్పిటల్, ఆర్‌జి బార్ వెడికల్ కాలేజ్, కమలా నెహ్రూ హాస్పిటల్, విక్టోరియా మెడికల్ ఇన్‌స్టిట్యూట్, చిత్తరంజన్ క్యాన్సర్ హాస్పిటల్ మొదలగు వైద్య ఆరోగ్య సంబంధిత సంస్థలను నెలకొల్పి వాటిద్వారా అపారమైన సేవలందించారు. 1926లో ప్రత్యేకంగా మహిళలు, పిల్లల కోసం చిత్తరంజన్ సేవాసదన్ పేరుతో వైద్యశాలను ఏర్పాటుచేసి మహిళల కోసం నర్సింగ్ శిక్షణా సంస్థను ఏర్పాటు చేశారు.

రాజకీయ రంగంలో డాక్టర్ బిసి రాయ్ :1925లో రాజకీయ రంగప్రవేశం చేశారు. బారకపూర్ అసెంబ్లీ నుంచి పోటీచేసి ప్రముఖుడైన "గ్రాండ్ ఓల్డ్ మ్యాన్ ఆఫ్ బెంగాల్" పేరొందిన సురేంద్రనాథ్ బెనర్జీపై గెలుపొందారు. 1922–28 మధ్య కలకత్తా మెడికల్ జర్నల్‌కు సంపాదక బాధ్యతలు నిర్వర్తించారు. 1928లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సభ్యునిగా, కలకత్తా మేయర్ గా, 19426 కోలకత్తా విశ్వవిద్యాలయానికి వైస్ ఛాన్సలర్ గానూ ,1943లో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు ప్రెసిడెంట్‌గానూ ఎన్నికయ్యారు. విద్యావైద్య రంగాల్లో ఆయన సేవలకు గౌరవార్థం 1944లో డాక్టరేట్ పొందారు.

1948 జనవరి13వ తేదీన పశ్చిమ బెంగాల్ రెండో ముఖ్య మంత్రిగా పదవి చేపట్టారు. 1961 ఫిబ్రవరి 4న ఆయనకు భారతరత్న వరించింది. భారత ప్రభుత్వం 1962లో జులై1వ తేదీన ఆయన గౌరవార్థం డాక్టర్స్ డేగా నిర్వహించాలని ప్రకటించింది. 1976 నుంచి వివిధ రంగాలలో సేవలందించిన వారికి డాక్టర్ బిసి రాయ్ పేరుమీద అవార్డులను ప్రదానం చేస్తున్నారు. నేటి వైద్యులకు, వైద్య విద్యార్థులకు డాక్టర్ బిసిరాయ్ ఆదర్శ ప్రాయులు. ఆ మహానుభావుని ఆదర్శాలను నేటి వైద్యులు ఆచరించాలని కోరుకుంటున్నాం.











మహిళలకు మాతృత్వం ఒక వరం

- గర్భధారణ లక్షణాలు, గర్భిణులు పాటించాల్సిన నియమాలపై డాక్టర్ పద్మజ సూచనలు

నవతెలంగాణ-భువనగిరి

మహిళలకు మాతృత్వం ఒక వరం అని, మహిళల గర్భధారణ లక్షణాలు, గర్భిణులు పాటించాల్సిన నియమాలపై డాక్టర్ పద్మజ సంతాన సాఫల్య ప్రసూతి కేంద్రం హబ్సిగూడ హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ పద్మజ దివాకర్ అన్నారు. మహిళలు వివాహం అయినప్పటి నుంచి అమ్మ అనే పిలుపు కోసం ఎంతో ఆరాట పడిపోతుంటారు. ఇక తను గర్భం దాల్చానన్న విషయం తెలియగానే ఆమె ఆనందానికి అవధులు ఉండవనే చెప్పాలి. సాధారణంగా ఓ బిడ్డ తల్లి కడుపులో గరిష్ఠంగా 38 వారాల పాటు ఉన్న మొత్తం గర్భవధి కాలాన్ని మాత్రం 40వారాలుగా పరిగణిస్తారు. ఎందుకంటే గర్భం యొక్క మొదటి వారం చివరి ఋతుస్రావం తేదీని బట్టి నిర్ణయించబడుతుంది. గర్భధారణ సమయంలో మహిళల శరీరం అనేక మార్పులకులోనై శిశువుకు జన్మనిస్తుంది. ఈ సమయంలో మహిళలు మనసును ఎంత ప్రశాతంగా, జాగ్రత్తగా మరియు ఆనందంగా ఉంటే పుట్టే పిల్లలు అంత ఆరోగ్యంగా జన్మిస్తారు. గర్భధారణ సమయంలో స్త్రీలందరూ ఒకే విధమైన లక్షణాలను కలిగి ఉండరు. ముఖ్యంగా మొదటి నెల గర్భవతిగా ఉన్నప్పుడు ఈ కింది లక్షణాలను కలిగి ఉంటారు.

గర్భధారణ యొక్క లక్షణాలు:

గర్భధారణ సమయంలో మహిళల్లో కనిపించే అత్యంత సాధారణ లక్షణం ఋతుస్రావం ఆగిపోవడం. లేదా ఆలస్యంగా రావడం కూడా గర్భధారణ మొదటి దశగా భావించాల్సి ఉంటుంది. అలాగే అండం ఫలదీకరణ చెంది గర్భాశయానికి అతుక్కుంటున్నప్పుడు 6-12 రోజుల మధ్యలో ఇలా జరుగుతుంది. గర్భధారణ సమయంలో వికారం, వాంతుల సమస్యను దాదాపు 60-70 శాతం మంది మహిళలు ఎదుర్కొంటుంటారు. ఈ సమస్య రోజులో ఎప్పుడైనా (ఉదయం, సాయంత్రం) రావచ్చు. శరీరంలో గర్భధారణ హార్మోన్ల స్థాయిలు పెరగడం వల్ల ఈ వాంతులవుతాయి. అలాగే హార్మోన్ల మార్పుల కారణంగా మహిళలు చాలా అలసిపోతారు. అలాగే తరచుగా మూత్రవిసర్జన అవ్వడం. మలబద్ధకం: మహిళలు గర్భం దాల్చినప్పుడు మొదటి కొన్ని వారాలలో పెరుగుతున్న హార్మోన్ స్థాయిలు జీర్ణవ్యవస్థను నెమ్మదిస్తాయి. దీని ఫలితంగా వీరిలో జీర్ణ సమస్యలు మరియు మలబద్ధక సమస్యలు తలెత్తుతాయి. మొదటి మూడు నెలల్లో కళ్లు తిరగడం మరియు మైకం రావడం సహజం. జస్టేషనల్ డయాబెటిస్ తో బాధపడుతున్న వారు ఈ విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. అలాగే గర్భం ప్రారంభదశలో



వాసన గ్రహించే శక్తిని అధికంగా కలిగి ఉంటారు. ఈ సమయంలో చాలా మంది గర్భవతులు చూట్టు పక్క వచ్చే ఏ రకమైన వాసనను అయినా సరే ఇట్టే పసిగట్టేస్తుంటారు. శరీరంలో హార్మోన్ల స్థాయిలు పెరగడం వల్ల తలనొప్పికి కారణమవుతుంది. కొంతమంది స్త్రీలు కడుపు మరియు నడుము భాగంలో తిమ్మిరిని అనుభవిస్తుంటారు. కొన్ని ఆహారాల యొక్క వాసనలు కొంతమంది మహిళలకు వికారం కలిగించవచ్చు మరియు మరికొందరు అయితే ఒక నిర్దిష్ట ఆహారాన్ని తినాలని ఆరాటపడవచ్చు.

గర్భిణులు తీసుకోవాల్సిన ఆహారాలు:

గర్భిణీలు సమతుల్య పౌష్టికాహారం తీసుకోవడం తల్లికి మరియు కడుపులో పెరుగుతున్న పిండానికి చాలా అవసరం. ఈ సమయంలో గర్భణీలు ఏవి తినాలి, ఏవి తినకూడదో తెలుసుకోవటం కూడా చాలా ముఖ్యం. సాధారణంగా గర్భిణీ స్త్రీలు ఆరోగ్యకరమైన గర్భధారణను కలిగి ఉండడానికి ప్రతిరోజూ 300-500 గ్రాముల అదనపు కేలరీలు, 15 గ్రాముల ప్రోటీన్లు, 10 గ్రాముల వరకూ క్రొవ్వు పదార్థాలు ఆహారంలో ఉండేలా చూసుకోవాలి. నీరు ఎక్కువగా తాగాలి, గర్భధారణ సమయంలో పాల ఉత్పత్తులను సరైన మోతాదులో తీసుకోవాలి బాదం, జీడిపప్పు, వాల్నట్స్, పిస్తా వంటి వాటిని తీసుకోవడం కూడా చాలా ముఖ్యం. ఎక్కువగా పండ్లను తీసుకుంటూ ఉండాలి. పప్పుధాన్యాలు, ఆకుకూరలు, మాంసం వంటి వాటిని తప్పనిసరిగా తీసుకోవాలి.

నివారించాల్సిన ఆహారాలు:

గర్భిణులు వేపుళ్లు, ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్, చిప్స్, పిజ్జా/బర్గర్ వాటికి దూరంగా ఉండడం మంచిది. సాధ్యమైనంత వరకు ప్రాసెస్డ్ మరియు కొన్ని రకాల ప్యాకేజ్డ్ ఆహారాలకు దూరంగా ఉండాలి. కొబ్బరినీళ్లు, మజ్జిగ తప్ప ఇతర పండ్లరసాలు, శీతల పానీయాలు, కాఫీ, టీలకు దూరంగా ఉండాలి. 30-45 నిమిషాలు నిపుణులు సూచించే వ్యాయామాలను సక్రమంగా చేసుకోవాలి. అలాగే దూర ప్రయాణాలు, బరువులెత్తడం వంటివి చేయకూడదు.

గర్భం దాల్చిన మొదటి వారం నుంచి చివరి రోజు వరకు తల్లి సహనాన్ని మరియు ఓర్పును పరీక్షించే ఒక మధురమైన ప్రయాణంగా చెప్పుకోవచ్చు. గర్భదారణ కలిగి ఉన్నారనే తెలిసిన మొదటి రోజు నుంచే పలు జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం. ఎట్టిపరిస్థితుల్లోనూ ఆందోళన, ఒత్తిడి వంటి వాటికి గురికాకుండా ఆరోగ్యకరమైన జీవితాన్ని అలవర్చుకోవాలి. డాక్టర్ సూచనలు లేనిదే ఎటువంటి మందులు మరియు సప్లిమెంట్లను తీసుకోకూడదు.

డాక్టర్ పద్మజ సంతాన సాఫల్య కేంద్రంలో సేవలు

ఏదైనా మెడికల్ లేదా సర్జికల్ ల్యాబ్, లాప్రోస్కోపీ, రోగ నిర్ధారణ పరీక్షలు స్కాన్లను ఇక్కడ గర్భం దాల్చిన వారికి కాకుండా బయట నుంచి వచ్చే గర్భిణీ స్త్రీలకు స్త్రీల ఆరోగ్య సమస్యల కోసం అన్ని వసతులు ఏర్పాటు చేశాం. ప్రముఖముగా సంతాన సాఫల్య చికిత్స విధానాలైన అండవాహికల పరీక్ష (హెచ్ ఎస్ జి) గర్భాశయ అంతర్గత స్థితిగతుల పరీక్ష (ఇస్ట్రో స్కోపీ) అండసాఫల్యత(ఓఐ, ఐయుఐ, ఐవిఎఫ్/ ఐసిఎస్ఐ) టెస్ట్ ట్యూబ్ బేబీ విధానం సరోగసి వంటి చికిత్సలు అందుతాయి.

ఆరోగ్యవంతమైన కళ్లకు ఐదు చిట్కాలు

- డాక్టర్ కొండ అరుణాదేవి

నవతెలంగాణ-భువనగిరి

ఐదు చిట్కాలను పాటించి ఆరోగ్యమైన కళ్లుగా మార్చుకోవచ్చని ఫర్ఫెక్ట్ ఐ విజన్ ఆప్టిక్స్ భువనగిరి నిర్వాహకురాలు, డాక్టర్ కొండ అరుణాదేవి (ఎంఎస్సి డిఓఎ) తెలిపారు. నవతెలంగాణతో ప్రత్యేక ఇంటర్వ్యూ సందర్భంగా ఆమె పలు చిట్కాలు తెలియజేశారు. ఆమె మాటల్లో..



మనం కలిగి ఉండే అత్యంత సున్నితమైన అవయవాలలో కళ్లు ఒకటి. పెరిగిన స్క్రీన్ సమయం, కాలుష్యం. అనారోగ్యకరమైన జీవనశైలి కారణంగా, పేద కంటి ఆరోగ్యం సాధారణ సమస్యగా మారింది. దృష్టి లోపం ప్రాథమిక రోజువారీ పనులను అడ్డుకోవచ్చు. జీవన నాణ్యతను ప్రభావితం చేయవచ్చు. కాబట్టి, మన కళ్లపై చాలా జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం.

1. ఆరోగ్యంగా తినడం..

ఇతర అవయవాల మాదిరిగానే, కళ్ళకు కూడా సరైన ఆహారం తీసుకోవడం ద్వారా రోజువారీ పోషణ అవసరం. ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, విటమిన్లు ఏ, సి, జింక్‌తో కూడిన ఆహారం కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఆహార పదార్థాలు చేపలు, బ్రోకలీ, క్యారెట్లు, చిక్కుళ్ళు, బచ్చలికూర, ఆకుకూరలు, గింజలు మరియు సిట్రస్ పండ్లలో అవసరమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి మరియు మీ కంటి ఆరోగ్యాన్ని అదుపులో ఉంచుతాయి.

2. కంప్యూటర్ స్క్రీన్ నుండి తరచుగా బ్రేక్ తీసుకోవడం

చాలా మంది డిజిటల్ పరికర వినియోగదారులు కంప్యూటర్ విజన్ సిండ్రోమ్ (సివిఎస్) కారణంగా కంటి అసౌకర్యాన్ని అనుభవిస్తారు. సివిఎస్ కంటి అలసట, పొడి, అలసటతో ఉంటుంది. అందువల్ల, ప్రతి 20 నిమిషాలకు ఒకసారి స్క్రీన్ నుండి చిన్న విరామం తీసుకోవడం చాలా ముఖ్యం, ఎందుకంటే ఇది ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. కంటి చుక్కలను ఉపయోగించడం ద్వారా మీ కళ్ళను హైడ్రేట్ చేయడం, కొన్ని ప్రాథమిక కంటి-బలపరిచే వ్యాయామాలు చేయడం మరియు బ్లూ-లైట్ గ్లాసెస్ ఉపయోగించడం ద్వారా కంటి అలసటను తగ్గించడంలో సహాయపడుతుంది.

3. ధూమపానం మానుకోవడం

ధూమపానం అనేక సంక్లిష్టతలను కలిగిస్తుంది. వాటిలో ఒకటి వయస్సు-సంబంధిత మచ్చల క్షీణత (ఏ ఎం డి.) రెటీనాను ప్రభావితం చేస్తుంది మరియు కేంద్ర దృష్టిని కోల్పోతుంది. రెగ్యులర్ స్మోకింగ్ కూడా కంటిశుక్లం, గ్లాకోమా అభివృద్ధి ప్రమాదాన్ని పెంచుతుంది. అందువల్ల, దానిని సకాలంలో వదులుకోవడం మీ ఊపిరితిత్తులకు మాత్రమే కాకుండా మీ కళ్ళకు ఆనందంగా ఉంటుంది.

4. రెగ్యులర్ చెకప్‌ల కోసం వెళ్లండి

ది ఎకనామిక్ టైమ్స్ ప్రకారం, 550 మిలియన్ల భారతీయులకు దృష్టి దిద్దుబాటు అవసరం. కంటి సమస్యల గురించి ఫిర్యాదు లేకుండా , నేత్ర వైద్యునితో రెగ్యులర్ చెకప్ ఆరోగ్యకరమైన దృష్టిని నిర్ధారిస్తుంది. కంటి రుగ్మతలను సులభంగా చికిత్స కంటే తీవ్రతరం చేసే ముందు వాటిని గుర్తిస్తుంది.

5. సన్ గ్లాసెస్ ధరించండి

సన్ గ్లాసెస్ ధరించడం యొక్క ఫ్యాషన్ మూలకం కాకుండా, సూర్యుడి హానికరమైన యువి కాంతి నుండి మీ కళ్ళను రక్షించడంలో ఇవి సహాయపడతాయి. యువి కాంతి కంటికి అకాల వృద్ధాప్యం, మచ్చల క్షీణత మరియు కంటిశుక్లం యొక్క అవకాశాలను పెంచుతుంది. సన్ గ్లాసెస్ ధరించడం, ముఖ్యంగా ఎక్కువసేపు సూర్యరశ్మికి నేరుగా బహిర్గతం అయినప్పుడు, అటువంటి వ్యాధులు వచ్చే అవకాశాలను గణనీయంగా తగ్గిస్తుంది.

పైన పేర్కొన్న జాగ్రత్తలతో పాటు, తగినంత నిద్ర పొందడం, మితమైన ఫిట్‌నెస్ పాలనను నిర్వహించడం, లైటింగ్ స్థాయిని సర్దుబాటు చేయడం పరిగణించవలసిన ముఖ్యమైన అంశాలు.

అనారోగ్యకరమైన జీవనశైలి కారకాలు మన నియంత్రణ పరిధిని దాటి పోతున్నందున, మీ మిగిలిన ఆరోగ్యం వలెనే కళ్ల సంరక్షణకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలి. ఈ సాధారణ చిట్కాలను అనుసరించడం వలన మీ కళ్ళు సురక్షితంగా మరియు ఆరోగ్యంగా ఉండటానికి సహాయపడతాయి.

దంత సమస్యలు.. జాగ్రత్తలు

- దంత నొప్పిని అశ్రద్ధ చేయొద్దు
- డాక్టర్ మంచాల నవీన్ కుమార్

నవతెలంగాణ-భువనగిరి

శరీర ఆరోగ్యానికి ముఖద్వారం నోరే అని ఆహారాన్ని తినేటప్పుడు, రకరకాల పానీయాలను తాగేటప్పుడు సరైన శ్రద్ధ తీసుకోకపోవడం వల్ల వాటి ప్రభావం దంతాలపై పడుతుంటుంది. దీంతో దంతాల సమస్యల వల్ల పళ్లల్లో తీవ్రమైన నొప్పి ఉంటుంది. ఆ సమస్యలను అశ్రద్ధ చేయొద్దని తగు జాగ్రత్తలు తీసుకోవాలని భువనగిరి పట్టణంలోని ప్రముఖ వాసవి దంత వైద్యశాల నిర్వాహకులు డాక్టర్ మంచాల నవీన్ కుమార్ తెలిపారు. నేడు దంత సమస్యల పరిష్కారం కోసం అధునాతన సేవలు నేడు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఆయన నవ తెలంగాణతో మాట్లాడారు



దంత సమస్యలు, ఎన్ని రకాలు?

అన్ని శరీరభాగాల మాదిరిగా దంతాలకు వచ్చే సమస్యలు అంతవేగంగా తగ్గవు. దంతాలు ఆరోగ్యంగా లేకుంటే అవి మరికొన్ని శారీరక అనారోగ్యాలకు కారణమవుతుంటాయి. దంత సమస్యలు నిత్య జీవితంలో తీవ్ర అసౌకర్యానికి గురిచేస్తాయి. ప్రాణం పోతుందా..? అన్నంత బాధను కలిగిస్తాయి. ఈ సమస్యలు చాలా రకాలున్నాయి. అవి కొన్ని స్వల్పకాలికమైనవైతే, మరికొన్ని దీర్ఘకాలికమైనవి. వీటిలో కొన్ని తగిన పరిశుభ్రత పాటించక పోవడం వల్ల వస్తే.. మరికొన్ని దంత సంరక్షణలో నిర్లక్ష్యం వల్ల వస్తాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఫ్లోరోసిస్ వల్ల దంతాలు పసుపు రంగులోకి మారడం, చారలు వస్తాయి. పంటినొప్పితో పాటు దవడలు వాయడం, మాట్లాడడానికి, ఏమీ తినడానికి వీలుకాకపోవడం. విపరీతమైన నొప్పి, జ్వరం ఇతర సమస్యలూ చాలామందిలో ఎక్కువగా కన్పిస్తాయి.

తీసుకోవలసిన జాగ్రత్తలు?

ప్రతి వ్యక్తి ప్రతిరోజు ఉదయం సాయంత్రం రెండు పూటలా దంతాలను శుభ్రం చేసుకోవాలి. శుభ్రం చేసుకోవడానికి మంచి పేస్టు వాడాలి. ఆహారం తీసుకున్న తర్వాత నోట్లో నీళ్లు పోసుకుని పుక్కిలించాలి. చాలామంది నీరు అతి వేడి, అతి చల్లని నీరు త్రాగుతారు. మిఠాయిలను, చాక్లెట్లను అధికంగా దీని వల్ల దంతాలు పాడే పరిస్థితి ఉంటుంది. బ్యాక్టీరియా తొలగించి మీ శ్వాస తాజాగా ఉంచడానికి నాలుక ను శుభ్రం చేసుకోవాలి.

అధునాతన వైద్య చికిత్సలు ఉన్నాయా?

నేడు అధునాతన చికిత్సలు అందుబాటులోకి వచ్చాయన్నారు. దంతాలను మెరిసేలా చేయడంలోనూ, చిగుళ్ల సమస్యలను నివారించడంలోనూ, సున్నిత దంతాలకు ఉపశమనం కల్గించడంలోనూ వైద్యం అందుబాటులోకి వచ్చింది. రూట్ కెనాల్ లేజర్ ట్రీట్మెంట్, బ్లీచింగ్ లామినేటెడ్ లాంటి ఎన్నో సౌకర్యాలు వచ్చాయి. దంతాలు ఎత్తుగా ఉన్న లేక ముందుకు వచ్చిన పరీక్షల నిర్వహించి సర్జికల్ లేక ఇతర వైద్య సేవల ద్వారా సరి చేయవచ్చు. దంతాలు వరుస క్రమంలో సక్రమంగా లేకపోతే వాటిని తొలగించి స్మైల్ డిజైన్ చేయవచ్చు.

అత్యధునిక లేజర్ చికిత్స?

చాలా ఏళ్ల క్రితమే ఈ లేజర్ ట్రీట్‌మెంట్‌ను కనుగొన్నారు. లేజర్ డెంటిస్ట్రీ సన్నని, శక్తిమంతమైన కాంతి పుంజాన్ని విడుదల చేస్తుంది. ఈ కాంతి పుంజమే లేజర్ చికిత్సలో కీలకమైనది. సమస్య ఉన్నచోట చుట్టుపక్కల కణజాలాలకు ఎలాంటి నష్టం జరగకుండా నిర్దిష్ట ప్రదేశంలో లేజర్ ద్వారా చికిత్స చేస్తారు. దేశంలోని ప్రధాన నగరాల్లో చికిత్స అందుబాటులోకి వచ్చింది. ఎలాంటి మత్తుమందూ ఇవ్వకుండానే, చిగుళ్లకు ఎటువంటి కుట్లూ లేకుండానే చికిత్స అందించవచ్చు. ఇది రక్తస్రావాన్ని (బ్లీడింగ్) తగ్గిస్తుంది. బ్యాక్టీరియా సంబంధిత ఇన్ఫెక్షన్లను బాగా తగ్గిస్తుంది. గాయాలను త్వరగా మాన్పుతుంది. చల్లని పదార్థాలు, వేడి పదార్థాలు తీసుకున్నప్పుడు దంతాలను జివ్వుమనిపించే టూత్ సెన్సిటివిటీకి లేజర్ డెంటిస్ట్రీ ద్వారా చికిత్సననిర్వహిస్తాం.

నిద్ర చేసే మేలు ఏంటో తెలుసా?

దేవుడు మనకిచ్చిన వరాల్లో అతి ముఖ్యమైన, గొప్ప వరం నిద్ర (Sleep). రోజంతా ఎన్నో పనులు చేస్తుంటాం. శరీరంలోని అవయవాలూ పనిచేసి అలసిపోతాయి. ఇలా శరీరంలో జరిగే ప్రక్రియల్లో ఖర్చు అయిన శక్తిని శరీరం నిద్రలోనే పుంజుకుంటుంది. మెదడుకు కావలసిన శక్తి, ఏకాగ్రతలు తిరిగి పొందటానికీ.. మనం నేర్చుకోవటానికి, నేర్చుకున్నది మెదడులో నిక్షిప్తం అవటానికి, గుర్తు ఉండటానికీ నిద్ర అత్యంత కీలకం. పిల్లల శరీర, మానసిక ఎదుగుదలకు తోడ్పడే గ్రోత్ హార్మోన్ నిద్రలోనే విడుదలవుతుంది. నిద్రతో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. **మానసిక సమస్యలు.** ముఖ్యంగా ఆందోళన, కుంగుబాటు వంటి వ్యాధులు రాకుండా కాపాడుతుంది. కాబట్టే నిద్రకు అంత ప్రాధాన్యం. మనకు సగటున 6-8 గంటల నిద్ర అవసరం. చిన్నపిల్లలకైతే ఇంకా ఎక్కువ కావాలి. వయసు మళ్లినవారికి 4 గంటల నిద్ర చాలనే అభిప్రాయం సరికాదు. నిద్ర సరిగా పట్టటానికి రకరకాల అంశాలు తోడ్పడతాయి. వీటిల్లో అతి ముఖ్యమైంది జీవ గడియారం (సర్కేడియన్ రిథమ్). ఇది మెదడులో ఒక చిన్న భాగం వల్ల కలుగుతుంది. ఇది మన జీవన ప్రక్రియలు ఎలా జరగాలో నిర్ణయిస్తూ ఉంటుంది. పగటిపూట మెలకువతో ఉండేట్టుగా, చీకటి పడ్డాక నిద్ర వచ్చేలా ప్రేరేపించి, మనల్ని నిద్రకు ఉపక్రమించేలా చేస్తుంది. మనం నిద్రపోయే ముందు రాత్రిపూట దీపాలన్నీ ఆర్పి పడుకోవటం తెలిసిందే. నిద్రపోయే ప్రక్రియనూ మన మెదడులో జరిగే చర్యలనూ ఈఈజీ (ఎలెక్ట్రో ఎన్సెఫలో గ్రామ్) ద్వారా సమన్వయ పరచి చెబుతారు. ముఖ్యంగా నిద్రని రెండు భాగాలుగా విభజించొచ్చు.

1. కళ్లు వేగంగా కదలని స్థితి (నాన్ ర్యాపిడ్ ఐ మూవ్మెంట్- NREM) స్లీప్. 2. కళ్లు వేగంగా కదిలే స్థితి (ర్యాపిడ్ ఐ మూవ్మెంట్ స్లీప్..ఇవి ఒకదాని తర్వాత మరోటి వరుసగా.. చక్రంలా కొనసాగుతూ వస్తాయి. ఒక చక్రానికి దాదాపు 90 నిమిషాలు పడుతుంది. ఒక రాత్రి నిద్రలో 4-5 చక్రాలు వరకు సాగుతాయి. సాధారణంగా ఎన్ఆర్ఈఎం స్లీప్ల నిద్ర మొదలవుతుంది. దీన్ని స్లో వేవ్ స్లీప్ అనీ అంటారు. ఇందులో నాలుగు దశలుంటాయి. ఇవి ఒకదాని తర్వాత ఒకటి వస్తాయి. ఈ క్రమాన్ని స్లీప్, వేక్ చక్రాలనీ అంటారు. నిద్ర రావటానికి ముందు కాస్త బద్ధంగా ఉండటం, పని చేయాలని అనిపించకపోవటం, ఆవలింతలు రావటం, నిద్రపోదామని అనిపించటం గమనిస్తూనే ఉంటాం. ఈ సమయంలో నిద్రమత్తు ఆవహిస్తుంది. ఇది ఒకటో దశ. ఇందులో నిద్ర గాఢత పెరుగుతుంది. రెండోదశలో తేలికగా మెలకువవస్తుంది. తరగతిలో పిల్లలు, సమావేశాల్లో పెద్దవారికి వచ్చే నిద్ర ఇదే. దీనిలోంచి నిద్ర గాఢత పెరుగుతుంది.

ఇది మూడో దశ.బలవంతంగా తెరిచి చూస్తే కనుగుడ్లు అటూ ఇటూ కదలాడుతూ ఉంటాయి. దీన్ని పారడాక్సికల్ స్లీప్ అంటారు. సాధారణంగా రెమ్ నిద్ర తెల్లవారుజామున వస్తుంది. కలలు వచ్చేది ఈ సమయంలోనే. కొన్ని కలలు గుర్తుంటాయి కూడా. రెమ్ నిద్రతో చక్రం పూర్తయ్యాక పొద్దున మెలకువ వస్తుంది.

నిద్ర ఎందుకొస్తుంది?

మనకు నిద్ర రావటానికి కచ్చితమైన కారణమేంటన్నది ఇప్పటికీ తెలియదు. కానీ శరీరంలోని జీవగడియారం కారణమని చెబుతుంటారు. ఇది వెలుతురు, చీకటిని గుర్తిస్తుంది. ముఖ్యంగా వెలుతురు వల్ల కంటిలోని రెటీనా మన మెదడులోని హైపోథలమస్కు సంకేతాలు పంపిస్తుంది. ఇది వెలుతురు ఉన్నప్పుడు మెలకువగా ఉండేలా, చీకటి పడితే నిద్ర వచ్చేలా చేస్తుంది. మరోవైపు పీయూష గ్రంథి నుంచి విడుదలయ్యే మెలటోనిన్ హార్మోన్ కూడా నిద్ర రావటానికి సహాయ పడుతుంది. బాగా శ్రమ చేసిన తర్వాత, బాగా ఆటలాడి శరీరం అలసిపోయినా నిద్ర ముంచుకొస్తుంది.

నిద్రలేమి లక్షణాలు



నిద్ర సరిగా పట్టనప్పుడు మానసికంగా, శారీరకంగారకరకాల లక్షణాలు తలెత్తుతుంటాయి. ఏకాగ్రత లోపించటం, ఆలోచన శక్తి తగ్గటం, జ్ఞాపకశక్తి తగ్గటం, నిస్సత్తువ, బడలిక, ఆదుర్దా, ఒత్తిడి, చిరాకు, అన్నింటికన్నా ప్రమాదకరమైంది లోపభూయిష్టమైన నిర్ణయాలు తీసుకోవటం. రాత్రిపూట వాహనాలను నడిపేవారు, కర్మాగారాల్లో యంత్రాలతో పనిచేసే కార్మికుల్లో ఇది ఎక్కువగా కనిపిస్తుంటుంది. ఇది ప్రమాదాలకూ దారితీస్తుంది. రోడ్డు ప్రమాదాలు రాత్రిపూట ఎక్కువగా జరగటానికిదే ముఖ్య కారణం.

దీర్ఘకాల నిద్రలేమితో కలిగే జబ్బులు

నిద్రను ఆపటం చాలా కష్టం. ఎందుకంటే ఎన్ఆర్ఈఎం మొదటి, రెండో దశల్లో నిద్ర వస్తున్నట్టు మనకు తెలియదు. ఒక్కసారిగా ఆవహించేస్తుంది. కష్టపడి ఒకరోజు ఆపగలమేమో గానీ తర్వాత అసాధ్యం. రాత్రిపూట ఉద్యోగాలు చేసేవారు, వాహనాలు నడిపేవారిలో కొంతకాలం తర్వాత జీవగడియారం మారిపోతుంది. ఇది దీర్ఘకాలం కొనసాగితే రకరకాల సమస్యలు ముంచుకొస్తాయి.

రొమ్ముక్యాన్సర్ వైపు కొత్త చూపు

రొమ్ముక్యాన్సర్ పెద్ద శాపంగా పరిణమిస్తోంది. మనదేశంలో ఇది ఇంకాస్త చిన్న వయసులోనే దాడిచేస్తోంది. రొమ్ముక్యాన్సర్ బారినపడుతున్న మహిళల్లో 30శాతం మంది 40 ఏళ్లలోపు వారేనని ఇటీ ఎయిమ్స్ నిర్వహించిన అధ్యయనంలో బయటపడటమేదీనికి నిదర్శనం. మనదేశంలోనే కాదు.. ప్రపంచవ్యాప్తంగానూ తరచూ కనిపించే క్యాన్సర్లలో రొమ్ముక్యాన్సర్ ఒకటి. అందుకే దీని నిర్ధరణ, చికిత్సలను మెరుగుపరచటానికి పరిశోధకులు నిరంతరం అన్వేషిస్తూనే ఉన్నారు. ఇవి అద్భుతమైన ఫలితాలనూ అందిస్తున్నాయి. నానో టెక్నాలజీ దగ్గరి నుంచి అధునాతన పరీక్షల వరకూ కొత్త పద్ధతులు ఆవిష్కృతమవుతున్నాయి. అలాంటి వాటిల్లో కొన్ని..



మెరుగైన ఇమేజింగ్?

సాధారణంగా మామోగ్రామ్, అల్ట్రాసౌండ్ ద్వారా రొమ్ముక్యాన్సర్ పరీక్షలను నిర్వహిస్తుంటారు. కొన్నిసార్లు రొమ్ము ఎంఆర్ఐ కూడా చేస్తారు. ఇవే కాదు.. కొత్తరకం ఇమేజింగ్ పరీక్షల మీదా పరిశోధకులు అధ్యయనం చేస్తున్నారు.

ఆప్టికల్ ఇమేజింగ్: రొమ్ముల్లోకి కాంతిని ప్రసరింపజేయటం ఇందులోని కీలకాంశం. కణజాలం గుండా ప్రసారమైన లేదా వెనక్కి తిరిగి వచ్చే కాంతి మొత్తాన్ని బట్టి క్యాన్సర్ ఉన్నదీ, లేనిదీ తేలుతుంది. ఎంఆర్ఐ లేదా 3డీ మామోగ్రామ్లతో ఈ పరీక్షనుమేళవించి రొమ్ము క్యాన్సర్ను నిర్ధరించటం మీదా పరిశోధకులు అధ్యయనం చేస్తున్నారు.

మాలిక్యులర్ బ్రెస్ట్ ఇమేజింగ్ (ఎంబీఐ): డాక్టర్లు సిరద్వారా స్వల్ప రేడియోధార్మికతతో కూడిన మందును ఒంట్లోకి ఎక్కిస్తారు. ఇది రొమ్ముల్లోకి వెళ్లి క్యాన్సర్ కణాలకు అంటుకుంటుంది. ప్రత్యేక కెమెరా సాయంతో మందును, కణాలను గుర్తిస్తారు.రొమ్ము కణజాలం మందంగా గలవారిలో మామోగ్రామ్తో పాటు ఈ పరీక్షను నిర్వహించటం మీద పరిశోధకులు అధ్యయనం చేస్తున్నారు. రొమ్ముల్లో గడ్డలు, అసాధారణ భాగాలు ఉన్నట్టు మామోగ్రామ్లు తేలినవారికీ ఇది ఉపయోగపడగలదని భావిస్తున్నారు.

పాసిట్రాన్ ఎమిషన్ మామోగ్రఫీ (పీఈఎం):రేడియోధార్మిక రేణువులకు చక్కెరను జోడించి క్యాన్సర్ కణాలను పట్టుకోవటం దీని ప్రత్యేకత. ఎంఆర్ఐ అవసరమైనప్పటికీ ఈ పరీక్ష చేయటం కుదరనివారికిది మేలు చేస్తుంది.

ఎలక్ట్రికల్ ఇంపీడెన్స్ టోమోగ్రఫీ (ఈఐటీ): ఇందులోచర్మం మీద చిన్న ఎలక్ట్రోడ్లు అమర్చి, వీటి ద్వారా కొంత విద్యుత్తును రొమ్ములోకి పంపిస్తారు. మామూలు కణ కన్నా రొమ్ము క్యాన్సర్ కణాల నుంచి కాస్త భిన్నంగావిద్యుత్తు ప్రసారమవుతుంది. ఈ తేడాల సాయంతో క్యాన్సర్ కణాలను గుర్తిస్తారు.

కృత్రిమ మేధ ప్లస్ మామోగ్రామ్ : మామోగ్రామ్లను రేడియాలజిస్టులు పరిశీలించి రొమ్ము క్యాన్సర్ ఆనవాళ్లను పట్టుకుంటారు. అయితే మనుషులు పొరపాటు చేసే అవకాశం లేకపోలేదు. కొందరిలో జబ్బు లేకపోయినా ఉన్నట్టు, జబ్బు ఉన్నా లేనట్టు నిర్ణయించొచ్చు. ఇలాంటి తప్పులను నివారించటానికి నిపుణులు ఇప్పుడు కృత్రిమ మేధ (ఏఐ) టూల్స్ సాయాన్ని కూడా తీసుకుంటున్నారు. ఒకటి కన్నాఎక్కువ ఆల్గారిథమ్లతో పరిశీలిస్తే మరింత కచ్చితంగా క్యాన్సర్ను గుర్తించే అవకాశం ఉంటోంది. అందుకే మానవ, కృత్రిమ మేధ రెండింటినీ మేళవించటం ప్రాధాన్యం సంతరించుకుంటోంది.

టార్గెటెడ్ చికిత్స : కొందరు రొమ్ముక్యాన్సర్ బాధితుల్లో హెచ్ఐఆర్2 ప్రొటీన్ కనిపిస్తుంటుంది. దీన్ని ఎక్కువగా ఉత్పత్తి చేసే కణాలపై నేరుగా దాడిచేసే మందులు ఎందరికో మేలు చేస్తున్నాయి. ఇలాంటి కొత్త కొత్త మందులను ఎన్నింటినో శాస్త్రవేత్తలు రూపొందిస్తున్నారు. ఇవి మ ఫలితాన్ని చూపిస్తున్నాయి.

వైద్యవృత్తి అత్యంత పవిత్రమైనది

- అప్రమత్తతే అసలు మందు
- వైరస్, బ్యాక్టీరియా దరిచేరకుండా చూసుకోవాలి
- పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత అవసరం
- బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలి
- జ్వరం వస్తే వైద్యులను సంప్రదించాలి
- గాయత్రీ నర్సింగ్ హోమ్ సీనియర్ వైద్యులు డాక్టర్ ఊర రామ్మూర్తి

నవతెలంగాణ-సూర్యాపేట

సమాజంలో అత్యంత పవిత్రమైనది వైద్యవృత్తి. కనిపించే దేవుడితో వైద్యుడిని పోల్చుతుంటారు. అంటే ప్రాణాలను కాపాడమని ప్రతి ఒక్కరు దేవుడిని కోరుకుంటారు. కానీ ఆనారోగ్యంగా ఉన్న వ్యక్తి తన ప్రాణాలను రక్షించే వైద్యుడిని దేవుడిగా భావించడం జరుగుతుంది. అందుకే రోగికి కనిపించే వైద్యుడే దేవుడవుతున్నారు. అందులో ప్రతి ఏటా "జులై 1న డాక్టర్స్ డే " గా నిర్వహిస్తుంటారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన మాజీ ముఖ్యమంత్రి, ఫిజిషియన్ వైద్యులు డాᐟᐟ బిపిన్ చంద్ర రాయ్ ప్రజలకు అత్యంత దగ్గరగా ఉండి వైద్య సేవలు అందించారు. ఆయన పుట్టిన రోజు, మరణించిన రోజు ఒకే తేది జరిగాయి. అందుకే ఆయనకు గుర్తుగా 1991 జులై 1న ప్రతిఏటా డాక్టర్స్ డేను నిర్వహిస్తున్నారు.కాగా జూన్ నుంచి డిసెంబర్ వరకు సీజన్ నెలలుగా వైద్యులు బావిస్తారు..... డాక్టర్స్ డే ను పురస్కరించుకుని సీనియర్ వైద్యులు డాక్టర్ ఊర రామ్మూర్తి నవ తెలంగాణ ప్రతినిధితో మాట్లాడారు.వర్షాకాలంలో ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలి. వ్యాధులు సంక్రమించే కాలం. ఇప్పటివరకే అధిక వర్షాలు కురిసి అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. వైరస్, బ్యాక్టీరియా వేగంగా వ్యాపిస్తాయి. ఫలితంగా మలేరియా, డెంగీ, టైఫాయిడ్ వచ్చే ప్రమాదం అధికం. వీటితోపాటు కలుషిత నీటిని తాగడంతో డయేరియా, కలరా, విరోచనాలు, కడుపునొప్పి వంటి సమస్యలు వస్తాయి. మంచి బలవర్ధకమైన ఆహారం, గోరు వెచ్చని నీటిని తీసుకోవాలి. అన్నింటికంటే అప్రమత్తంగా ఉండడం మంచిది. నెలల్లో జ్వరాలు అధికంగా వస్తుంటాయి. కీటకాల ద్వారా, అధికంగా వ్యాధులు వస్తుంటాయి. వాటిలో మలేరియా, పైలేరియా, డెంగ్యూ, చికెన్గున్యా, సైన్సూ, డయేరియా వ్యాదులు రావడం జరుగుతుంది. మలేరియా వ్యాధి అనాఫ్లెస్, కూలేక్స్ దోమ వల్ల బొధకాలు, మెదడువ్యాపు, డెంగ్యూ టైగర్ దోమ కుట్టడం వల్ల వ్యాపిస్తుంది. ఇలా రకరకాల దోమల వల్ల వ్యాదుల వస్తుంటాయి, అందుకే రక్షించుకోవడం ఒక్కటే మార్గం. దోమల పుట్టకుండా, పుట్టిన వాటిని కుట్టకుండా రక్షణ. పొందడానికి ఫాగింగ్, ఐఆర్ఎస్ స్ప్రే పిచికారి చేయాలి. డయేరియా నుంచి రక్షణ పొందడానికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు వాడాలి. దోమలు కుట్టకుండా ఫాగింగ్తో పాటుగా దోమ తెరలు తదితర వాటిని ఉపయోగించాలి. అంతేగాకుండా నీటి నిల్వలను తొలగించడం, కొబ్బరి బొండాలు, టీకప్పులు, వెహికల్ టైర్లను చుట్టుపక్కల నుంచి తొలగించడం వల్ల దోమల నివారణకు మార్గం.ఈ సీజన్లో దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, వృద్ధులు, చిన్నారులు, గర్భిణులు జాగ్రత్తగా ఉండాలి. వైద్యుల సూచన మేరకు మందులు వాడాలి. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ప్రజలు వ్యాధుల బారిన పడే అవకాశాలున్నాయని, తగిన జాగ్రత్తలు తీసుకుంటే రోగాల బారిన పడకుండా ఉండ వచ్చని ఆయన అన్నారు. ప్రస్తుత వాతావరణం వైరస్, బ్యాక్టీరియా వ్యాప్తి చెందడానికి అనుకూలంగా ఉందని, ప్రజలు తమ పరిసరాలతోపాటు, వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే వాటి బారిన పడుకుండా ఉంటారని పేర్కొన్నారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు అప్రమత్తంగా ఉంటూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. అనారోగ్యానికి గురైతే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు.



వర్షాకాలంలో ఎటువంటి వ్యాధులు వస్తాయి?

డాక్టర్ : కొన్ని రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. సాధారణంగా వైరస్, బ్యాక్టీరియా ప్రభావం అధికంగా ఉంటుంది. ఫలితంగా మలేరియా, డెంగీ, టైఫాయిడ్, పైలేరియా ఇతర వ్యాధులు వచ్చే అవకాశాలున్నాయి. వీటితోపాటు కలుషిత నీటిని తాగడంతో డయేరియా, కలరా, విరోచనాలు, కడుపునొప్పి వంటి సమస్యలు వస్తాయి.

వ్యాధులు రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

డాక్టర్ : ఈ సీజన్లో వ్యాధులు రాకుండా ప్రజలు వ్యక్తిగత శుభ్రతతోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. ఇంటి పరిసరాల్లోకి దోమలు, ఈగలు రాకుండా చూసుకోవాలి. నీటి నిల్వలు తొలిగించాలి. వర్షంలో తడవకూడదు. చలిగాలుల కారణంగా ఆరోగ్య సమస్యలు వస్తాయి. బయటకు వెళ్లేటప్పుడు స్వెట్టర్, వర్షంలో జర్కిన్లు ధరించాలి. దోమతెరలు వాడాలి. కాచి చల్లార్చిన గోరు వెచ్చని నీటిని తీసుకోవాలి. బయటకు వెళ్లి వచ్చినప్పుడు చేతులు, కాళ్లు శుభ్రంగా కడుక్కోవాలి.

ఏ రకమైన ఆహారం మంచిది?

డాక్టర్ : ప్రస్తుత పరిస్థితుల్లో బయటి ఆహారం తీసుకోవద్దు. మంచి నీళ్లు కూడా తాగొద్దు. చిరుతిండ్లు, అరగని ఆహారం ఏదీ పడితే అది తిన వద్దు. ఇంటి భోజనం వండిన తర్వాత వేడిగా ఉన్నప్పుడే భుజించాలి. పౌష్టికాహరం పండ్లు, బీన్స్ అధికంగా తీసుకోవాలి. ఆహార పదార్థాలపై ఈగలు వాలకుండా చూసుకోవాలి. తాగునీటి విషయంలో కూడా జాగ్రత్తలు తీసుకోవాలి. కాచి చల్లార్చిన నీటిని రోజూ 4 నుంచి 6 లీటర్లు తాగాలి.

దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, చిన్నారులపై ప్రభావం ఎలా ఉంటుంది?

డాక్టర్: ఈ సీజన్లో దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, వృద్ధులు, చిన్నారులు, గర్భిణులు జాగ్రత్తగా ఉండాలి. చల్లటి వాతావరణం ఉన్నందున రక్షణ చర్యలు తీసుకోవాలి. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు క్రమంగా మందులు వాడుతూ అనారోగ్యం బారిన పడకుండా చూసుకోవాలి. చిన్న పిల్లలు ఊపిరితిత్తులు, గర్భిణులకు ఛాతి సంబంధిత ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశాలుంటాయి. సీజన్ వ్యాధులు ప్రబలడానికి ప్రమాదం ఉన్నందునా ప్రజలకు జ్వరం వచ్చినా, ఇతర ఆరోగ్య సమస్యలు ఏర్పడితే వెంటనే వైద్యులను సంప్రదించి అవసరమైన చికిత్స తీసుకోవాలి.

మధుమేహులకు ఉపవాసం మేలు



మధుమేహానికి ఊబకాయం కలిస్తే అగ్నికి ఆజ్యం తోడైనట్టే. ఇది రక్తంలో గ్లూకోజు నియంత్రణను దెబ్బతీస్తుంది. అందుకే మధుమేహం గలవారు బరువు తగ్గించుకోవాలని డాక్టర్లు సూచిస్తుంటారు. ఇందుకోసంఎక్కువగా ఉపయోగించే పద్ధతి ఆహారంలో కేలరీలనుబరువు తగ్గించుకోవటం. కానీ దీన్ని పాటించటంలో చాలామంది వెనక పడుతుంటారు. మరెలా? దీన్ని దృష్టిలో పెట్టుకునే నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ పరిశోధకులు వేరే పద్ధతిని గుర్తించటంపై అధ్యయనం నిర్వహించారు. మధుమేహం, ఊబకాయం రెండూ గలవారిని ఎంచుకొని, మూడు బృందాలుగా విభజించారు. ఒక బృందానికి నిర్ణీత కాల ఉపవాసం చేయాలని సూచించారు. వీళ్లు మధ్యాహ్నం నుంచి రాత్రి 8 గంటల లోపే ఆహారం తిన్నారు. మరో బృందం 25% కేలరీలు తగ్గించుకోగా.. ఇంకో బృందం ఎలాంటి ఆహార నియమాలు పాటించలేదు. ఆరు నెలల తరా పరిశీలించగా.. నిర్ణీతకాల ఉపవాసం పాటించినవారు తమ శరీర బరువులో సగటున 3.6శాతం తగ్గినట్టు తేలింది. కేలరీలు తగ్గించుకున్న వారు పెద్దగా బరువు తగ్గలేదు. అయితే రెండు బృందాల్లోనూ గ్లూకోజు తగ్గటం విశేషం. బరువు తగ్గేందుకు సంప్రదాయ ఆహార పద్ధతులు పాటించటంలో ఇబ్బంది పడేవారికి నిర్ణీతకాల ఉపవాసం మేలు చేస్తున్నట్టు ఈ అధ్యయన ఫలితాలు చెబుతున్నాయి. అయితే మధుమేహులు దీన్ని పాటించటానికి ముందు డాక్టర్ సలహా తీసుకోవటం తప్పనిసరని పరిశోధకులు సూచిస్తున్నారు.

వర్షాకాలంలో పిల్లల ఆరోగ్యం జాగ్రత్త



- కవి సాగర్ నర్సింగ్ హోం పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ టి.విద్యాసాగర్

నవతెలంగాణ-సూర్యాపేట

వర్షాకాలంలో పసిపిల్లల ఆరోగ్యం కాపాడుకునే ముందు జాగ్రత్త చర్యలో వాక్సినేషన్ కీలకమైనది. అంటువ్యాధుల నుంచి రక్షించుకోవటానికి వాక్సిన్లు ఎంతగానో ఉపయోగపడతాయి. ఈ వ్యాధుల్లో కొన్నింటికి ప్రభావశీలమైన వాక్సిన్లు అందుబాటులోకి వచ్చాయి. వాక్సినేషన్ చేయించుకోవటం ద్వారా టైఫాయిడ్, ఇన్ఫ్లుయేంజా, రోటావైరస్ డయేరియా, హెపటైటిస్ -ఎ (కామెర్ల వ్యాధి) రాకుండా కాపాడుకోవచ్చు. డెంగ్యూ వ్యాధికి కూడా వాక్సిన్ తయారయ్యింది. అయతే మన దేశంలో ఇంకా అది ప్రభుత్వ అనుమతి పొందలేదు. శిశు వైద్య నిపుణుడిని సంప్రదిస్తే పాపకు ఈ వ్యాధులు రాకుండా ఏ సమయంలో ఏ వాక్సిన్ ఇవ్వాలో సిఫార్సు చేయగలుగుతారు. అదేవిధంగా జలుబు, ఫ్లూ సోకినపుడు వాడాల్సిన మందులు కూడా సిఫార్సుచేయించుకుని సిద్ధంగా ఉంచుకొని డాక్టర్ సలహా మేరకు వాడాలి. చిన్న పిల్లల్లో పదే పదే వచ్చే జ్వరాలకు అనేక కారణాలు ఉన్నప్పటికీ ఉండే ప్రాంతాన్ని బట్టి చూస్తే ప్రదేశాల్లో ఉండే పిల్లల్లో ముఖ్యంగా వెక్టర్ బార్న్ డిసీజెస్ అంటే... దోమలతో వచ్చే మలేరియా, పేల నుంచి వచ్చే బొరీలియా, పిగ్ బార్న్ ఫీవర్, కొన్ని ఏకకణ జీవులతో వచ్చే ట్రిపనోజోమా వంటి జ్వరాలు ఏమైనా వస్తున్నాయేమో అని తెలుసుకోవడం మొదట చేయాల్సిన పని. అలాగే చిన్న పిల్లల్లో తరచూ జ్వరం రావడం, బరువు పెరగకపోవడానికి యూరినరీ ఇన్ఫెక్షన్స్ మరో ముఖ్యం కారణంగా చెప్పవచ్చు. వైద్యుడిని సంప్రదించకుండా సొంతంగా యాంటీ బయోటిక్ మందులను వాడొద్దు. దగ్గు, జలుబు, అప్పుడప్పుడు నీళ్ల విరేచనాలు, చర్మం మీద ఇన్‌ఫెక్షన్ల వంటి చిన్న చిన్న సమస్యలు 3-7 రోజుల వరకు ఉంటాయి. వీటిల్లో చాలావాటికి యాంటిబయోటిక్స్ వేయాల్సిన అవసరం లేదు. కడుపు నిండుగా ఉన్నప్పుడు అంటే పిల్లలు ఆహారం, పాలు తీసుకున్న వెంటనే యాంటీ బయోటిక్స్ వేయొద్దు. అలాచేస్తే మందులను శరీరం పూర్తిగా గ్రహించలేకపోవచ్చు.ఆంపిసిలిన్, అమాక్జిసిలిన్ వంటి యాంటీ బయోటిక్స్ కడుపులో ఇబ్బంది, విరేచనాల వంటి స్వల్ప దుష్ప్రభావాలు కలగజేస్తాయి. అయితే ఇవి తాత్కాలికమే. పిల్లలకు, కుటుంబంలో ఎవరికైనా ఏమైనా మందులు పడకపోయినా.. దద్దు, ఉబ్బసం వంటి సమస్యలున్నా వైద్యులకు ముందే చెప్పాలి.యాంటీ బయోటిక్స్ వేస్తున్నప్పుడు పిల్లల్లో తీవ్రమైన దురద, వాపు వంటి దుష్ప్రభావాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యుల దృష్టికి తీసుకెళ్లాలి. పిల్లలకు అప్పటికప్పుడు వచ్చే వ్యాధుల పట్ల తల్లిదండ్రులు మెడికల్ షాపు నుండి మందులు తెచ్చి వేయడం.. స్వంత ప్రయోగాలు చేయడం లాంటివి చేయకూడదు. వెంటనే వైద్యులు ని సంప్రదించి వైద్యం చేయించుకోవాలి.









లింగ నిర్ధారణ పరీక్షలు, అబార్షన్లు చట్టరీత్యా నేరం

- ప్రయివేట్ ఆస్పత్రులలో సిజేరియన్ సెక్షన్ కాన్పులు తగ్గించాలి
- ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ప్రసవాలు,కాన్పులు జరగాలి, ప్రోత్సహించాలి
- జిల్లా వైద్య ,ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం

నవతెలంగాణ-సూర్యాపేట

పుట్టబోయేది ఆడబిడ్డ మగ బిడ్డ అని పరీక్షలు చేసి తెలుసుకున్న, ఆడపిల్ల అని తెలుసుకొని అబార్షన్లు చేసిన చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ,ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం హెచ్చరించారు.డాక్టర్స్ డే సందర్భంగా ఆయన నవ తెలంగాణ ప్రతినిధితో మాట్లాడారు.జిల్లాలో ఎవరైనా చట్టవిరుద్ధంగా లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన, అబార్షన్లు చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసు సహకారంతో గ్రామాలలో ఆర్ఎంపీలకు అవగాహన కల్పిస్తామన్నారు.వైద్యశాఖ అధికారులు జిల్లాలో నిర్వహిస్తున్న అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్లను విరివిగా తనిఖీ చేయాలన్నారు. జిల్లాలో ప్రతి 1000 మంది బాలురకు 907 మంది బాలికలు మాత్రమే ఉన్నారని, ఈ పరిస్థితి ఆందోళన కలిగిస్తుందని, ఆడపిల్లలని కనాలని, ఎదగనివ్వాలని, చదివించాలని కోరారు. జిల్లాలో ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలు నిబంధనలకు విరుద్ధంగా సిజేరియన్ సెక్షన్ కాన్పులు నిర్వహిస్తున్నారని, ఉల్లంఘించిన ఆసుపత్రుల అనుమతులు రద్దు చేయబడతాయని హెచ్చరించారు. ఇప్పటి నుండి ప్రతి ప్రైవేటు ఆసుపత్రిలో నిర్వహించిన సిజేరియన్ సెక్షన్ కాన్పులపై ఆడిట్ జరుగుతుందని, నిబంధనలకు విరుద్ధంగా కడుపుకోత ఆపరేషన్లు నిర్వహించిన ఆసుపత్రుల నుండి వివరణ కోరుతామని, వీలైతే ఆసుపత్రుల అనుమతి రద్దు చేస్తామని పేర్కొన్నారు.అదేవిధంగా మొదటి కాన్పు కోసం వచ్చే ప్రతి గర్భిణీ స్త్రీ సాధారణ కాన్పు అయ్యేటట్లు చూడాలని ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాలకు సూచించారు. సాధారణ కాన్పు వలన గర్భిణీ స్త్రీలకు ఎంతో లాభం ఉంటుందని, ఆరోగ్య సమస్యలు ఉత్పన్నం కావనీ, తదుపరి కాన్పులకుకూడా ఎటువంటి ఇబ్బందీ ఉండదని పేర్కొన్నారు. సిజేరియన్ సెక్షన్ కాన్పుల వల్ల గర్భిణీ స్త్రీ కి ఆరోగ్య సమస్యలతో పాటు ఆర్థికంగా నష్టపోతారని, వారి ఆరోగ్యమే ముఖ్యమని తల్లి పిల్లలు క్షేమంగా ఉండాలని కోరి కాన్పులు చేయాలన్నారు.అదేవిధంగా జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో కాన్పులు జరగాలని, అందుకు, ఆరోగ్య వైద్య సిబ్బంది కృషి చేయాలన్నారు. ప్రతి గర్భిణీ స్త్రీ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవించాలని, ఇక్కడ గర్భిణీ స్త్రీ ఆరోగ్యాన్ని, ఆర్థిక స్థితినీ దృష్టిలో ఉంచుకొని సాధారణ ప్రసవాలు ప్రోత్సహించి నిపుణులైన డాక్టర్లచే నిర్వహిస్తారని, అందుకు అందరూ సహకరించి ఇక్కడ ప్రసవాలు చేయించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అవసరమైతే వారి ఆపరేషన్ చేసి కాన్పులు నిర్వహిస్తారని తెలిపారు. ఈ సదుపాయాన్ని అందరూ ఉపయోగించు కోవాలని, అందుకు అనుగుణంగా వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రతి గర్భిణీ స్త్రీని ప్రోత్సహించి ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించాలని విజ్ఞప్తి చేశారు. మొదటి కాన్పు సిజేరియన్ డెలివరీ అయితే తదుపరి ప్రసవం కూడా సిజేరియన్ డెలివరీ చేయాల్సి వస్తుందని, అందుకు గర్భిణీ స్త్రీలు ఓపికతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో చేరి సాధారణ కాన్పులు చేయించుకోవాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రులలో చేరి, ప్రసవం కోసం ఎదురుచూస్తున్న గర్భిణీ స్త్రీలకు మాయ మాటలు చెప్పి ప్రైవేటు ఆసుపత్రులకు తరలించుటకు మోసం చేసేవారిని నమ్మొద్దని, ఆ విధంగా ఎవరైనా వ్యవహరించినట్లయితే కఠినమైన చర్యలు తీసుకుంటామని, పోలీసులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలు మధ్యవర్తులను నియమించుకొని ప్రభుత్వాసుపత్రులలో చేరిన గర్భిణీ స్త్రీలను తమ ఆసుపత్రులకు తరలిస్తున్నారని, రుజువైనట్లయితే ప్రైవేట్ ఆస్పత్రుల రిజిస్ట్రేషన్ రద్దు చేస్తామని హెచ్చరించారు. జిల్లాలో ప్రైవేట్ అలోపతి ఆసుపత్రులు, ఆయుర్వేద, హెూమియో, ఆయుష్ క్లినిక్కులు,అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్లు, డయాగ్నస్టిక్ సెంటర్లు,ఎక్స్ రే ,డెంటల్ , ఫిజియోథెరపీ సెంటర్లు విధిగా రిజిస్టర్ లో నమోదు చేసుకోవాలన్నారు.అగ్నిమాపక నియంత్రణ ప్రమాణాలు పాటించాలని లేకుంటే చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని, నిబంధనలు ఉల్లంఘించిన వారికి ముందస్తు ఎటువంటి నోటీసు ఇవ్వకుండానే రూ.లు 50,000 ఫైన్ విధిస్తామని తెలిపారు.కాగా వ్యక్తిగత పరిశుభ్రత పాటించి, బహిరంగ మలవిసర్జన నివారించి, పరిశుభ్రమైన ఆహార పదార్థాలు ,పండ్లు కూరగాయలు, ఆకుకూరలు భుజించినట్లయితే పిల్లలలో నులిపురుగుల నటల నివారణ అరికట్టవచ్చని పేర్కొన్నారు. గురువారం 19 సంవత్సరంల లోపు పిల్లలందరూ ఒక్క ఆల్బెండజోల్ మాత్ర మింగినట్లయితే కడుపులో ఉన్న నట్టలు చనిపోతాయని, పిల్లలలో రక్తహీనత, మానసిక శారీరక ఎదుగుదల సాధించవచ్చని, చదువుపై ఆసక్తి కలుగుతుందని చెప్పారు. జిల్లాలో ఉన్న దాదాపు 21 గిరిజన వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు సికిల్ సెల్ అనీమియా గుర్తించేందుకు గాను ప్రత్యేక రక్త పరీక్షల క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజు సూర్యాపేటలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నామని అదేవిధంగా, కోదాడ హుజూర్నగర్లలో వారంలో రెండు రోజులు నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించు కోవాలని కోరారు. జిల్లాలో ఆడపిల్లల సంఖ్య ఆందోళన కలిగిస్తుందని, అందుకు ప్రతి ఒక్క గర్భిణీ స్త్రీ కి అవగాహన కల్పించి, ఆడపిల్లల ప్రాముఖ్యత, ప్రాధాన్యత ను వివరించాలని పేర్కొన్నారు. ఆడైనా మగైనా ఒకే విధంగా చూడాలని, వారికి విద్యాబుద్ధులు సమానంగా నేర్పించాలని, నేడు ఆడపిల్లలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని పేర్కొన్నారు.కొన్ని చోట్ల ప్రభుత్వ డాక్టర్లు కన్సల్టెంట్ గా పనిచేస్తున్నారని, ప్రభుత్వ డాక్టర్ల పేరు మీద నమోదైన ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ రద్దు చేస్తామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేస్తున్న డాక్టర్లు విధిగా వారు నిర్వహించే ప్రైవేటు హాస్పిటల్ లు, పనిచేసే వేళలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి తెలియచేయాలని పేర్కొన్నారు.



సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

- పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ పి. రమేశ్

నవతెలంగాణ-నకిరేకల్

వర్షాకాలంలో డయేరియా, మలేరియా, డెంగ్యూ జ్వరాలు విజృంభించే అవకాశం ఉందని సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ పి. రమేష్ పేర్కొన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా ఆయన నవ తెలంగాణతో మాట్లాడారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వివరించారు. పరిసర ప్రాంతంలో నీటి నిలువలను ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. దోమలు ఇంట్లోకి ప్రవేశించకుండా జాలి ఉన్న తలుపులు వాడాలని, దోమతెరలు ఉపయోగించాలని పేర్కొన్నారు. పగటిపూట కుట్టే దోమలతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డయేరియా, మలేరియా, డెంగ్యూ వ్యాధులు తరచుగా ఆగస్టు నుండి డిసెంబరు వరకు ఎక్కువగా విజృంభిస్తాయని వివరించారు. అధిక జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పి, ఒంటిపై దద్దుర్లు, వాంతులు, విరేచనాలు ఉన్నవారు తక్షణమే డాక్టర్ ను సంప్రదించడం ఉత్తమం అని తెలిపారు. 2023లో 7894 డెంగ్యూ కేసులు నమోదయాయని వివరించారు. రీఫిలెంట్స్, ప్రొటెక్టివ్ క్లాతింగ్ తో దోమలు కుట్టకుండా నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఆరోగ్య పనితీరులో ఫిజియోథెరపీ కీలక పాత్ర

- డాక్టర్ డి. సైదులుయాదవ్,(ఎంపీటీ),న్యూరాలజీ

నవతెలంగాణ-నకిరేకల్

వివిధ వ్యాధులు, పరిస్థితుల నిర్వహణ, చికిత్సలో ఫిజియోథెరపీ కీలక పాత్ర పోషిస్తుందని సురక్ష ఫిజియోథెరపీ క్లినిక్ వైద్యులు డి. సైదులు యాదవ్ పేర్కొన్నారు. ఫిజియోథెరపీ ప్రయోజనకరంగా ఉండే 10 వ్యాధులు, వాటి నివారణ చర్యలు వివరించారు.

మస్క్యులోస్కెలెటల్ సమస్యలు

వెన్నునొప్పి, మెడ నొప్పి, ఆర్థరైటిస్ మరియు కీళ్ల గాయాలు వంటి మస్క్యులోస్కెలెటల్ పరిస్థితులకు చికిత్స చేయడంలో ఫిజియోథెరపీ అత్యంత ప్రభావవంతమైనది. చికిత్సా వ్యాయామాలు, మాన్యువల్ థెరపీ పద్ధతులు, అల్ట్రాసౌండ్ లేదా ఎలక్ట్రికల్ స్టిమ్యులేషన్ వంటి పద్ధతులు నొప్పిని తగ్గించడానికి, చలనశీలతను మెరుగుపరచడానికి, పనితీరును మెరుగుపరచడంలో సహాయపడతాయి.

న్యూరోలాజికల్ డిజార్డర్స్

స్ట్రోక్, మల్టిపుల్ స్క్లెరోసిస్, పార్కిన్సన్స్ వ్యాధి లేదా వెన్నుపాము గాయాలు వంటి నరాల సంబంధిత రుగ్మతలతో బాధపడుతున్న వ్యక్తులకు ఫిజియోథెరపీ సహాయ పడుతుంది. ఇది వ్యాయామాలు, నడక శిక్షణ, న్యూరో రిహాబిలిటేషన్ వంటి ప్రత్యేక పద్ధతుల ద్వారా బలం, సమన్వయం, సమతుల్యత, క్రియాత్మక సామర్థ్యాలను మెరుగుపరచడంపై దృష్టి పెడుతుంది.

కార్డియోపల్మనరీ వ్యాధులు

క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ (%జుపుణ%), ఆస్తమా లేదా గుండె వైఫల్యం వంటి కార్డియోపల్మనరీ వ్యాధులతో బాధపడుతున్న వ్యక్తులకు, శ్వాస వ్యాయామాలు, వాయుమార్గాల తొలగింపు పద్ధతులు, ఏరోబిక్ కండిషనింగ్ వంటి ఫిజియోథెరపీ జోక్యాలు ఊపిరితిత్తుల పనితీరు, ఓర్పును మెరుగుపరచడంలో సహాయపడతాయి.

క్రీడల గాయాలు


బెణుకులు, జాతులు, స్నాయువు లేదా స్నాయువు కన్నీళ్లు వంటి క్రీడా గాయాలతో అథ్లెట్ల పునరావాసంలో ఫిజియోథెరపీ కీలక పాత్ర పోషిస్తుంది. ఇది క్రీడకు సురక్షితంగా తిరిగి రావడానికి అనుకూలమైన వ్యాయామ కార్యక్రమాలు, మాన్యువల్ థెరపీ, స్పోర్ట్-నిర్దిష్ట శిక్షణ ద్వారా బలం, వశ్యత మరియు పనితీరును పునరుద్ధరించడంపై దృష్టి పెడుతుంది.

పీడియాట్రిక్ పరిస్థితులు

డెవలప్మెంట్ ఆలస్యం, సెరిబ్రల్ పాల్సీ, స్పైనా బిఫిడా లేదా పుట్టుకతో వచ్చే మస్క్యులోస్కెలెటల్ డిజార్డర్ ఉన్న పిల్లలకు ఫిజియోథెరపీ ప్రయోజనకరంగా ఉంటుంది. పీడియాట్రిక్ ఫిజియోథెరపిస్ట్లు మోటారు అభివృద్ధిని ప్రోత్సహించడానికి, చలనశీలతను మెరుగు పరచడానికి, స్వతంత్రతను పెంచడానికి క్రియాత్మక సామ ర్థ్యాలను మెరుగుపరచడానికి వయస్సు-తగిన జోక్యాలను ఉపయోగిస్తారు.

వృద్ధాప్య పరిస్థితులు

ఆస్టియో ఆర్థరైటిస్, బోలు ఎముకల వ్యాధి లేదా వయస్సు-సంబంధిత చలనశీలత సమస్యలతో బాధపడుతున్న వృద్ధుల జీవిత నాణ్యతను ఫిజియోథెరపీ మెరుగుపరుస్తుంది. ఇది చలనశీలతను నిర్వహించడం, జలపాతాలను నివారించడం, నొప్పిని నిర్వహించడం, వ్యాయామాలు, సమతుల్య శిక్షణ, సురక్షితమైన కదలిక పద్ధతులపై విద్య



ద్వారా స్వాతంత్ర్యాన్ని ప్రోత్సహించడంపై దృష్టి పెడుతుంది.

ఆర్థోపెడిక్ సర్జరీలు

మొత్తం మోకాలి మార్పిడి, టోటల్ హిప్ రీప్లేస్మెంట్ లేదా రొటేటర్ కఫ్ రిపేర్ వంటి ఆర్థోపెడిక్ సర్జరీల శస్త్రచికిత్స అనంతర పునరావాసంలో ఫిజియోథెరపీ అవసరం. ఇది నొప్పిని తగ్గించడం, చలన పరిధిని పునరుద్ధరించడం, కండరాలను బలోపేతం చేయడం, నిర్మాణాత్మక వ్యాయామ కార్యక్రమాలు, మాన్యువల్ థెరపీ పద్ధతుల ద్వారా ఫంక్షనల్ రికవరీని ఆప్టిమైజ్ చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.

క్రానిక్ పెయిన్ సిండ్రోమ్స్

ఫైబ్రోమైయాల్జియా, కాంప్లెక్స్ రీజనల్ పెయిన్ సిండ్రోమ్ (%కఖ్మగా%) లేదా దీర్ఘకాలిక నడుము నొప్పి వంటి దీర్ఘకాలిక నొప్పి సిండ్రోమ్లతో బాధపడుతున్న వ్యక్తులకు ఫిజియోథెరపీ సహాయపడుతుంది. ఇది పనితీరును మెరుగుపరచడానికి, నొప్పి తీవ్రతను తగ్గించ డానికి, వ్యాయామ చికిత్స, మాన్యువల్ థెరపీ, నొప్పి నిర్వహణ వ్యూహాలతో సహావివిధ విధానాలను ఉపయోగిస్తుంది.

పెల్విక్ ఫ్లోర్ డిజార్డర్స్

మూత్ర ఆపుకొనలేని, పెల్విక్ ఆర్గాన్ ప్రోలాప్స్ లేదా పెల్విక్ పెయిన్ సిండ్రోమ్ వంటి పెల్విక్ ఫ్లోర్ డిజార్డర్లను నిర్వహించడంలో ఫిజియోథెరపీ ప్రభావవంతంగా ఉంటుంది. పెల్విక్ ఫ్లోర్ ఫిజియోథెరపిస్ట్లు పెల్విక్ ఫ్లోర్ పనితీరును పునరుద్ధరించడానికి, మూత్రాశయ%శీ%, ప్రేగు నియంత్రణను మెరుగుపరచడానికి ప్రత్యేకమైన వ్యాయామాలు, బయోఫీడ్బ్యాక్, మాన్యువల్ పద్ధతులు, ప్రవర్తనా వ్యూహాలను ఉపయోగించుకుంటారు.

పోస్చురల్ డిజార్డర్స్

ఫిజియోథెరపీ జోక్యాలు పార్శ్వగూని, కైఫోసిస్ లేదా ఫార్వర్డ్ హెడ్ భంగిమ వంటి భంగిమ రుగ్మతలను పరిష్కరించగలవు. చికిత్సా వ్యాయామాలు, మాన్యువల్ థెరపీ, భంగిమ విద్య మరియు ఎర్గోనామిక్ సవరణలు సరైన అమరిక, కండరాల సమతుల్యతను మెరుగుపరచడం మరియు నొప్పి లేదా దృఢత్వం వంటి సంబంధిత లక్షణాలను తగ్గించడంలో సహాయపడతాయి.

గర్భిణులు, బాలింతలు రక్త హీనత లేకుండా చూసుకోవాలి

● సాయి దీప్తి నర్సింగ్ హోం స్త్రీల ప్రత్యేక వైద్య నిపుణురాలు డాక్టర్ ఆర్.దీప్తి



నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లాలో గర్భిణులు, బాలింతలు రక్త హీనత లేకుండా చూసుకోవాలని సాయి దీప్తి నర్సింగ్ హోం స్త్రీల ప్రత్యేక వైద్య నిపుణురాలు డాక్టర్ ఆర్.దీప్తి అన్నారు. డాక్టర్ డే సందర్భంగా ఆమె నవతెలంగాణ ప్రతినిధితో మాట్లాడారు. జిల్లాలో గర్భిణులు, బాలింతలు రక్త హీనత లేకుండా చూసుకోవాలి. ఇందుకు గాను కొన్ని రకాల పద్ధతులను పాటించాలి. ప్రధానంగా గర్భిణులు తమ కాన్పుల మధ్య కనీసం మూడు సంవత్సరాల గ్యాప్ ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి. తక్కువ కాలంలో పిల్లలు పుడితే తల్లిగా వారికి సరైన న్యాయం చేయలేరు.అదేవిధంగా తగినంత తల్లీ పాలు కూడా లభించవు. దీని వల్ల పిల్లల్లో రోగనిరోధక శక్తి ఉండదు.తక్కువ కాలంలో పిల్లలు పుడితే రక్త హీనత పెరిగే అవకాశం ఉంది. ఈ అంశాన్ని ప్రతి మహిళ సీరియస్ గా తీసుకొని జాగ్రత్తలు తీసుకోవాలి. దీనికి గాను టీనేజీ నుండే జాగ్రత్తలు తీసుకుంటే ఇలాంటి పరిస్థితుల నుండి బయట పడవచ్చు.అదేవిధంగా

సీజనల్ వ్యాధుల పట్ల గర్భిణులు, బాలింతలు రక్త హీనత లేకుండా జాగ్రత్త వహించాలి.ప్రధానంగా గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలలో సంతులితమైన ఆహారం తీసుకోవడం ముఖ్యం. పండ్లు, కూరగాయలు, మొత్తం ధాన్యాలు, ప్రోటీన్లు (పప్పులు, గుడ్లు, చేపలు) తీసుకోవాలి. డీహైడ్రేషన్ లేకుండా తగినన్ని నీళ్లు త్రాగాలి. ఫోలిక్ ఆమ్లం, ఐరన్, కాల్షియం, విటమిన్ డి వంటి విటమిన్లు ,ఖనిజాలు అవసరం.

సరిపడిన విశ్రాంతి, నిద్ర చాలా ముఖ్యం

మితమైన వ్యాయామం చేయాలి. రెగ్యులర్‌గా డాక్టర్ ని సంప్రదిస్తూ అవసరమైన పరీక్షలు చేయించుకోవాలి. ముఖ్యం. మానసిక ఆవేశాలను తగ్గించుకోవడం, ప్రశాంతంగా ఉండటం అవసరం. సుదూర యాత్రలు చేయకపోవడం మంచిది.ఈ జాగ్రత్తలు పాటించడం వల్ల గర్భిణులు వారి శిశువు ఆరోగ్యానికి ఎంతో ముఖ్యమైనదని ఆమె వివరించారు. అదేవిధంగా బాలింతలు సంతులితమైన మరియు పోషకమైన ఆహారం తీసుకోవాలి. ప్రోటీన్, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉన్న ఆహారం తీసుకోవాలి. నీళ్లు, పాలు, జ్యూసులు వంటి ద్రవాలు పుష్కలంగా త్రాగాలి. తల్లిపాలు ఆరంభించడం ముఖ్యం. తల్లి పాలు శిశువు ఆరోగ్యానికి మంచిది. కుటుంబ సభ్యులు, స్నేహితుల సహాయం తీసుకోవడం వల్ల శారీరక ,మానసిక ఒత్తిడి తగ్గుతుంది.ఈ రకంగా గర్భిణులు, బాలింతలు జాగ్రత్తలు పాటిస్తే ఎలాంటి సమస్యలు కూడా వారి దరిదాపులోకి రావు.

ఎలక్ట్రోపతి వైద్యానికి పెరుగుతున్న ప్రజాదరణ

- డాక్టర్ కే. సత్యనారాయణ గౌడ్ ఫిజీషియన్ ఎండి(ఈ హెచ్)



నవతెలంగాణ-నకిరేకల్

ఆధునిక వైద్య విధానాలలో ఆయుర్వేదం, హోమియోపతి, అల్లోపతి ప్రాచుర్యంలో ఉన్నాయి. అయితే ఎలక్ట్రో హోమియోపతి అనబడే ఎలక్ట్రోపతి వైద్య విధానానికి కూడా క్రమేపి ప్రజాదరణ పెరుగుతుంది. ఎలక్ట్రోపతి వైద్య విధానం మొట్టమొదటిసారిగా 1865లో కౌంట్ సీజర్ మేటి చే కనుగొనబడింది. ఈయన జనవరి 11, 1809 సంవత్సరంలో బోలాగ్న పట్టణంలో ఒక ఉన్నత రైతు కుటుంబంలో జన్మించాడు. ఇతని విద్యాభ్యాసం అంతా ఫాలో కోస్టా లో పూర్తయింది. ఇతను కొంతకాలం లెఫ్టినెంట్ కల్నల్ గా, మరికొంత కాలం మెజిస్ట్రేట్ గా , పార్లమెంట్ మెంబర్ గా పని చేశారు. ఆయనకి ఎంతో ఇష్టమైన వైద్యశాస్త్రంపై దృష్టి మళ్లించారు. అన్ని రకాల వైద్య విధానాలను అధ్యయనం చేసి ప్రతి దానిలోను ఏదో ఒక లోపం ఉందని తెలుసుకున్నారు. చివరికి ప్రముఖ ఫార్మకాలజీ సైంటిస్ట్ అయినా పారాసెల్సస్ సూత్రాల వల్ల గొప్పగా ఆకర్షితుడై వాటిపై అధ్యయనం చేశాడు. ఈ సిద్ధాంతం సూత్రాల ఆధారంగానే హనీమన్ హోమియోపతి కనుగొన్నాడు. కౌంట్ సీజర్ మేటి హోమియోలో కూడా కొన్ని లోటుపాట్లను కనుగొన్నాడు. రోగాన్ని నివారించడం కాదు. రోగం రావడానికి గల కారణాన్ని నిరోధించాలని అనుకున్నాడు. అందుకు అధ్యయనం చేసి ఒక వైద్య విధానాన్ని కనుకున్నాడు. దానికే 1865లో ఎలక్ట్రో హోమియోపతి/ ఎలక్ట్రోపతి అని నామకరణం చేశారు. ఇతని జీవితకాలంలో 90 రకాల ఔషధ మొక్కలతో 38 రకాల మందులను తయారు చేశారు. ఈ వైద్య విధానం ద్వారా కొన్ని వేల మందికి చికిత్స చేసి సీజర్ రోగ విముక్తుల్ని చేశాడు. అందుకుగాను ఇటలీ ప్రభుత్వం 1869లో మేటి అను గొప్ప బిరుదుతో సత్కరించింది. ఇతనికి పరిశోధనలు చేసుకోవడానికి అవకాశం కూడా కల్పించింది. చీఫ్ మెడికల్ ఆఫీసర్ మరియు మెంబర్ ఆఫ్ బోలోగ్నా అయినా డాక్టర్ ఫస్యూషి కూడా డాక్టర్ మేటిని అభినందించారు. కొంతకాలానికి అందరూ డాక్టర్లు ఈ ఎలక్ట్రోపతి మందులను వాడటం ప్రారంభించారు. అన్ని రకాల దీర్ఘకాలిక, తాత్కాలిక వ్యాధులను నివారించుకోగలిగారు. వారిలో డాక్టర్ ఫాదర్ ముల్లర్, డాక్టర్ జె ఎల్. గ్లిండర్, డాక్టర్ జై. సాన్ టాగ్ కూడా ఉన్నారు. 1895లో డాక్టర్ ఫాదర్ ముల్లర్ గారిచే దక్షిణ భారతంలో మాగ్లర్ సిటీలో ఎలక్ట్రోపతి హాస్పిటల్ కూడా నిర్మించబడింది. అక్కడ ఇప్పటికీ డాక్టర్ కౌంటు సీజర్ మేటి విగ్రహం ఉంది. ఈ విధానం కోసం 25 సంవత్సరాలు కృషి చేసి ఎన్నో అద్భుతాలు సృష్టించి ప్రపంచ గర్వించదగ్గ, గుర్తుంచుకోదగ్గ వైద్య విధానాన్ని కానుకగా అందించి చివరికి 1896లో అందరి గుండెల్లో అమరుడైనాడు.

కాంప్లెక్సా- కాంప్లెక్షిస్ - క్యూ రేంచర్ అరుణవి ముఖ్య సూత్రాలు. అంటే మిశ్రమ-మిశ్రమంతో చేసిన చికిత్స అని అర్థం. దీని ముఖ్య విధానం శరీరంలోని రక్తాన్ని శుద్ధిచేసి శోష రస గ్రంధులపై పనిచేయుట (ఎప్పుడైతే రక్తం శుద్ధి అవుతుందో అప్పుడు మనిషి ఆరోగ్యంగా ఉన్నట్లు లెక్క) మరియు మరో మూడు విషయాలపై కూడా ఆధారపడి పని చేస్తుంది. అవి ఏ) ఓ. డి. ఫోర్స్ బి) తెంపారమేట్స్ సి) లా ఆఫ్ పొలారిటీ

ఏ) ఓ.డి.ఫోర్స్ అనగా అత్యంత ప్రాణాధారణ శక్తిని కలిగించు నది ఔషధ మొక్కలు చెట్లు, పూలు, బెరడు వేర్లు మొదలగునవి. ప్రకృతి సిద్ధమైన వాటిలో ప్రాణాధార శక్తి నష్టపోకుండా చేసేదే ఓడిఫోర్స్ దీనివలన మానవుని జీవిత కాలాన్ని పెంచవచ్చు

బి) ఐదు రకాల టెంపారమేట్స్ పై వ్యాధులను నిర్ధారించి చికిత్స చేయడం

సి) లా ఆఫ్ పొలారిటీ

1) శరీర నిర్మాణం ప్రకృతి సిద్ధంగా ఉండటం

2) ఎలక్ట్రిసిటీ అనేది కూరగాయల సమ్మేళనమే


మానవుని శరీరం ఆరోగ్యవంతంగా ఉండటానికి ముఖ్యమైనవి ప్రాణాధారమైనవి. 1) రక్తం 2) మినరల్స్. వీటిలో ఎలాంటి మార్పులు సంభవించిన హెచ్చుతగ్గులు జరిగిన మనిషి వ్యాధిగ్రస్తుడు అవ్వడానికి అవకాశం ఉంది. మానవ శరీరానికి కావాల్సిన రక్తము, శోష రసమును విషరహిత మొక్కల ద్వారా వాటిని విశరహితం చేసిన అనంతరం తయారుచేసిన ఎలక్ట్రోపతి మందుల ద్వారా లభింపజేసి వాటిని పనుపాకము ద్వారా 60 రకాల మందులను తయారు చేశారు.

ఎలక్ట్రోపతి అంటే ఎలక్ట్రానిక్ పరికరాలతో చేసే వైద్యం అని చాలామంది అపోహ పడుతున్నారు. కానీ వాస్తవానికి అది కాదు. విద్యుత్ మానవ శరీరంలో ఏ విధంగా ప్రవహిస్తుందో అలాగే ఈ మందు కూడా అంత వేగంగా పనిచేస్తుందని అర్థం. దీనివలన ఎలాంటి రియాక్షన్లు, సైడ్ ఎఫెక్టులు లేకుండా, రాకుండా కేవలం రోగాన్ని మాత్రమే కాకుండా రోగం రావడానికి గల కారణాన్ని సైతం తొలగిస్తుంది. అందువలనే ఎలాంటి దీర్ఘకాలిక, తాత్కాలిక వ్యాధులు ఉన్న అతి తక్కువ కాలంలో తగ్గిపోతున్నాయి. ఈ వైద్య విధానం ప్రపంచంలో అన్ని దేశాలలోనూ చక్కగా అమలులో ఉంది. మన దేశంలో కూడా 1920 నుండి అమలు చేస్తున్నారు. అద్భుత వైద్య విధానం గా బహుళ ప్రాచుర్యం పొందుతున్న ఎలక్ట్రోపతి వైద్య విధానం ద్వారా అన్ని దీర్ఘకాలిక వ్యాధులకు ఎలాంటి రియాక్షన్లు, సైడ్ ఎఫెక్టులు లేని ఈ వైద్య విధానంలోని ఔషధాల ద్వారా సత్వరమే మార్పు కనబడి కొద్ది కాలంలోనే పూర్తిగా నయం కాబడుచున్నవి. పక్షవాతం, బోదకాలు, సోరియాసిస్, అన్ని రకముల చర్మ స్త్రీల గర్భకోశ వ్యాధులు, బొల్లి, మూల వ్యాధులు, బిపి, షుగర్, థైరాయిడ్, అధిక బరువు, పిట్స్, సంతానం లేని వారికి అన్ని రకముల స్త్రీల గర్భకోశ వ్యాధులు, మూత్ర కోశ వ్యాధులు, శ్వాస కోశ వ్యాధులు, గ్యాస్ ట్రబుల్, అల్సర్, ఉబ్బసం, రేచీకటి, రక్తహీనత, నరాల బలహీనత, లైంగిక సంబంధిత సమస్యలు, కీళ్ల నొప్పులు, మోకాళ్ళ నొప్పులు, స్పాండిలైటిస్, అన్ని దీర్ఘకాలిక వ్యాధులకు ప్రత్యేక చికిత్స చేయబడుతుంది. ఈ వైద్య విధానంలో ఎటువంటి పద్యం లేదు, ఎలక్ట్రోపతి వైద్య విధానంలో 60 రకాల ఔషధాలు ఉన్నాయి. వాటిలో ఐదు రకాలు ఎలక్ట్రిసిటీస్ ఉంటాయి. వీటిని 114 రక రకాల నూనెలకు సంబంధించిన మొక్కల నుండి తయారు చేయడం జరుగుతుంది. ఈ వైద్య విధానంలో ఔషధాలు 12 విభాగాలుగా ఉంటాయి ఈ ఔషధం లో గ్యో బ్యూల్స్, ఇంజక్షన్స్, లిక్విడ్, ఆయింట్మెంట్ రూపంలో వాడబడుచున్నవి. ఈ ఔషధములు అతి తక్కువ ఖరీదు కలిగి ఉండుట వల్ల సామాన్య మానవునికి అందుబాటులో ఉన్న వైద్య విధానమనే చెప్పవచ్చు.

శ్రీ వైష్ణవి ఫిజియోథెరపీ, రియాబిలేషన్‌లో సేవలు అభినందనీయం

- డాక్టర్ రామ్మూర్తి,కౌన్సిలర్.గండూరి పావని కృపాకర్

నవతెలంగాణ-సూర్యాపేట



పట్టణంలోని విద్యానగర్‌లో గల భాను ప్రకాష్ హాస్పిటల్ పక్కన ఉన్న శ్రీ వైష్ణవి ఫిజియోథెరపీ ,రియాబిలేషన్ సెంటర్‌లో అందిస్తున్న వైద్య సేవలు అభినందనీయమని సీనియర్ డాక్టర్ ఊర రామ్మూర్తి, కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్‌లు అన్నారు. డాక్టర్స్ డే ను పురస్కరించుకుని హాస్పిటల్ లో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. గత 20 సంవత్సరాలుగా విద్యానగర్‌లో భాను ప్రకాష్ హాస్పిటల్ నడిపిస్తున్న తాళ్లూరి ప్రభాకర్ ఆయన కూతురు డాక్టరు వైష్ణవి , అల్లుడు డాక్టర్ మధులు స్వశక్తితో పేదలకు వైద్యం అందించాలని హాస్పిటల్‌ని ఏర్పాటు చేయడం జరిగిందని వారు కొనియాడారు. అత్యాధునిక వసతులతో అందరికీ తక్కువ ఖర్చులో వైద్యం అందించాలని సంకల్పంతో పెట్టిన హాస్పిటల్ దినదినాభివృద్ధి చెందాలని ఆకాక్షించారు. పలు రకాల క్రిటికల్ ట్రీట్మెంట్ కు హైదరాబాదుకు పోకుండా సూర్యాపేటలోనే అత్యధికమైన లేటెస్ట్ టెక్నాలజీతో కూడిన మిషన్లను ఈ హాస్పిటల్ లో ఏర్పాటు చేయడం జరిగిందని వారు వివరించారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.తక్కువ ఫీజులతో వైద్యం అందిస్తూ ప్రజల ఆదరణ పొందాలని పేర్కొన్నారు. అదేవిధంగా ఫిజియో థెరపీలో వైష్ణవి రాణించాలని కోరారు.

అదేపనిగా కూర్చుంటున్నారా..?



'క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తున్నాం. అయినా బరువు తగ్గటం లేదు. అధిక రక్తపోటు, మధుమేహం, కాలి సిరల ఉబ్బు వంటి సమస్యలతో బాధపడుతున్నాం' అని చాలామంది వాపోతుంటారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తున్నాం. అయినా బరువు తగ్గటం లేదు. అధిక రక్తపోటు, మధుమేహం కాలి సిరల ఉబ్బు వంటి సమస్యలతో బాధపడుతున్నాం'అని చాలామంది వాపోతు ంటారు. ఇలాంటి సమస్యలు తగ్గటానికి వ్యాయామం తోడ్పడే మాట నిజమే అయినా ఇదొక్కటే సరిపోదు. గంటల కొద్దీ కదలకుండా అలాగే కూర్చోవటమూ తగ్గించుకోవాలి. రోజుకు 8 గంటలు, అంతకన్నా ఎక్కువసేపు కూర్చుంటున్నట్టయితే వ్యాయామంతో ఒనగూరే ప్రయోజనాలకు దూరమైనట్టే. కాబట్టి గంటకోసారైనా కుర్చీలోంచి లేచి కాసేపు అటూఇటూ నడవటం అలవాటు చేసుకోవాలి. వీలుంటే కాస్త వేగంగా పరుగెత్తినా మంచిదే.

వేవిళ్లు తగ్గేదెలా

గర్భం ధరించిన తొలి నెలల్లో కొందరు వేవిళ్లతో ఇబ్బంది పడుతుంటారు. ఏదీ తినబుద్ధి కాదు. తిన్నా వాంతులు కావొచ్చు. దీనికి ప్రధాన కారణం హార్మోన్ల మార్పులు. గర్భంలో కవలలు ఉండటం, మూత్రకోశ ఇన్ఫెక్షన్, మధుమేహం వంటివీ వాంతులకు దారితీయొచ్చు. వేవిళ్లు తగ్గటానికి రోజుకు అరగంట సేపు ఆరుబయట నడవటం మంచిది. ఇష్టమైన పదార్థాలే తినాలి. ఒకేసారి ఎక్కువగా తినొద్దు.కొద్దికొద్దిగా ఎక్కువసార్లు తినాలి. తినబుద్ధి కావటం లేదని భోజనం మానెయ్యొద్దు. మసాలా, కొవ్వు పదార్థాలు తినకపోవటమే మేలు. చప్పగా ఉండే అన్నం, ఉడికించిన బంగాళాదుంప వంటివి తినాలి. భోజనానికి భోజనానికి మధ్యలో పెరుగు, యాపిల్ ముక్కలు, బాదం వంటి గింజపప్పులు చిరుతిండిగా తీసుకోవాలి. తగినంత నీరు తాగాలి. కాఫీ, కూల్డ్రింకులు, గ్లూకోజు నీళ్లు తాగొద్దు. వేవిళ్లు మరీ ఎక్కువగా వేధిస్తుంటే డాక్టర్ను సంప్రదించాలి. అవసరమైతే మందులు సూచిస్తారు.

నవతెలంగాణ 13
నల్లగొండ
సోమవారం జులై 01, 2024 www.navatelangana.com

ప్రజావాణిలో దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ- కొండమల్లేపల్లి

గ్రామాల్లో ప్రజలంతా ప్రభుత్వ పథకాల కోసం ఏదైనా ఇతరత్రా సమస్యల పరిష్కారం కోసం నేడు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో రాంరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్లికేషన్ ఫామ్, ఆధార్ కార్డు జిరాక్స్, రేషన్ కార్డు జిరాక్స్, వంటి పేపర్లను తీసుకొని దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం కి ఆయా గ్రామాల్లో పనిచేసేటువంటి పంచాయతీ కార్యదర్శులు, అధికారులు హాజరవుతారని అన్నారు. ప్రతి లబ్ధిదారులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

రోడ్డు విస్తరణకు దుకాణదారులు సిద్ధం

- మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న

నవతెలంగాణ -చండూరు

స్థానిక చౌరస్తాలో రోడ్డు విస్తరణకు దుకాణ యజమానదారులు సంసిద్ధంగా ఉన్నారని, రోడ్డు మధ్యలో మార్క్ పెట్టి కొలతలు వేస్తే తమ దుకాణాలను స్వచ్ఛందంగా కూలగొట్టుకొని వెనుకకు కట్టుకోవటానికి అందరూ సయోధ్యగా ఉన్నారని చండూరు మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పనుల నిర్వహణలో అధికారులు చిత్తశుద్ధితో నిర్లక్ష్యం వీడి పనిచేయాలని ఇప్పటికే గట్టిగా చెప్పినట్లు తెలిపారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సూచించినట్లుగా పనులు వేగవంతం కావాలన్నారు. ఇందుకు అందరూ సహకరించాలన్నారు. తమ హయాంలో చండూరును సుందరంగా చేసి ఆదర్శవంత మున్సిపాలిటీగా నిలిపేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

రైతు రుణమాఫీని అందరికీ వర్తింపజేయాలి

- సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి



నవతెలంగాణ-మునుగోడు

సాగుపై ఆధారపడి జీవిస్తున్న రైతులందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం అందించే రైతు భరోసా, రెండు లక్షల రుణమాఫీని వర్తింపజేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఆదివారం మండలంలోని కల్వకుంట్ల గ్రామంలో నిర్వహించిన శాఖ సమావేశానికి ఆయన హాజరయ్యారు . ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందుకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయాలని ప్రభుత్వానికి సూచించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ప్రతి నియోజకవర్గానికి సాగునీరు తాగునీరు అందించేందుకు పెండింగ్లో ఉన్న డిండి ఎత్తిపోతల పథకం, చర్లగూడెం రిజర్వాయర్ ప్రాజెక్టును పూర్తిచేసేందుకు అధిక నిధులను కేటాయించాలన్నారు. చర్లగూడెం రిజర్వాయర్‌లో భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం బొగ్గుగనుల వేలం పాటను ఆపి సింగరేణికి నేరుగా కేటాయించాలని డిమాండ్ చేశారు మంచిర్యాల జిల్లాలోని శ్రావణపల్లి బొగ్గు బ్లాకును కేంద్ర బిజెపి ప్రభుత్వం వేలంపాటను వేస్తున్నదని సింగరేణి కంపెనీ కూడా ప్రైవేట్ సంస్థలతో వేలంపాటలో పోటీపడాలని స్థితికి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని విమర్శించారు వాస్తవానికి శ్రావణపల్లిలో సింగరేణి సంస్థ బొగ్గు తవ్వాలి కానీ వేలంపాట ద్వారా ప్రయివేటు సంస్థలకు అవకాశం కల్పించి బొగ్గు గనులను సరైంది కాదన్నారు రాష్ట్రం నుంచి బొగ్గు గనుల శాఖ మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి హైదరాబాద్ కేంద్రంగా వేలంపాటను ప్రారంభించడం సిగ్గుచేటన్నారు నగదీకరణ పేరుతో దేశంలో ఆరు లక్షల కోట్ల విలువైన అస్తూలను కేంద్ర ప్రభుత్వం ప్రయివేటు సంస్థలకు కట్టబెట్టిందని అందులో భాగంగానే కోట్ల విలువైన గనులను ప్రయివేటు సంస్థలకు ఇవ్వాలని నిర్ణయాన్ని తీసుకుందని విమర్శించారు. పదేండ్లలో కేంద్ర ప్రభుత్వం దాదాపుగా 200 బొగ్గు బావులను ప్రవేశ సంస్థలకు కట్టబెట్టిందన్నారు. రాష్ట్రం నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు ఉండి కూడా బొగ్గుగనుల వేలాన్ని అడ్డుకోలేకపోయారని విమర్శించారు. శ్రావణపల్లి బ్లాకు తో పాటు మిగతా బ్లాక్‌లను కూడా తక్షణమే సింగరేణి అప్పగించాలని ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని కలుపుకొని కేంద్రం మీద ఒత్తిడి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీజిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, మండల కార్యదర్శి మిర్యాల భరత్, మండల సహాయక కార్యదర్శి వరికుప్పల ముత్యాలు, గ్రామ శాఖ నాయకులు బొందు అంజయ్య, పగిళ్ల మధు, బొందు నరసింహ, పంతులు నరసింహ, మాజీ సర్పంచ్ గౌరయ్య, జిల్లపల్లి యాదయ్య, పుల్కారం హనుమంతు, పులకరం సైదులు, పగిళ్ల యాదయ్య, కట్ట ఆంజనేయులు, బొందు సుందరయ్య, కట్ట లింగస్వామి, కుక్కల అంజయ్య, బొందు ముత్యాలు ,తదితరులు పాల్గొన్నారు.

వర్షపాతం @7.5 మిల్లీమీటర్లు

- జిల్లావ్యాప్తంగా 93 శాతం అధిక వర్షపాతం నమోదు



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లా వ్యాప్తంగా గడిచిన 24 గంటల్లో 7.5 మిల్లీమీటర్ల సరాసరి వర్షపాతం నమోదయింది. ప్రస్తుతం వానాకాలమే అయినప్పటికీ వర్షాలు మాత్రం అడపాదడపానే కురుస్తున్నాయి. విత్తనాలు విత్తుకున్న రైతులు వర్షం కోసం ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు. అల్పపీడన ద్రోణి ప్రభావంతో శనివారం నుండి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా వర్షం కురుస్తోంది. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జూన్ నెల మాసానికి సంబంధించి ఒకటవ తేదీ నుండి 30వ తేదీ వరకు 83.2 మిల్లీమీటర్ల వర్షపాతం జిల్లా వ్యాప్తంగా నమోదు కావలసి ఉండగా నేటికీ 160.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. జిల్లా వ్యాప్తంగా చూస్తే పడాల్సిన వర్షానికి 93 శాతం అధిక వర్షపాతం నమోదయింది. ఇప్పటివరకు అత్యధికంగా మిర్యాలగూడలో 26.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా అత్యల్పంగా నాంపల్లి మండలంలో 0.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది.

మండలాల వారిగా వర్షపాతం వివరాలు

మిర్యాలగూడలో 26.7 మిల్లీమీటర్లు, తిప్పర్తి 22.8, దామరచర్ల 18.0, నిడమనూరు 15.9, త్రిపురారం 15.1, వేములపల్లి 12.0, మాడుగులపల్లి 10.8, శాలిగౌరారం 10.6, కేతేపల్లి 10.1, నల్లగొండ 9.9, మునుగోడు 8.6, పీఏ పెల్లి 8.2, అనుముల 7.4, చందంపేట 6.7, చింతపల్లి 6.5, అడవిదేవులపల్లి 6.4, చండూరు 5.1, కొండమల్లపల్లి 4.4, పెద్దవూర 4.3, నేరేడు కొమ్ము 3.8, మర్రిగూడ 3.4, దేవరకొండ 3.3, చిట్యాల 2.9, తిరుమలగిరి సాగర్ 2.6, నకిరేకల్ 2.5, గట్టుపల్ 2.3, గుండ్లపల్లి 2.2, కట్టంగూరు 2.1, కనగల్ 1.9, గుర్రంపోడు 1.2, నార్కట్‌పల్లి 1.0, నాంపల్లి 0.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది.

కార్పొరేట్ ఎజెండాను అమలు చేస్తున్న మోడీ

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి



నవతెలంగాణ-చిట్యాలటౌన్

ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ భారత ప్రధాని నరేంద్ర మోడీ కార్పొరేట్ శక్తుల ఎజెండా అమలు పరుస్తూ, ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తున్నారని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.చిట్యాల మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన ఆ పార్టీ నియోజకవర్గ స్థాయి రాజకీయ శిక్షణా తరగతులకు ఆయన హాజరై మాట్లాడారు. దేశ వ్యాప్తంగా విద్యార్థులను కుదిపేస్తున్న నీట్ అవకతవకలకు కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. నూతనంగా పార్లమెంటు లో ప్రవేశ పెట్టనున్న కేంద్ర బడ్జెట్ ప్రజా సంక్షేమం కోసం, దేశాభివృద్దే ధ్యేయంగా ఉండాలని కోరారు.కార్మిక, కర్షక హక్కుల కోసం సిపిఎం నిరంతరం పనిచేసే విధంగా ఆందోళన, పోరాటాలు రూపొందించనున్నట్లు తెలిపారు.వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ములకలపల్లి రాములు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా లో పెండింగ్ లో ఉన్న ఎల్ఎల్‌బీసీ, బ్రాహ్మణ వెల్లంల వంటి సాగు నీటి ప్రాజెక్టులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. భూమి సేద్యం చేస్తున్న అన్ని వర్గాల రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రైతు బంధు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ శిక్షణా తరగతులకు ప్రారంభ సూచకంగా ఏర్పాటు చేసిన పార్టీ జెండాను ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ఆవిష్కరించారు.అవిశెట్టి శంకరయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పెంజర్ల సైదులు, జిట్ట సరోజ,మల్లం మహేష్,పార్టీ రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీను, పార్టీ సీనియర్ నాయకులు పామనుగుళ్ళ అచ్చాలు, శీలా రాజయ్య, చింతపల్లి బయ్యన్న, కుమ్మరి శంకర్,దండు రవి, ఐతరాజు నర్సింహా, కత్తుల లింగస్వామి,లడే రాములు, మెట్టు నర్సింహా, గుడిసె లక్ష్మీనారాయణ, కల్లూరి కుమారస్వామి, మాదరబోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారులు

నవతెలంగాణ-నల్లగొండ

నల్లగొండ జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన అండర్ 8 సంవత్సరాల బాల బాలికలు, అండర్ 10 సంవత్సరాల బాల బాలికలు అండర్ 12 ఏండ్ల బాల బాలికల విభాగంలో జరిగిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ సెలక్షన్స్ నందు రాష్ట్ర స్థాయికి నాగార్జునసాగర్ సెయింట్ జోసెఫ్ స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. 8 సంవత్సరాల విభాగంలో 50 మీటర్స్ రన్నింగ్ లో యోజిత 2 స్థానం, 10 సంవత్సరాల విభాగంలో 100 మీటర్స్ లో గౌతమి మొదటి స్థానం, అండర్ 12 ఏండ్ల విభాగంలో లాంగ్ జంప్ లో షర్మిల మొదటిస్థానం, 100 మీటర్స్ విభాగంలో దీక్షిత లాంగ్ జంప్ 2వ స్థానంలో, అలాగే అండర్ 12ఏండ్లలో లాంగ్ జంప్ లో నిఖిలేష్ 1వ స్థానం మరియు నజీబ్ లాంగ్ జంప్ 2వ స్థానం సాధించారు .వీరు జులై 7 తేదీన రంగారెడ్డిజిల్లా పుల్లల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ ప్రధాన స్టేడియంలో నిర్వహించే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ కిడ్స్ పోటీలకు వెళ్ళనున్నారు. వీరిని పాఠశాల హెచ్ఎం సిస్టర్ లలిత,సిస్టర్ మతినా,పాఠశాల పిఈటి కిరణ్ కుమార్ అభినందించారు.

లక్ష్మారెడ్డి సేవలు మరవలేనివి

- గిరిజన సంక్షేమ జిల్లా అధికారి రాజ్ కుమార్

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్



గిరిజన సంక్షేమ శాఖకు కడారు లక్ష్మారెడ్డి చేసిన సేవలు మర్చిపోలేనివని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రాజ్ కుమార్ అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ వార్డెన్ కడారి లక్ష్మారెడ్డి పదవి విరమణ సన్మాన సభ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని ఏచూరి గార్డెన్స్ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 32 ఏండ్లుగా నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలోని గిరిజన వసతి గృహ వార్డెన్ గా బాధ్యతలు నిర్వహిస్తూ అనేకమంది విద్యార్థులను ఉత్తములుగా తీర్చి దిద్దిన ఘనత ఆయనకే దక్కిందని పేర్కొన్నారు. అంతేకాకుండా జిల్లా ఇంచార్జ్ ఎటిడిఓ ఆయన సేవలు అందించారని కొనియాడారు. పదవి విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో కుటుంబంతో కలిసి సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో లక్ష్మారెడ్డిని ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో వసతి గృహాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు గామయ్య, రాష్ట్ర పెన్షనర్ల సంఘం అధ్యక్షులు గుంతకండ్ల దామోదర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు జి. వెంకటరెడ్డి, టిఎన్జీఎస్ జిల్లా కార్యదర్శి శేఖర్ రెడ్డి, వార్డెన్స్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి కొల్లు బాలకృష్ణ, రిటైర్డ్ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి పి. నరోత్తంరెడ్డి, రిటైర్డ్ డీటీడీఓ కే. భూమా, హైదరాబాద్ డీటీడీఓ ఆర్. కోటిజీ, సంగారెడ్డి డీటీడీఓ ఎం. ఫిరంగి, రిటైర్డ్ ఏటిడిఓ ఆర్. సత్యనారాయణ, టీఎన్జీవోస్ జిల్లా మాజీ అధ్యక్షులు ఎ. వెంకట్రాంరెడ్డి, ఎం. శ్రవణ్ కుమార్, టి. వెంకటేశ్వర్లు, వార్డెన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బి. లక్ష్మణ్, మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఆకుల రవి, రాము యాదవ్, గిరిజన సంక్షేమ శాఖ ఏఓ జాఫర్, సీనియర్ అసిస్టెంట్ అతిక్, పార్థసారథి, ముంతాజ్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

పాల సంఘం చైర్మెన్‌గా రేపాకుల బక్కయ్య

నవతెలంగాణ-పెద్దవూర



మండలంలోని పోతునూరు గ్రామంలో పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం ఎన్నికలు ఆదివారం ఎన్నికల సంఘం అధికారి యడవెల్లి నర్సిరెడ్డి సమక్షంలో ఓటింగ్ జరిగింది. ఈ ఎన్నికలో రేపాకుల బక్కయ్య యాదవ్ చైర్మెన్‌గా మూడవసారి పోటీలో పాల్గొన్నారు.ఒక్క ఓటు తేడాతో బక్కయ్య ఎన్నికైనట్లు ఎన్నికల సంఘం అధికారితెలిపారు. ఈ సందర్భంగా చైర్మెన్ రేపాకుల బక్కయ్య మాట్లాడుతూ గత 30 ఏండ్లుగా సంఘం పాల ఉత్పత్తిలో నాగార్జునసాగర్ నియోజకవర్గంలో పోతునూరు ఎంతో అభివృద్ధి సాధిస్తూ ముందుకు వెళుతున్నదన్నారు. అనంతరం డైరెక్టర్లను ఎన్నుకున్నారు. పచ్చిపాల కోటయ్య, ముత్యాల నాగరాజు, మేడారం వెంకటయ్య పెండ్యాల అర్జున్ రావు,ఎరుకల గోపయ్య,వెలిజాల వెంకటయ్య, వెలిజాల సైదయ్య, పెండ్యాల వెంకటేశ్వరరావు, రామేశ్వరరావు డైరెక్టర్లు గా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో గుండెబోయిన కిరణ్, ముత్యాల శ్రీనివాస్, ఇనుపాముల శ్రీను,జరిగల రాములు, నీలం సత్యనారాయణ, వెలిజాల సత్తయ్య, ప్లాట్ సెక్రటరీ వెలిజాల ఆంజనేయులు రైతులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు ముఖాల్లో ఆనందం..!

- 20వేల మందికి పదోన్నతి..!!
- సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-మిర్యాలగూడ

దశాబ్దకాలం నిరీక్షణకు తెరపడింది.పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులకు పదోన్నతులు లభించడంతో ఉపాధ్యాయులు ఆదివారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద ఆదివారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కమిటి ఆద్వర్యంలో జరిగిన కార్యక్రమానికి సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వేలాది మందికి పదోన్నతులు కల్పించడం హర్షణీయమన్నారు. 2015 నుండి ఉపాధ్యాయులకు పదోన్నతులు లభించకపోవడంతో వేలాది మంది పదోన్నతులు రాకుండానే ఉద్యోగ విరమణ పొందడం జరిగిందని చెప్పారు. 1800 మంది స్కూల్ అసిస్టెంట్ లకు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పదోన్నతి కల్పించగా,10500 మంది లాంగ్వేజ్ పండిట్లు వ్యాయామ ఉపాధ్యాయులకు ఫిజికల్ ఎడ్యుకేషన్ స్కూల్ అసిస్టెంట్ పదోన్నతి కల్పించారని చెప్పారు. మరో 10000 మంది ఎస్జిటీ లకు స్కూల్ అసిస్టెంట్, ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులుగా వివిధ సబ్జెక్ట్ లలో పదోన్నతి కల్పించడం చారిత్రాత్మమైనదని అన్నారు. ఉపాధ్యాయులకు రావాల్సిన పీఆర్సీ బకాయిలు ముఖ్యమంత్రి ఒకేసారి చెల్లించారని చెప్పారు. ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు రావల్సిన 5డిఏ మంజూరు చేయాలని, పీఆర్సీ అమలు పరచాలని కోరారు. ప్రతి ఆవాసాల్లో పాఠశాల వుండాలని చెప్పడంతో పాటు ఒక ఉపాధ్యాయుడు వుండాలని చెప్పడం విద్యాశాఖ పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. గత ప్రభుత్వంలో నిరాదరణకు గురైన విద్యాశాఖకు బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు గుగులోత్ గోపి నాయక్, మక్ల నాయక్, వెంకన్న నాయక్, రవీందర్ నాయక్, శ్రీను నాయక్, సక్రు నాయక్, తులిసిరామ్, మోతీలాల్, అనంతరాములు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలి

- వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి నారి ఐలయ్య




నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

భూమిలేని పేదలకు రూ. 12 వేలు, కౌలు రైతులకు రూ.15వేలు ఇస్తామన్న ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారి ఐలయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో నిర్వహించిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆఫీసు బేరర్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూమిలేని పేదలకు రూ. 12 వేలు కౌలు రైతులకు రూ.15 వేలు ఇల్లు లేని వ్యవసాయ పేదలకు ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయలు ఇస్తామన్న హామీలను తక్షణమే నెరవేర్చాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం భూమిలేని పేదలను, కౌలు రైతులను, ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేని పేదలను, తెల్ల రేషన్ కార్డు లేని వారిని పింఛన్లకు అర్హత కలిగిన వాళ్లను ఇప్పటివరకు గుర్తించకపోవడం ఆందోళన కలిగిస్తుందన్నారు. లబ్దిదారులను గుర్తించకుండా సంక్షేమ పథకాలను ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు. రాష్ట్రంలో కట్టి పడవుగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లను తక్షణమే ఇండ్లు లేని పేదలకు పంచాలని అలాగేప్రభుత్వ భూములను పేదలకు పంచాలని లేనిపక్షంలో సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ భూముల ఆక్రమణకు సిద్ధపడతామని హెచ్చరించారు. వేలాది కుటుంబాలకు జీవనాధారంగా మారిన సింగరేణిని కేంద్ర ప్రభుత్వం ప్రయివేటీకరణ చేయాలని ప్రయత్నిస్తుందని, వెంటనే సింగరేణి ప్రయివేటీకరణను ఆపి లేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు, మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజ, కత్తుల లింగస్వామి, మన్నే బిక్షం, చింతపల్లి లోర్దు మారయ్య, బొడ్డు బాల సైదులు, తదితరులు పాల్గొన్నారు.

బాలరాజుకు సన్మానం

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల మండలం ఉరుమడ్ల హైస్కూల్ పూర్వ విద్యార్థి రాష్ట్ర సహకార శాఖలో అడిషనల్ రిజిస్ట్రార్ ,చీఫ్ ఆడిటర్‌గా 34 ఏండ్లుగా పనిచేసిన చొల్లేటి బాలరాజు ఉద్యోగ విరమణ సన్మానోత్సవ కార్యక్రమం శనివారం రాత్రి హైదరాబాదులోని నల్లకుంట ఆర్టీసీ కళాభవన్‌లో నిర్వహించారు. ఈ సన్మాన కార్యక్రమములో ఉరుమడ్ల పూర్వ విద్యార్థుల సంఘం చొల్లేటి బాలరాజు-దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల సంఘం ఉపాధ్యక్షుడు, మాజీ మదర్ డైరీ చైర్మన్ గుత్తా జితేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర సహకార శాఖలో చొల్లేటి బాలరాజు అంచలంచలుగా ఎదుగుతూ అడిషనల్ రిజిస్టర్ చీఫ్ ఆడిటర్ గా విశిష్టమైన సేవలు అందించారని అన్నారు. సహకార శాఖ అడిషనల్ రిజిస్ట్రార్, ట్రిబ్యునల్ మెంబర్ భాస్కరాచార్ మాట్లాడుతూ బాలరాజు రాష్ట్ర ప్రభుత్వం చే ఉత్తమ అధికారిగా ఎన్నో అవార్డులు పొందారని అన్నారు ఈ కార్యక్రమంలో అడిషనల్ రిజిస్ట్రార్, హెచ్ఓడి జి శ్రీనివాసరావు, జాయింట్ రిజిస్ట్రార్ అనిత, ప్రసన్న, జగన్మోహన్, ఉరుమడ్ల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు కుకుడాల గోవర్ధన్, కందాటి దామోదర్ రెడ్డి, చొల్లేటి యోగేంద్రనాథ్ సన్మానించారు.



రెండు లక్షల రుణమాఫీ చేయాలి

నవతెలంగాణ-శాలిగౌరారం

అందరికీ 2లక్షల రుణ మాఫీ వర్తింపజేయాలని మండల కార్యదర్శి చలకాని మల్లయ్య కోరారు. ఆదివారం స్థానికంగా ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రూ.2లక్షల రుణ మాఫీలో ఎలాంటి నిబంధనలు పెట్టకుండా రైతులందరికీ వర్తింపజేయాలని కోరారు. 2018 తర్వాత రుణాలు తీసుకున్న రైతులకు మాత్రమే రుణమాఫీని వర్తింపజేస్తామని ప్రభుత్వం ప్రకటించడం దుర్మార్గమన్నారు. ఎన్నికలకు ముందు రైతులందరికీ రుణమాఫీని వర్తింపజేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ నేడు అధికారంలోకి వచ్చాక నిబంధనల పేరుతో కొర్రీలు పెట్టడం రైతులను మోసం చేయడమేనని అన్నారు. ఇళ్ల లేని నిరుపేదలకు తక్షణమే ఇళ్ల స్థలాలు ఇవ్వడంతోపాటు ఇళ్ల స్థలం ఉన్న రైతులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణానికి నిధులు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలుగోనవారు సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు కల్లూరి లింగయ్య చల కాని కుమార్ బుచ్చి రాములు గుండ్లపల్లి వెంకన్న డెంకాల లింగయ్య ,తదితరులు పాల్గొన్నారు.



బియ్యం, నిత్యావసరాలు పంపిణీ

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని పొట్టేవానితండా పంచాయతీ పరిధిలోని రామన్న గూడెం తండాకు చెందిన మంచర్ల బిచ్య నాయక్ ఇటీవల మృతి చెందారు. గ్రామానికి చెందిన రమావత్ శ్రీను రాథోడ్ కుటుంభ సభ్యులను ఆదివారం పరామర్శించారు. మృతుని కుటుంభం పేదవారు కావడంతో రాథోడ్ తండ్రి రమావత్ హరిసింగ్ ద్వారా 50 కిలోల బియ్యం, నిత్యాఅవసర వస్తువులు అందజేశారు.

'ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేయాలి'



నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రతి రైతు తమ కుటుంబ ఆరోగ్య అవసరాల కోసం ప్రకృతి వ్యవసాయం చేయాలని వ్యవసాయ సామాజిక కార్యకర్త మొలుగూరి గోపి కోరారు. ఆదివారం నడిగూడెం మండల కేంద్రంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమంలో భాగంగా గుడ్ మార్నింగ్ ఫార్మర్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల ఇంటింటికి వెళ్లి అర ఎకరంలో ఎలాంటి రసాయన మందులు వాడకుండా మనకు అందుబాటులో ఉన్న సహజ వనరులతో జీరో బడ్జెట్ లో వ్యవసాయం చేయవచ్చన్నారు. దీంతో పాటు కొంత వ్యవసాయ భూమిలో కూరగాయలు కూడా సాగు చేసుకోవాలని ఆయన ప్రచారంలో రైతులకు వివరించారు. నేల ఆరోగ్యమే పంట ఆరోగ్యం అని పంట ఆరోగ్యమే మన ఆరోగ్యం అన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-నాగారం

నాగారం మండలం పసునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1989-90 విద్యాసంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు 34 ఏళ్ల అనంతరం ఆత్మీయ సమ్మేళనం ఆదివారం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్ననాడు వారికి విద్యాబుద్ధులు చెప్పిన గురువులను ఘనంగా సత్కరించారు. అనంతరం కుటుంబ స్థితిగతులను ఒకరినొకరు ఆప్యాయంగా తెలుసుకున్నారు. చదువుకున్న రోజులను మరోసారి గుర్తు చేసుకుని సంతోషించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దామోదర్ రెడ్డి రమేష్ రాంరెడ్డి విద్యార్థులు అబ్బిమల్ల సురేందర్, కీర్తి శ్రీనివాస్, పొదిల రమేష్, ఏ. శ్రీనివాస్, మేఘ్యా నాయక్, ఎస్. మల్లేష్, జి.సోమలింగం, సుజాత, గీతారాణి, గంగమ్మ, కమ్మరి శోభ, ఇందిరమ్మ, ఎస్ విజయ్ పాల్గొన్నారు.

కుల వ్యవస్థ నిర్మూలనకు ఐక్యంగా ఉద్యమించాలి

- మనువాదుల నుండి రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి
- కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్ బాబు



నవతెలంగాణ-సూర్యాపేట

సమాజంలో నిచ్చెన మెట్ల వ్యవస్థ లాంటి కుల వ్యవస్థను నిర్మూలించల్సిన అవసరం ఎంతైనా ఉందని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తపెట్ల స్కైలాబ్ బాబు అన్నారు. ఆదివారం స్థానిక కిరాణా అండ్ ఫ్యాన్సీ మర్చంట్ అసోసియేషన్ భవనంలో ప్రారంభమైన కేవీపీఎస్ జిల్లా స్థాయి సామాజిక శిక్షణా తరగతులలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరైన మాట్లాడారు. తరతరాలుగా మనస్మృతి, మను ధర్మ శాస్త్రం ఆధారంగా మనిషిని మనిషిగా చూసే పరిస్థితి లేదన్నారు. కులం పేరా దాడులు, దౌర్జన్యాలు పెరిగి పోయాయని అన్నారు. ముఖ్యంగా కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి భారత రాజ్యాంగాన్ని తొలగిస్తామని మనుధర్మ శాస్త్రాన్ని తీసుకొస్తామని అంటున్నారని విమర్శించారు. దళిత గిరిజన ప్రజలపైన దాడులు చేసి హత్యలు, అత్యాచారాలు చేసిన వాళ్లను దండలేసి ఊరేగింపులు చేయడం అంటే కులోన్మాద భావజాల మూలాలేనని ధ్వజమెత్తారు నేడు విద్య, వైద్యం పేదలకు అందడం లేదని సంక్షేమ రంగాలపైన బడ్జెట్ కేటాయింపులు చేయడం లేదని విమర్శించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగ ఫలాలను ప్రతి పౌరుడు అందుకునే రోజు రావాలంటే దేశంలో కుల వ్యవస్థ నిర్మూలించబడాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాడుకొవల్సిన అవసర ముందన్నారు. రాష్ట్రంలో దళితులకు ఇచ్చిన హామీలు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. దళిత బంధు, ఇండ్లు, ఇండ్ల స్థలాలు, విదేశీ విద్యా నిధి పథకం, ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు అమలు చేయుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇటీవల దళిత గిరిజనుల పైన దాడులు పెరిగాయని వాటిని అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలం చెందుతున్నాయని దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్ సమస్యలు, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని పేర్కొన్నారు. పెరుగుతున్న ధరల ప్రకారం మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని తెలిపారు. హాస్టల్ సమస్యలపై జిల్లా వ్యాప్తంగా సర్వేలు నిర్వహించాలన్నారు. ఈ క్లాసుల ప్రారంభ సూచికగా ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన గల కెవిపిఎస్ జెండాను స్కైలాబ్ బాబు ఆవిష్కరించారు. ఈ క్లాసులకు ప్రిన్సిపాల్ గా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు మర్రి నాగేశ్వర రావు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి, జిల్లా ఉపాధ్యక్షులు, నందిగామ సైదులు, టేకుల సుధాకార్, మీసాల వీరబాబు, జిల్లా సహాయ కార్యదర్శి దుర్గా రావు, జిల్లా నాయకులు హూస్సెన్, నరసింహారావు, పిట్ట గోపి, మెరిగ శ్రీను, కస్తాల మహేశ్, సందీప్, శ్రీను, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



గిరిజనుల సంక్షేమమే సేవాలాల్ సేన లక్ష్యం

- సేవాలాల్ సేన రాష్ట్ర కన్వీనర్ సైదా నాయక్

నవతెలంగాణ-కోదాడరూరల్

గిరిజన జాతి సంక్షేమం, సంప్రదాయాలను కాపాడటమే సేవాలాల్ సేన అంతిమ లక్ష్యమని రాష్ట్ర కన్వీనర్, కో కన్వీనర్‌లు మాలోతు సైదా నాయక్, బానోతు హుస్సేన్ నాయక్, రాజేష్ నాయక్ అన్నారు. ఆదివారం నియోజక వర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన జిల్లా సదస్సు, నూతన జిల్లా కమిటీ ఏర్పాటు కార్యక్రమానికి వారు ముఖ్య అతిధులుగా వారు హాజరై మాట్లాడారు. అనంతరం జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా ధరావత్ రవీందర్ నాయక్ (మూడోసారి), జిల్లా ప్రధాన కార్యదర్శిగా భూక్యా నాగునాయక్, ఉపాధ్యక్షులు గా భూక్యా శోభన్, అధికార ప్రతినిధిగా గుగులోతు చందునాయక్, కార్యదర్శిగా రవీందర్ లునావత్, సహాయ కార్యదర్శిగా సక్రంలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాజేష్ నాయక్, పద్మబాయ్, బాలాజీ నాయక్, బలరాం నాయక్ , శ్రీనివాస్ నాయక్, బాలాజీ నాయక్ ,నాగు నాయక్, రవి నాయక్, జాను నాయక్, రమేష్ నాయక్, వస్రం నాయక్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ కార్మిక అధ్యక్షుడిగా శంకర్ నాయక్

సేవాలాల్ నియోజకవర్గ కార్మిక అధ్యక్షుడిగా బానోతు శంకర్ నాయక్ ను రాష్ట్ర కన్వీనర్ సైదా నాయక్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ఆదివారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో సేవాలాల్ జిల్లా సమావేశం నిర్వహించారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి



నవతెలంగాణ-మునగాల

ఇటీవల బరాఖత్ గూడెం సమీపంలో 65వ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన బాధితులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేక రులతో మాట్లాడారు. సూర్యాపేట పట్టణానికి చెందిన అడిదెల సతీష్ రెడ్డి, తన చెల్లెను వినీషాతో కలిసి బైక్‌పై కోదాడ కువెళ్ళుతూ వుండగా బొలేరో ఢీకొని తీవ్ర గాయాలపాలయ్యారని తెలిపారు. దీంతో వినీషాకు కాలు పూర్తిగా కోల్పోయిందని చెప్పారు. అన్న సతీష్ రెడ్డి కోమాలో వున్నారని తెలిపారు. వీరు హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్నారని తెలిపారు. ఇప్పటికే 15లక్షల వరకు వైద్య ఖర్చులు అయ్యాయని చెప్పారు. వాహన యజమాని నుంచి ఎలాంటి సహాయం అందలేదని తెలిపారు. వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం 15 లక్షల ఆర్థిక సహకారం అందించాలని కోరారు. అంతకు ముందు మునగాల సిఐ, ఎస్ఐలను కలిసి ప్రమాద వివరాలు అడిగి తెలుసుకొని బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు, సూర్యాపేట జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు కందుల వీరబాబు, భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా కార్యవర్గ సభ్యులు గోకుల శేఖర్ రెడ్డి, మునగాల మండల అధ్యక్షులు గోపిరెడ్డి మదన్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.



రైతు భరోసా పథకంపై అభిప్రాయ సేకరణ

నవతెలంగాణ-తిరుమలగిరి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న రైతు భరోసా పథకంపై రైతుల అభిప్రాయ సేకరణ కార్యక్రమం ఆదివారం తిరుమలగిరి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ పాలెపు చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా వ్యవసాయ సహకార సంఘం అధికారి శ్రీనివాస్, మరియు అసిస్టెంట్ రిజిస్ట్రార్ రామచంద్రయ్యలు హాజరయ్యారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో చైర్మన్ పాలెపు చంద్రశేఖర్ మాట్లాడుతూ రైతు భరోసా పథకం పై రైతులు తమ తమ అభిప్రాయాలను నేరుగా వ్యక్తపరచాలని కోరారు. పలువురు రైతులు మాట్లాడుతూ కనిష్టంగా ఐదు ఎకరాల వరకు గరిష్టంగా 10 ఎకరాల వరకు సాగు చేసే భూమికి మాత్రమే రైతుబంధు వర్తింపజేయాలని మెజార్టీ సభ్యులు తెలిపారు. సాగు చేయని భూములకు, ఓపెన్ ప్లాట్ లకు రైతుబంధును తొలగించాలని అభిప్రాయపడ్డారు.కౌలు రైతులకు కూడా రైతుబంధు వర్తింపజేయాలని తెలిపారు. రైతుబంధు పెట్టుబడి సాయం పంట సాగు ప్రారంభించే ముందే ఒకటే విడతలో మంజూరు చేయించాలని అభిప్రాయబడినారు.అనంతరం రైతుల అభిప్రాయాలను స్వీకరించిన అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, సహకార సంఘం సభ్యులు, డైరెక్టర్లు వజ్జే శంకర్, రావుల సత్తయ్య, బానోతు కిష్ట నాయక్, లావుడ్యా రంజా, డైరెక్టర్లు పాల్గొన్నారు.

భూ కుంభకోణంపై విచారణ జరిపించాలి

- బాధ్యులైన వారిని శిక్షించాలి
- జీవో 58, 59లను అడ్డుపెట్టుకొని అక్రమంగా పట్టాలు
- తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్



నవతెలంగాణ-సూర్యాపేట

నియోజకవర్గ కేంద్రంలో మాజీ మంత్రి, శాసనసభ్యులు జగదీశ్‌రెడ్డి అనుచరుల భూ కుంభకోణంపై, భూదందాలపై న్యాయవిచారణ చేసి బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ధర్మార్జున్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక తెలంగాణ జన సమితి కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణ నడిబొడ్డులో ఉన్న సర్వే నెంబరు 816, 817, 818లలో ఉన్న ఇనాం భూములను క్షుణ్ణంగా పరిశీలించి అసలైన లబ్ధిదారులకు అందజేయాలని ఆయన కోరారు. 817లో ఎకరం 38 గుంటల భూమి ఉండగా అందులో కొంత భూమి మాత్రమే ప్రభుత్వం అభివృద్ధి పనులకు స్థలం కేటాయించిందని మరి మిగతా భూమి ఎటూ పోయిందని ప్రశ్నించారు. అదేవిధంగా పట్టణానికి కలెక్టరేట్ భవనానికి ఆనుకొని ఉన్నటువంటి కుడ కుడ126 సర్వే నెంబర్ భూమిలో నాటి అధికార పార్టీ నాయకుడు, రియల్ ఎస్టేట్ వ్యాపారి కుడ కుడ స్మశాన వాటిక చుట్టూ గతంలోనే కబ్జా చేసి ప్లాట్లు చేసి అమాయకులకు అమ్ముకొని డబ్బులు దండుకున్నాడని ఆరోపించారు. ఇప్పుడేమో ఆయన తన బినామీల పేరు మీద, చనిపోయిన తన బంధువుల పేరు మీద అక్రమంగా పట్టా అమలు చేయించుకున్నాడని ఆరోపించారు. కొంత మంది బీఆర్ఎస్ నాయకులు అదే సర్వే నెంబర్‌లో లేని ఇల్లు ఉన్నట్టుగా చూపించి ఫోటోషాప్ మార్ఫింగ్‌లు చేసి రెగ్యులరైజ్ చేయించుకున్నారని ఇది పూర్తిస్థాయిలో జగదీశ్‌రెడ్డి అండదండలతో జరిగిందని ధర్మార్జున్ విమర్శించారు. భూమిలేని, ఇల్లు లేని నిరు పేదలకు, ఏళ్ల తరబడి ప్రభుత్వ భూములలో నివసిస్తూ గుడిసెలు వేసుకొని నివసిస్తున్న వారికి రెగ్యులరైజ్ చేయుట కోసం గతంలో ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో 58, 59లు అడ్డం పెట్టుకొని ఒకరిద్దరి పేద వాళ్ళని వాస్తవంగా ఇవాల్సిన వారిని ముందు పెట్టి గత 10 సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ నాయకులు జెడ్పిటిసిలు, ఎంపీటీసీలు, కొంతమంది వార్డు మెంబర్లు, కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు, వాళ్ళ భార్యల పేరు మీద వాళ్ళ బినామీల పేరు మీద రెగ్యులర్ పట్టా చేయించుకున్నారని విమర్శించారు. ప్రభుత్వ జీవోలను దుర్వినియోగం చేసి ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించి ఈ అక్రమ దారులకు సహకారాన్ని అందించినటువంటి రెవెన్యూ అధికారులపై తక్షణమే చర్య తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు గట్ల రమా శంకర్, జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, జిల్లా లీగల్ సెల్ జిల్లా కో కన్వీనర్ వీరేశ్ నాయక్, పట్టణ పార్టీ కార్యదర్శి పాండు గౌడ్, ఎస్టీ సెల్ పట్టణ కన్వీనర్ దేవత్ సతీష్, మైనార్టీ సెల్ పట్టణ కన్వీనర్ ఫరీద్, పార్టీ నాయకులు మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు



- తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందుల సామెల్

నవతెలంగాణ-నూతనకల్

అధికారుల వహిస్తున్న నిర్లక్ష్యంపై తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందుల సామెల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆదివారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బూరెడ్డి కళావతి సంజీవరెడ్డి జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అధికారులు చేపట్టిన పనులపై సరైన అవగాహన లేకుండా అధికారులు సమావేశానికి క్రమశిక్షణ రహితం అన్నారు. సమావేశానికి వచ్చేటప్పుడు మండలంలో చేపట్టిన కార్యక్రమాలు, పనులపై ఒక నిర్దిష్టమైన ప్రణాళికతో ఉండాలని, ఆ విధంగా లేకపోతే క్షమించదలేదని హెచ్చరించారు. లింగంపల్లి నుండి నూతనకల్ మీదుగా వెంకేపల్లి వరకు మంజూరైన తారు రోడ్డు నిర్మాణ పనులు జరగకపోవడంపై సంబంధిత అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రతి అంగనివాడి కేంద్రాన్ని సందర్శించి, పౌష్టికాహారం అందేలా చర్య తీసుకోని, మూమెంట్ రిజిస్టర్ మెయింటైన్ చేయాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలపై ఎంఈఓ రాముల్ నాయక్‌ను సమాచారం అడగక సరైన సమాధానం ఇవ్వకపోవడంతో ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రెవిన్యూలో జరుగుతున్న భూమాత స్కీం పై రైతులకు అవగాహన కల్పించాలని, భూ సమస్యలు అనేకం నా దృష్టికి వస్తున్నాయని, రైతులందరికీ ఫ్లెక్సీల రూపంలో అవగాహన కల్పించి, ఏ అధికారి ఏ సమస్య పరిష్కరిస్తారో తెలిపే విధంగా అవగాహన పరచాలని రెవిన్యూ అధికారులను కోరారు. విద్యుత్ శాఖ పై జరిగిన చర్చలో ఏఈ రాకపోవడంతో అతని నిర్లక్ష్యాన్ని ప్రశ్నించారు ఇసుక అక్రమ రవాణా జరగకుండా చూసుకోవాలని, అవసరం ఉన్నవారు ప్రభుత్వ అనుమతితో తీసుకోవాలని సూచించారు, అనంతరం ఎంపీటీసీల పదవీకాలం ముగించడంతో ఎంపీటీసీలకు పుష్పగుచ్చం ఇచ్చే శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి కందాల దామోదర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్పర్సన్ నాగం జయసుధ, ఎంపీటీసీలు ఎంపీడీవో సునీత, తాహసిల్దార్ శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



విద్యుత్ మరమ్మతులకు సహకరించాలి

పట్టణ విద్యుత్ ఏఈ మల్లెల శ్రీనివాస్

నవతెలంగాణ-కోదాడరూరల్

వర్షాల వేళ విద్యుత్ మరమ్మతులకు సహకరించాలని పట్టణ విద్యుత్ ఏఈ మల్లెల శ్రీనివాస్ ఆదివారం అన్నారు. గాలిదుమ్ములు, వర్షాలకు శనివారం రాత్రి 10 గంటలకు బాలాజీ నగర్‌లో లెవెన్ కెవి ఫీడర్ బ్రేక్ డౌన్ కావడంతో, మరమ్మతుల కారణంగా విద్యుత్‌కు అంతరాయం కలిగిందని, ఆ సమయంలో పట్టణానికి చెందిన ఓర్సు వేలంగి రాజుకు ఇదే విషయం చెప్పామని పట్టణ విద్యుత్ శ్రీనివాస్ అన్నారు. రాత్రి 12 గంటల వరకు మరమ్మతులు నిర్వహించి విద్యుత్ సరఫరా చేసి, అనంతరం ఓర్స్ వేలంగి రాజు ఇంటికి వెళ్లి కలిసినట్లు ఆయన తెలిపారు. మిగతా విద్యుత్ పెండింగ్ పనులు చేయడానికి ఆదివారం ఉదయం 11 గంటల 40 నిమిషాల నుంచి 12 గంటల 2 నిమిషాల వ్యవధిలోనే విద్యుత్ నిలిపివేశామన్నారు. విద్యుత్ శాఖ వారు కావాలనే విద్యుత్‌కు అంతరాయం కలిగిస్తున్నారని ఓర్స్ వేలంగి రాజు మళ్లీ సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయడం, తప్పుడు ఆరోపణలను చేయడం లాంటివి ఖండిస్తున్నామని ఆయన తెలిపారు. వర్షాలకు స్తంభాలు తడిసినా విద్యుత్ సిబ్బంది స్తంభాలపైకి ఎక్కి మరమ్మతులు చేస్తున్నారని, ప్రకృతి వైపరీత్యాల వల్ల కలుగుతున్న విద్యుత్ అంతరాయాన్ని వినియోగదారులు అర్థం చేసుకోవాలని ఆయన తెలిపారు.

నేడు చివరి మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

మండల ప్రాదేశిక ఎన్నికలు జరిగి ఐదు ఏండ్లు సమీపిస్తున్న సందర్భంగా సోమవారం మండల ఆఖరి సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ మర్ల స్వర్ణలత చంద్రారెడ్డి తెలిపారు. 2019లో ఎన్నికైన ఎంపీటీసీలు ప్రతి మూడు నెలలకు ఒకసారి మండల స్థాయి సర్వసభ్య సమావేశం కార్యక్రమాల్లో పాల్గొని మండలంలో జరిగే అభివృద్ధికి సహకరించినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో ఐదేళ్లలో జరిగిన అభివృద్ధితో పాటు ఎంపీటీసీలకు వీడ్కోలు సన్మాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

చదువుతోనే పేదరికం దూరం

- డీఎస్పీ మాదాసు వీరయ్య



నవతెలంగాణ-సూర్యాపేట

చదువుతోనే పేదరికం దూరమవుతుందని హైదరాబాద్ డీఎస్పీ మాదాసు వీరయ్య అన్నారు. ఆదివారం స్థానిక వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో జరిగిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. చదువుతోనే పేద కుటుంబం విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగారని గుర్తు చేశారు. చదువుకున్న కళాశాల కోసం తమ వంతుగా పూర్వ విద్యార్థులు సహాయ సహకారాలు అందించి పేద విద్యార్థులకు చేయూతనివ్వాలన్నారు. ఎన్నో సంవత్సరాలు తర్వాత పూర్వ విద్యార్థులు కలుసుకోవడం ఆనందదాయకమన్నారు. వెంకటేశ్వర కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం జిల్లా అధ్యక్షుడు కర్నాటి కిషన్ మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు తమ వంతుగా సహాయ సహకారాలు అందించాలన్నారు. ఏళ్ల సంవత్సరాల నుంచి పేద విద్యార్థులకు వెంకటేశ్వర కళాశాల విద్యను అందిస్తుందని చెప్పారు. పూర్వ విద్యార్థులు పేద విద్యార్థుల కోసం తమ వంతు సాయం అందించడం వల్ల మధ్యాహ్న భోజనం పెట్టగలుగుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోశాధికారి నరసింహమూర్తి రఘువరన్, ఆత్మీయ సమ్మేళనం నిర్వాహకులు సుంకరబోయిన వెంకన్న యాదవ్, గిరిబాబు, చెరుకు శ్రీనివాస్, పవన్ కుమార్ రెడ్డి ,రాజేంద్రప్రసాద్, ఎస్ రవి ,జానీ మియా, బిక్షం, ప్రదీప్, ఖలీల్, గోవిందరావు సునీత, మంజుల, సామ్రాజ్యం, మీనాక్షి, సరస్వతి, ఉమా ,దీపిక కిరణ్ మై, మాధురి తదితరులు పాల్గొన్నారు.



రోడ్డుపైకి వస్తున్న మురుగునీరు

- సీసీరోడ్డు కంటే ఎత్తులో డ్రైయినేజీ నిర్మాణం
- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-కోదాడరూరల్

మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు వెలిశాలవారి వీధిలో కాలువల్లో ప్రవహించాల్సిన మురుగునీరు రోడ్డుపైకి వస్తోంది. శనివారం రాత్రి నుండి కురుస్తున్న వర్షానికి డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి. అంతేకాకుండా ఈ వీధిలో సీసీ రోడ్డు కన్నా డ్రైనేజీ ఎత్తులో నిర్మించడం వలన డ్రైనేజీలో ఉండాల్సిన మురుగునీరు కన్నాల ద్వారా సిసి రోడ్డుపైకి చేరుతుంది. ఈ వీధిలో పలు ప్రయివేటు ఆసుపత్రులు ఉండడంతో జనాలతో వాహనాలతో రద్దీగా ఉంటుంది. ఈదుర్గంధం బయటికి రావడంతో వాహనదారులు ప్రజలు ముక్కులు మూసుకుని నడవాల్సిన పరిస్థితి దాపురించింది. ఇప్పటికే చుట్టుపక్కల గ్రామాలలో డయేరియా సమస్యతో ప్రజలు అల్లాడుతున్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఈ విధంగా మురుగునీరు ప్రవహిస్తున్న కనీసం ఏ అధికారి కూడా పట్టించుకోవడం లేదు. దోమలు పుట్టకుండా కుట్టకుండా చూసుకోవాలని చెప్పే మున్సిపాలిటీ అధికారులు ఈ విధంగా మురుగునీరు సిసి రోడ్లపై ఉంటే కనీస చర్యలు కూడా తీసుకోవడం లేదని పట్టణవాసులు ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి మురుగునీరు రోడ్లపైకి రాకుండా చర్యలు తీసుకోవాలి అని పట్టణ ప్రజల కోరుతున్నారు.

ఇంజనీరింగ్ వైఫల్యం వల్లనే ఇలా జరుగుతోంది: మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ యాదగిరి

ఇంజనీరింగ్ వైఫల్యం వల్లనే ఇలా జరుగుతోందని, డ్రెయినేజీని తప్పుగా నిర్మించారన్నారు. దీంతో ఆ ప్రదేశంలో అనేక సమస్యలు తలెత్తుతున్నాయని, చేసేది ఏమీ లేదన్నారు.

కౌలురైతులకు రైతుబంధు వర్తింపజేయాలి

- పీఏసీఎస్ చైర్మెన్ కొణతం సత్యనారాయణరెడ్డి



నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

రైతులతోపాటూ కౌలు రైతులకు కూడా రైతుబంధును వర్తింపజేయాలని పీఏసీఎస్ చైర్మెన్ కొనతం సత్యనారాయణరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం మండలంలోని నెమ్మికల్ సహకార సంఘం కార్యాలయంలో పీఏసీఎస్ ఏపూర్ శాఖ ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధుపై రైతుల అభిప్రాయాన్ని సేకరించారు. ఈ సందర్భంగా కొణతం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ సాగు చేయని, ఓపెన్ ప్లాట్ లకు రైతుబంధు తొలగించాలన్నారు. అదేవిధంగా 10 ఎకరాల లోపు రైతులందరికీ రైతుబంధు వర్తింపజేయాలన్నారు. దీనికి రైతులందరూ కూడా ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రిజిస్టర్ గజవెల్లి శ్రీనివాస్, ఏవో దివ్య అసిస్టెంట్ రిజిస్టర్ అశోక్ కుమార్, సీనియర్ ఇన్స్పెక్టర్ రామచంద్రయ్య, సీఈవో పట్నం లక్ష్మారెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు, సహకార సంఘం డైరెక్టర్లు, మండల రైతులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
యాదాద్రి భువనగిరి
సోమవారం | జులై 01, 2024 | www.navatelangana.com

దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.లక్ష్మణ్‌నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.కళాశాల విద్యాకమీషనర్ ఆదేశాల మేరకు 2024-2025 విద్యా సంవత్సరానికి గాను మ్యాథ్స్, డైరీ సైన్స్, కంప్యూటర్ సైన్స్, హిస్టరీ సబ్జెక్ట్‌ల విభాగాల్లో ఖాళీ ఉన్నట్లు తెలిపారు.దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు సంబంధిత పీజీ సబ్జెక్ట్‌లో 55శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 50 శాతం మార్కులు కలిగి ఉండాలని, మరియు నెట్, సెట్, పిహెచ్‌డీ కలిగిన అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యం ఉంటుందన్నారు. అర్హత ఆసక్తి కలిగిన అభ్యర్థులు జూలై 3వ తేదీన సాయంత్రం 4.30 గంటలలోపు కళాశాల కార్యాలయంలో దరఖాస్తులు అందించాలని పూర్తి వివరాలకు 9440786978 గల నెంబర్‌కు సంప్రదించగలరని కోరారు.ఈ పోస్టుల సెలక్షన్స్ కొరకు ఇంటర్వ్యూలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేటలో జరుగునని, ఇంటర్వ్యూలు జరుగు తేదీని దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు తదుపరి తేదీలను తెలియజేస్తామన్నారు.

చిన్నకందుకూరు మదర్‌డెయిరీ చైర్మెన్‌గా సుబ్బురు శ్రీనివాస్



నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట మండలం చిన్నకందుకూరు ఆదివారం, మదర్‌డెయిరీ పాల ఉత్పత్తి సహాయక సహకార సంఘం చైర్మెన్‌గా సుబ్బురు శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయినారు. దొడ్డిరాజు, అమ రెడ్డి రవి డైరెక్టర్లుగా ఎన్నిక య్యారు.ఈ కార్యక్రమంలో పాల సంఘం డైరెక్టర్లు, సిబ్బంది, వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు నాగయ్య సేవలు ప్రశంసనీయం

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు పూల నాగయ్య సేవలు ప్రశంసనీయమని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆలేరు ఫ్రెండ్స్ క్లబ్ లో సాంస్కృతిక కార్యదర్శి, వ్యాఖ్యాత చింతకింది కృష్ణ అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పూల నాగయ్య పీఈటీ నుండి ఫిజికల్ డైరెక్టర్‌గా పదోన్నతి పొందడం హర్షనీయమన్నారు.నాగయ్య శిష్యరికంలో ఎంతోమంది ఉద్యోగాలు పొందడమే కాకుండా, ఉన్నత స్థాయిలో నిలిచారని కొనియాడారు.ఫ్రెండ్స్ క్లబ్ ద్వారా రాష్ట్ర స్థాయిలో అనేకమందికి వ్యాయామంలో శిక్షణ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ గౌరవ అధ్యక్షులు, విశ్రాంత ఉపాధ్యాయుడు మంద సోమరాజు, పరిగెల రాములు, ఆలేరు యాదగిరిగుట్ట ఎంపీపీలు గంధమల్ల అశోక్, చీర శ్రీశైలం, జనగాం ఉపేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మాజీ పట్టణ అధ్యక్షుడు మొరిగాడి వెంకటేష్, గ్రంథాలయ మాజీ డైరెక్టర్ ఆడెపు బాలస్వామి, పూల శ్రవణ్‌కుమార్, పాశికంటి శ్రీనివాస్ పాక్స్ డైరెక్టర్ కట్టగొమ్ముల సాగర్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎంఏ ఎజాజ్, వ్యాయామ ఉపాధ్యాయులు బీబీనగర్ లక్ష్మణ్, బొమ్మెన మల్లేశం, గంధమల్లకుమార్, సురేందర్, చిన్న విజయ్ కుమార్, యాటసందీప్,చంద్రకుమార్, జెట్టమధు,కానుగుమహేష్, సూర్యకుమార్, అనిల్ పాల్గొన్నారు.

జైన దేవాలయాన్ని సందర్శించిన జెడ్పీ చైర్మెన్



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో ఆదివారం జైన దేవాలయాన్ని జెడ్పీచైర్మెన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, జెడ్పీ ఫ్లోర్‌లీడర్ కుడుదల నగేష్ సందర్శించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మామిడాల అంజయ్య, మదర్‌డెయిరీ డైరెక్టర్ సోమిరెడ్డి, రాంప్రసాద్, సంతోష్, రత్నాకర్,రసూల్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మండలానికి ఎమ్మెల్యే రాక

నవతెలంగాణ-రామన్నపేట

జూలై 1న రామన్నపేట మండలంలోని నీర్నెముల, శోభనాద్రిపురం, బోగారం, ఇంద్రపాలనగరం, సిరిపురం, వెల్లంకి, సర్నేనిగూడెం, జనంపల్లి, ఇస్కిల్ల, కక్కిరేణి, ఎన్నారం, పల్లివాడ, దుబ్బాక గ్రామలలో సుమారు రూ.కోటి విలువైన పలు సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించేందుకు ఎమ్మెల్యే వేములవీరేశం మండలానికి రానున్నట్టు కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ప్రకటన విడుదల చేసిన వారిలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మహ్మద్‌జమీరుద్దీన్, ఎండి అక్రమ్, నోముల ప్రవీణ్, తదితరులు ఉన్నారు.

రూ.10వేల ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని భోగారం గ్రామానికి చెందిన గీత కార్మికుడు గంగాపురం శంకరయ్య నెల రోజులుగా ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స చేయించుకుంటున్న సందర్భంగా కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ ఆమెరికా ఆధ్వర్యంలో ఆదివారం రూ.10వేల ఆర్థికసాయాన్ని అతని కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ట్రస్టు సభ్యులు, కానా వాలంటీర్ అంతటి స్వామి, నాతి పాండు, నాతి రామకృష్ణ, డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్, కేజీకేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు భావండ్లపల్లి బాలరాజు, కాంగ్రెస్ జిల్లా నాయకులు కూనూరు సాయికుమార్, అధ్యక్షులు అంతటి మల్లేశం, కునూరు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

మొగిలిపాక పాలసంఘం చైర్మెన్‌గా భిక్షపతి

నవతెలంగాణ-వలిగొండ రూరల్



మండలంలోని మొగిలిపాకలో నల్లగొండ రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల సహకార సంఘంలో ఆదివారం నిర్వహించిన ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు చెందిన భీమనబోయిన భిక్షపతి చైర్మెన్‌గా, గుండాల రమేశ్‌ను డైరెక్టర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం సుంకిశాలలో నిర్వహించిన ఎన్నికలలో చైర్మెన్‌గా తుమ్మల సత్యనారాయణరెడ్డిని చైర్మెన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.డైరెక్టర్లుగా పోలేపల్లి భిక్షపతి, ఇంజమూరి రమేశ్‌లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ముద్దసాని కిరణ్‌రెడ్డి, పైళ్ల రాజవర్ధన్‌రెడ్డి, చెరుకు శివయ్య నర్సింహా, భిక్షపతి, విష్ణు, గోపాల్, సత్తయ్య, ఈతాపరాములు, మొగిలిపాక నర్సింహ, మెట్టు కొండల్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, స్వామి, బాలకృష్ణ, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్‌కార్డులు, పెన్షన్లు ఇవ్వాలి

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎం

కాంగ్రెస్ ఎన్నికలకు ముందు నూతన రేషన్ కార్డులు, పెన్షన్స్ ఇస్తానని ఇచ్చిన హామీ మేరకు అర్హులైనవారందరికీ నూతన రేషన్ కార్డులను, పెన్షన్స్‌ను వెంటనే ఇవ్వాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వేముల భిక్షం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.పేదలకు అందాల్సిన రేషన్, పెన్షన్‌లపై ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు ఎలాంటి స్పష్టత రాకపోవడంతో పేద ప్రజలు ఆందోళన చెందుతున్నారన్నారు.రేషన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో 60 శాతం మంది దినసరి కూలీలు ఉన్నారని తెలిపారు.అర్హులైన పేదవారికి రేషన్ కార్డు లేక పోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రాజీవ్ ఆరోగ్య శ్రీ, ఉచిత విద్యుత్ పథకాలకుఅనర్హులుగాగుర్తిస్తున్నారని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుకోలేక పోతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండాల కమిటీ సభ్యులు తుమ్మల సత్యనా రాయణరెడ్డి,ఎరుకల పాపయ్య,సీఐటీయూ సలహాదరుడు సామ శ్రీనివాస్‌రెడ్డి,అఖిలేష్ పాల్గొన్నారు.

బంజారా ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-రాజపేట

జూలై 1న రవీంద్రభారతిలో జరిగే గోర్‌బంజారా ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు రాంజీనాయక్‌చౌహన్ ఆదివారం పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఎల్‌హెచ్‌పీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు తేజావత్ బెల్లయ్యనాయక్ ఆధ్వర్యంలో జాతీయ సమ్మేళనకి గోర్‌బంజారా గోర్‌బెస్ బాయి అందరూ పార్టీల అతీతంగా యాదాద్రి భువనగిరి జిల్లా బంజారా నాయకులు ఎక్కువ సంఖ్యలో పాల్గొనాలన్నారు.

రేణికుంటపాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మెన్‌గా కోరే వీరయ్య

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండలం రేణికుంట పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షుడు, డైరెక్టర్ల ఎన్నిక ఆదివారం ఏకగ్రీవంగా జరిగింది.. అధ్యక్షునిగా కోర వీరయ్య నూతన డైరెక్టర్లుగా రాంగళ్ళ బాల్రాజ్ ,కోరే కృష్ణ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నిక చేయబడినచైర్మెన్‌ను కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బొద్దుల నాగేష్‌కుమార్, నాయకులు బూరుగు నర్సిరెడ్డి, నాగపురి భాస్కర్, కొక్కొండ సిద్దులు, కోరే మల్లయ్య, బుడిగే నరసయ్య, కుమార్‌స్వామి సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాల సెంటర్ పాలకవర్గం సభ్యులు, సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



చల్లూరు పాలసంఘం చైర్మెన్‌గా భూపాల్

నవతెలంగాణ-రాజపేట

నార్మల్ మదర్‌డెయిరీ పరిధిలో చల్లురు పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం అధ్యక్షుల ఎన్నిక ఆదివారం రోజున సంఘం భవనంలో ఆదివారం నిర్వహించగా ఉచ్చేంతల భూపాల్‌ను చైర్మెన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉచ్చేంతల. భూపాల్ చైర్మెన్‌గా మూడోసారి ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి పాటుపడ్తానన్నారు.తన ఎన్నికకు సహకరించిన సభ్యులందరికీ ధన్య వాదాలు తెలిపారు.మీసా బాలమల్లయ్య ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాల సంఘం సెక్రెటరీ గునుకుల. గోవర్ధన్‌రెడ్డి, పాల సంఘం మాజీ అధ్యక్షులు గుంటి శ్రీరాములు, ఉచ్చేం తల.రామకృష్ణ, సభ్యులు బొంత ఎల్లయ్య, ధర్మ యాద గిరిరెడ్డి, పదీర్ ఆగయ్య, బడే రాములు, ఉచ్చేంతల గణేష్ పాల్గొన్నారు.



కమ్యూనిస్టులు నిత్య విద్యార్థులుగా ఉండాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్ వెస్లీ
- సిరిపురంలో పార్టీ రాజకీయ శిక్షణా తరగతులు

నవతెలంగాణ-రామన్నపేట

కమ్యూనిస్టులు నిత్య విద్యార్థులుగా, అధ్యయనం చేస్తూ ఉండాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ అన్నారు. ఆదివారం మండలంలోని సిరిపురం గ్రామంలో మండలస్థాయి రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రజా సమస్యలపై కమ్యూనిస్టులు అధ్యయనం చేయాలన్నారు.పక్కా కార్యాచరణతో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు.వస్తున్న పరిణామాలను అవగాహన చేసుకుని రాబోయే ప్రమాదాలను అరికట్టాలన్నారు. పాలకులు అవలంబించే ప్రజావ్యతిరేక విధానాలపై నిరంతరం ఉద్యమించాలన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను అమ్మకానికి పెడుతూ ప్రజల మధ్య మతం పేరుతో వైషమ్యాలు సృష్టిస్తూ బీజేపీ మూడోసారి అధికారంలోకొచ్చిందని విమర్శించారు.రాజ్యాంగబద్ధమైన సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిని దేశ ద్రోహులుగా చిత్రీకరిస్తూ జైళ్ళలో నిర్బంధిస్తున్నారని విమర్శించారు. దేశంలో అప్రకటిత ఎమర్జెన్సి విధిస్తూ పాలన కొనసాగిస్తున్న బీజేపీ విధానంపై ప్రజలను చైతన్యం చేసి పోరాడడమే పరిష్కారమన్నారు. సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించడానికి పార్టీ ఆధ్వర్యంలో జులై 1 నుండి 15 వరకు నిర్వహించే పోరుయాత్రలో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. గ్రామాల ముఖచిత్రాన్ని పరిశీలిస్తే ఎండ్ల తరబడిగా మౌలికమార్పులు రాలేదన్నారు.అంతర్గత రోడ్లు, లింకు రోడ్లు, డ్రయినేజీ వ్యవస్థ అస్తవ్యస్థమై వర్షం వస్తే రోడ్లన్ని చెరువులను తలపిస్తున్నాయన్నారు. ప్రజాపాలన అని దరఖాస్తులు స్వీకరించి నాలుగు నెలలు గడుస్తున్నా ప్రజా సమస్యలపై ప్రభుత్వం చిత్తశద్ధి చూపడం లేదన్నారు.పాలన చేసే వారిని నిలదీయకుంటే ఎన్ని ఏండ్లైనా మన ఊర్లు ఇలాగే అఘోరిస్తాయని, కనీస మౌలిక సదుపాయాల కోసం పల్లెపల్లెనా జరిగే సీపీఐ(ఎం) పోరుయాత్రను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్‌రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్, గడ్డం వెంకటేశం, మండల కార్యదర్శివర్గ సభ్యులు బల్గూరి అంజయ్య, ఎంపీటీసీ బడుగు రమేష్, శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి, సీనియర్ నాయకులు కందులమల్లారెడ్డి, అంబటి సురేందర్‌రెడ్డి, మిర్యాల భాస్కర్, మృత్యుంజయ, రాపోలు భాస్కర్, కూనూరు వెంకటేశం, కూనూరు గణేష్, సిల్వేరు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



దేశరక్షణలో యువత ముందుండాలి

- విద్యార్థి కష్టపడితే ఏదైనా సాధించొచ్చు
- బీసీ కమిషన్ చైర్మెన్ వకుళాభరణం కృష్ణ మోహన్‌రావు

నవతెలంగాణ-బొమ్మలరామారం

విద్యార్థులు,యువత దేశ రక్షణలో ముందుండాలని,లక్ష్యాన్ని సాధించాలని, ఆశయంతో విద్యార్థి దశలో లక్ష్యంతో కష్టపడితే ఏదైనా సాధించొచ్చని బీసీ కమిషన్ చైర్మెన్ వకుళాభరణం కృష్ణ మోహన్‌రావు అన్నారు.ఆదివారం బొమ్మలరామారం మండలంలోని రంగాపూర్ గ్రామంలోని హైదరాబాద్ డిఫెన్స్ అకాడమీ కళాశాలలో నిర్వహించిన మొదటి సంవత్సరం చేరిన విద్యార్థులకు ఆహ్వాన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. యువత పట్టుదలతో ముందుకెళ్తే సాధించలేనిదంటూ ఏదీ ఉండదన్నారు.కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి కన్నవారికి, ఉన్నవారికి పేరు తేవాలని ఆక్షించారు.క్రీడలు శరీరిక దృఢత్వం ఏకాగ్రతకు పెంపొందిస్తాయని పేర్కొన్నారు. జూనియర్ ఇంటర్మీడి యట్‌తోనూ, డిఫెన్స్ ఆర్మీ కోర్సులతోనూ అదనంగా అభ్యసించడం గొప్ప అవకాశం అన్నారు.విద్యార్థి దశలోనూ క్రమశిక్షణతో పాటుగా కాలమానపట్టికను రూపొందిం చుకునే సమయపాలన లో ముందుకు సాగినప్పుడే గొప్పగా ఎదిగే అవకాశం ఉందన్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు ఆయన బహుమతులు ప్రదానం చేశారు.హైదరాబాద్ డిఫెన్స్ అకాడమీ చైర్మెన్ కోరె రాజ్‌కుమార్ కృష్ణ మోహన్‌రావును శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం, ఓయూ ప్రొఫెసర్ రాములు,ఏడియల్ ఎస్పీ నర్సింహారావు, ఎస్సై



రాఘవేందర్‌గౌడ్, హైదరాబాద్ డిఫెన్స్ అకాడమీ చైర్మెన్ డాక్టర్ కోరె రాజకుమార్,డైరెక్టర్ నవ్య శ్రీ, డిఫెన్సీ చీఫ్ మెంబర్ రామకృష్ణ,కళాశాల ప్రిన్సిపాల్ అంజయ్య, శ్రీశైలం, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరు పాల్గొన్నారు.

అనంతారంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలం అనంతారం గ్రామంలో జెడ్పీ ఫండ్ నుండి 9,50,000 అనంతారం టూ హనుమపురం కల్వర్టు రిపైర్ కొరకు , 4,45,000 రూపాయలు జెడ్పీటీసీ బీరు మల్లయ్య ఫండ్ నుండి బీరప్ప గుడి వద్ద సీసీరోడ్డు నిర్మాణపనులకు ఆదివారం జెడ్పీ చైర్మెన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సుబ్బారు బీరు మల్లయ్య, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు సామల వెంకటేష్, పీఏసీఎస్ డైరెక్టర్ ఎడ్ల సత్తిరెడ్డి, మాజీ సర్పంచ్ చిందం మల్లికార్జున్, పీఏసీఎస్ డైరెక్టర్ గుమ్మడి సురేందర్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బొట్టు మల్లేశం, మాజీ సర్పంచ్ పల్లెపాటి హరిబాబు, మహిళా అధ్యక్షురాలు కళ్లెం సుజాత, చిగురుపల్లి సోమయ్య, కుత్తాడు సురేష్, దండమైన బాలరాజు, మధిర మల్లేశం, మధిర వినోద్, గుమ్ముల మల్లేశం, పల్లెపాటి నర్సింహ, కట్కూరి నరేష్, మచ్చ వెంకటేష్, ఏఈ ప్రసాద్,యూపీఆర్డీ అనురాధ, పంచాయతీ సెక్రెటరీ నర్సింగ్‌రావు పాల్గొన్నారు.



సబ్బండ వర్గాలకు రాజ్యాంగమే రక్ష

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-రామన్నపేట

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం దేశంలోని సబండ వర్గాలకు శ్రీరామరక్ష అని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ఆదివారం మండలంలోని బోగారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని స్థానిక నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.బీఆర్.అంబేద్కర్ రాజ్యాంగంలో చిన్న రాష్ట్రాల ఏర్పాటు గురించి రాయడం మూలంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు.బడుగు, బలహీన, దళిత, పీడిత వర్గాల అందరికీ రాజ్యాంగం న్యాయం చేసిందన్నారు.అంబేద్కర్ విద్యను, జ్ఞానాన్ని నమ్ముకున్నారని జ్ఞానమనే జ్యోతిని మనందరం నిరంతరం వెలిగించాలని, అది ఎంతోమందిని జ్ఞానవంతులను చేస్తుందని సూచించారు. గ్రామంలోని నిజమైన నిరుపేదలందరికీ ఇండ్లు ఇస్తామని ఆయన సందర్భంగా హామీ ఇచ్చారు. నేనే ప్రతి వీధికి ప్రతి ఇంటికి అధికారులతో కలిసి వస్తానని తెలిపారు. ఒక మంచి పని అయినా అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పూసబాలమణి బాలనర్సింహ, ఎంపీటీసీ గోగు పద్మ సత్తయ్య, విగ్రహ కమిటీ అధ్యక్షుడు మేడి రవీందర్, అంబేద్కర్ సొసైటీ సంఘం అధ్యక్షుడు మేడి కృష్ణ, విగ్రహ కమిటీ అధ్యక్షులు మేడి ఆంజనేయులు, ప్రధానకార్యదర్శి మేడి స్వామి, కోశాధికారి చింతల మల్లేష్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు గాదె శోభారాణి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కూనూరు సాయికుమార్ గౌడ్, మాజీ సర్పంచ్ గంపల రామచంద్రారెడ్డి, కూనూరు గోపాల్, గోషిక వెంకటేశ్వర్లు, మేడి రామలింగం, మేడి నరసింహ, జెల్ల వెంకటేష్, మధ్యపురి ఐలయ్య, బొడ్డుపల్లి లింగయ్య, గోదాసు పృథ్వీ రాజ్, గోగు హరి ప్రసాద్, ఎండి అక్రమ్, గోగు హరిప్రసాద్, కొమ్ము శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



డాక్టరేట్ పొందిన శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపిన పలువురు నాయకులు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలం తాజ్‌పూర్ గ్రామానికి చెందిన ర్యాకల శ్రీనివాస్ డాక్టరేట్ పొందిన సందర్భంగా ఆదివారం వారి నివాసం వద్ద పిర్జాదిగూడ కార్పోరేటర్ కవిడే పోచయ్య, కేవైసీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గొరిగినర్సింహ, కేవైసీఎస్ వివిధ జిల్లాల అధ్యక్షులు రాష్ట్ర కార్యదర్శులు శ్రీ వైష్ణవి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మల్లేష్, కౌడి రమేష్ కౌడె ప్రభాకర్,పాండు అనాజీపురం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బత్కా అశోక్, పూలమాలలు, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఇంకా మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలొ బీఆర్ఎస్ నాయకులు సికివేరు మధు, రాచమల్ల సందీప్, మాకోల్ శివ, నక్క కిరణ్, శ్రీరాంశరత్, గోపే రంజిత్ పండుగ సందీప్,పుల్లని కొండల్, బిట్కూరి భిక్షపతి,ఎస్‌కె.అమర్యాత్ పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ మోత్కూర్

మోత్కూరు మున్సిపాలిటీలోని బుజిలాపురంలో నిరుపేద కుటుంబానికి చెందిన వికలాంగుడైన వేముల శ్రీను అనారోగ్యంతో మృతి చెందడంతో ఆదివారం ఇదే గ్రామానికి చెందిన సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా ఈసీ సభ్యులు, మోత్కూరు మున్సిపాలిటీ బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ కోక భిక్షం ఆదివారం శ్రీను మృతదేహాన్ని సందర్శించి పూలమాలలేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5000 ఆర్థికసాయం అందజేశారు.గ్రామంలో నిరుపేదలు ఎవరు మరణించినా సహృదయంతో స్పందించే కోకభిక్షం మానవత్వాన్ని పలువురు గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆకుల పెద్దరవి, వంగాల అంజయ్య, భూపతి బుచ్చిరాములు, భూపతి నర్సయ్య, కన్య వాసు, ఆకుల చిన్నరవి, మృతుని కుటుంబసభ్యులు వేములసోమయ్య, వేములవెంకన్న తదితరులు పాల్గొన్నారు.

బీర్లకు మంత్రి పదవి ఇవ్వాలని ఆర్యవైశ్యుల ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-రాజపేట

ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని ఆదివారం ఆలేరు నియోజకవర్గ ఆర్యవైశ్యులు పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కరోనా సమయంలో, ఇతర సందర్భాలలో 10 సంవత్సరాలపాటు సొంత డబ్బులతో సేవా కార్యక్రమాలు నిర్వహించి కోట్ల రూపాయలను పేదలకు అందజేసిన మానవతావాదిగా బీర్ల ఐలయ్య ప్రత్యేక గుర్తింపు పొందారన్నారు.బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇచ్చి ఆలేరు అభివృద్ధి కోసం సహకరించేలా ప్రభుత్వం కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ ఆర్యవైశ్య సంఘం కాంగ్రెస్ సీనియర్ నాయకులు నువ్వుల రమేష్, పులివెందుల శివ నాగేందర్, కోకల రవి, చందా సాయిబాబా పాల్గొన్నారు.

రఘునాథపురం పాలచైర్మెన్‌కు సన్మానం

నవతెలంగాణ-రాజపేట



రాజపేట మండలం రఘునాథపురం పాల సెంటర్ నూతన చైర్మెన్‌గా ఎన్నికైన వడ్లకొండ రమేశ్‌ను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదివారం శాలువాలతో సత్కరించి అభినందించారు. కొత్తగా ఎన్నికైన పాల సెంటర్ డైరెక్టర్లకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలేరు ఎంపీపీ గంధమల్ల అశోక్,ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్యగౌడ్,మాజీసర్పంచ్ గడిపల్లి శ్రవణ్‌కుమార్, మండలఅధ్యక్షుడు నెమిలమహేందర్‌గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు బింగి రమేష్,బళ్లాయదేశ్ యూత్ మండల అధ్యక్షుడు ఇంజ నరేష్,ఓబీసీ మండల అధ్యక్షుడు బొంతసుధాకర్, నెమిలకేదరిగౌడ్, కలకుంట్లసంపత్, పాండవులబస్వరాజు,రాసమల్ల శ్రీశైలం, చేర్యాలనాగయ్య, బీదనినరేందర్,గోలి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని ప్రదర్శన

నవతెలంగాణ-ఆలేరుటౌన్



రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు కాంగ్రెస్ అధిష్టానం మంత్రి పదవి ఇవ్వాలని కోరుతూ ఆలేరు మండల కేంద్రంలో ఆదివారం బస్టాండ్ తోపుడు పండ్ల బండ్ల యూనియన్ సభ్యులు బ్యానర్ చేత బూని ప్రదర్శన చేపట్టారు. బీసీ అయిన బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాల్సిందిగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎంఎ ఎజాస్, పండ్లబండ్ల యూనియన్ సభ్యులు యాట రాము, బరిగె శ్రీనివాస్ , కటకం రవి, బొద్దులశ్రీను, యాట రమేష్,గాజ భిక్షపతి, లింగాల భూలక్ష్మి, ఎండి.ఖాజా, ఆరె మల్లమ్మ గోపాలకృష్ణ, యాదగిరి,కాసుల భాస్కర్, ఆరే.సందీప్,ఆకుల ఎల్లయ్య కటకం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం విడుదల

నవతెలంగాణ-రాజపేట

భారత కార్మిక సంఘాల సమైక్య జిల్లా సహాయ కార్యదర్శి భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు అర్జున్ సంతాప సభ దూదివెంకటాపురం గ్రామంలో సోమవారం నిర్వహిస్తున్నట్లు ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు గడ్డం నాగరాజ్ తెలిపారు.ఆదివారం సభ జయప్రదం కోసం కరపత్రం విడుదల చేసి మాట్లాడారు.సంతాపసభకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్ ,సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మామిడాల భిక్షపతి హాజరవుతారన్నారు.

మృతురాలి కుటుంబానికి సాయం

నవతెలంగాణ-రాజాపేట



రాజాపేట మండలం కొండ్రెడ్డి చెరువు గ్రామంలో కర్రె మహేందర్ భార్య సిద్దమ్మ కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించగా ఆదివారం కొండ్రెడ్డి చెరువు తాజా మాజీ సర్పంచ్ ఉప్పరి లావణ్య నరేష్ ఆ కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో కర్రె నర్సింహులు, కర్రె శేఖర్, సంతోష్, తోకల రవి, ఎలుమ లక్ష్మీనారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

తాళ్ల వెల్లంల పాల సంఘం చైర్మెన్‌గా బత్తుల వెంకటేశం

నవతెలంగాణ-చిట్యాలటౌన్



మండలంలోని తాళ్లవెల్లెంల గ్రామంలోని పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘం డైరెక్టర్ల, చైర్మెన్ ఎన్నికను ఆదివారం నిర్వహించారు. తాళ్లవెల్లెంల గ్రామ పాల ఉత్పత్తిదారుల సంఘం నూతన చైర్మెన్‌గా బత్తుల వెంకటేశం, నూతన డైరెక్టర్లుగా తన్నీరు చంద్రమౌళి, నల్లబెల్లి హరికుమార్ లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ మాజీ సర్పంచ్ జనగాం రవీంధర్ గౌడ్, డైరెక్టర్లు పజ్జూరు అజయ్ కుమార్ రెడ్డి, చెర్కుపల్లి వెంకటయ్య, మాలిగ నర్సింహ్మ, దోసపాటి యాదయ్య, బత్తుల శ్రీను, గుణగంటి లక్ష్మయ్య, నకిరేకంటి ఆంజయ్య. నాయకులు గోపగోని వెంకన్న, పామనగుళ్ల బుచ్చిరాములు పాల్గొన్నారు.

రైతు భరోసాను వెంటనే రైతు ఖాతాల్లో జమ చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ-హాలియా



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం ప్రభుత్వం రైతుల ఖాతాల్లో రైతు భరోసాని వెంటనే జమ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయంలో నాగార్జునసాగర్ పార్టీ నియోజకవర్గ స్థాయి మండల కార్యదర్శిల జిల్లా కమిటీల సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు రైతు భరోసాను ఎకరాకు 5వేల నుండి 7500 వరకు పెంచుతామని ,అధికారంలోకి రాగానే జమ చేస్తామని చెప్పిందన్నారు. అందుకోసం రైతు భరోసా పై విధివిధానాలు ప్రకటించి వెంటనే రైతు ఖాతాలో జమ చేయాలని కోరారు. వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడంతో విత్తనాలు ఎరువులు కూలీలు,దుక్కి దున్నడానికి ఇతర వ్యవసాయ పనులకు రైతులకు డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నారని ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమై రోజులు గడుస్తున్నా విత్తనాలు, ఎరువులు సకాలంలో అందడం లేదన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీని వెంటనే చేసి కొత్తగా రుణాలు ఇవ్వాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజాసంపదైన బొగ్గు గనులను వేలం వేయడం దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెట్టడమేనన్నారు. వెంటనే బొగ్గు గనుల వేలాన్ని ఆపాలని లేకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బీజేపీ సర్కార్ రైతులకు కనీస మద్దతు ధర చట్టాన్ని చేయాలని డిమాండ్ చేశారు. వర్షాలు కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు రాకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కున్‌రెడ్డి నాగిరెడ్డి, సిహెచ్. లక్ష్మీనారాయణలు మాట్లాడుతూ పార్టీని ప్రజా సమస్యల పై ఉద్యమాలకు సన్నద్ధం చేయడానికి ఈ నెల 8న మండల కేంద్రంలో నియోజకవర్గ స్థాయి పార్టీ సభ్యుల రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యల విస్మరిస్తే రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, అవుత సైదయ్య, మండల కార్యదర్శులు దుబ్బ రామచంద్రయ్య, దైద శ్రీను మండల నాయకులు కత్తి శ్రీనివాస్ రెడ్డి, వేములకొండ పుల్లయ్య, జె రవి నాయక్, పి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి 15 వరకు పల్లెపల్లెనా సీపీఐ(ఎం) పోరుబాట

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరు మల్లేశం

నవతెలంగాణ-మోటకొండూర్



గ్రామాలు పట్టణంలో నెలకొన్న ప్రజా సమస్యలను వెలికి తీసి పరిష్కారం కోసం సీపీఐ(ఎం) జిల్లా కమిటీ పిలుపుమేరకు జూలై 1 నుంచి 15 వరకు జరుగుతున్న సీపీఐ(ఎం) పోరుబాట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం మోటకొండూరు సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శి బొలగాని జయరాములు అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా మల్లేశం మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పార్టీ ఆధ్వర్యంలో నాయకత్వం పరిశీలించి ఆ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ అధికారుల దృష్టికి వినతిపత్రాలు, ధర్నాల ద్వారా తీసుకెళ్తామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజలు భాగస్వామ్యం కావాలని పోరుబాటను జయప్రదం చేయాలని కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు భోగ రమేష్, చిన్నబత్తిని రోమన్, బందెల పోచయ్య, పార్టీ నూతన కాండిడేట్ సభ్యులుగా ఎన్నికైన వద్దెబోయిన మహేందర్, చెరుకు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పోరాటాల రథసారథి సీపీఐ(ఎం)

- పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు
- సీపీఐ(ఎం)లో పలువురి చేరిక

నవతెలంగాణ-మోతె



ప్రజా పోరాటాల రథసారథి సీపీఐ(ఎం) అని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు. ఆదివారం మండల కేంద్రానికి చెందిన ఎల్లబోయిన రామ్మోహన్ మొగిలి ఉపేందర్ వివిధ పార్టీలకు రాజీనామా చేసి పార్టీ ప్రజాసంఘాల్లో చేరారు. వారిని పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో నిర్వహిస్తున్న ప్రజా పోరాటాలకు ఆకర్షితులై సిపిఎంలో చేరడం శుభసూచకం అన్నారు పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి ఎన్ని కష్టాలు వచ్చినా ఆదుకుంటామని హామీ ఇచ్చారు పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు ప్రజా సమస్యలను పరిష్కారం ఇస్తా అన్నారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ముల్కూరు గోపాల్ రెడ్డి మండల కమిటీ సభ్యులు కే సత్యనారాయణ జి ఎస్ కే పోతయ్య నాగం మల్లయ్య బానోతు లచ్చిరాం చర్లపల్లి మల్లయ్య మూతి గ్రామ కార్యదర్శి దోసపాటి శ్రీను వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు జంపాల స్వరాజ్యం మహిళా సంఘం నాయకురాలు ఎడమ పద్మ పాల్గొన్నారు.

'పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరీ బాధ్యత'

నవతెలంగాణ-సూర్యాపేట

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని కెనరా బ్యాంక్ ఆఫీసర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కళ్యాణ్, కార్యదర్శి సట్టు రామకృష్ణలు అన్నారు. ఆదివారం స్థానిక జనగామ క్రాస్ రోడ్డులో రోడ్లకు ఇరువైపులా పండ్లు, నీడ మొక్కల సీడ్ బాల్స్‌ను వదిలారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు మొక్కల పెంపకం తప్పనిసరి అన్నారు. పెట్టిన మొక్కలను సంరక్షించేందుకు కృషి చేస్తామన్నారు.కెనరా బ్యాంక్ ఆఫీసర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రవి కుమార్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ లింగారెడ్డిల ఆదేశాల మేరకు డీజీఎస్ రవి, ఆర్ఎస్ విక్రమ్ రాజ్‌ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిఎం ఫణీంద్ర కుమార్, సీఎం సర్వాణన్, ఎస్ఎం వెంకట రమణ, మేనేజర్ నిరంజన్, వెంగల్ రావ్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యం పూర్తిగా శిథిలం



- ప్రభుత్వభవనాలు కాపాడుకోవడంలో అధికారులు విఫలం
- కొద్ది మొత్తంతో యథాస్థితికి వచ్చే భవనాలు శిథిలావస్థకు
- అధికారుల పర్యవేక్షణ లోపం.. ప్రభుత్వ భవనాలకు శాపంగా మారింది.


నవతెలంగాణ-రామన్నపేట

ఒకప్పుడు ఎంతో వెలుగు వెలిగిన చారిత్రాత్మకమైన పట్టణం రామన్నపేట. సుమారుగా 250 గ్రాముల పరిధి వరకు విస్తరించి ఉండేది. 55 సంవత్సరాలు శాసనసభ నియోజకవర్గ కేంద్రంగా ఉన్న సందర్భంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల అనేక రకాలైన 38 ప్రభుత్వ కార్యాలయాలు సుమారు 80 శాతం సొంత భవనాలు కలిగి ఉన్నాయి.మూడు కార్యాలయాలు ఇతర ప్రాంతాలకు వెళ్లిపోగా ఒక కార్యాలయం విస్తరణలో భాగంగా తిరిగి వచ్చింది.2026 సంవత్సరంలో ఏర్పాటు కానున్న శాసనసభ పునర్ విభజనలో తిరిగి శాసనసభ కేంద్రంగా ఏర్పాటు కావడానికి సర్వశక్తులను సమకూర్చుకుంటుంది. అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు దీక్షతో ఎదురుచూస్తున్నారు. 50 ఏండ్ల కింద నిర్వహించిన కార్యాలయాల భవనాలు ఇంకా మనుగడలో ఉండగా 20- 30 సంవత్సరాల కింద నిర్మించిన కొన్ని భవనాలు అప్పుడే మరమ్మతుకు చేరుకున్నాయి.కొద్ది మొత్తం నిధులు వెచ్చించి మరమ్మతులు చేస్తే యథాస్థితికి తీసుకురావచ్చు కానీ ఆ దిశగా కృషి చేయకుండా ఆ భవనాల పెచ్చులు ఉడుతున్నాయని, ప్రమాదకరంగా ఉన్నాయని గోరంతను కొండంతగా చూపుతూ భవనాలను ఖాళీ చేసి ప్రయివేట్ భవనాలలో లక్షలాది రూపాయలు వెచ్చించి అద్దెకు ఉండడం అనేక అనుమానాలకు తావిస్తోంది. వదిలేసిన ఆ భవనాలు ప్రస్తుతం పిచ్చి మొక్కలతోపాటు పెద్దపెద్ద చెట్లు మొ మరింత శిథిలావస్థలకు చేరాయని చెప్పడంలో సందేహమే లేదు. బాలికల వసతి గృహం, డిప్యూటీ పంచాయతీరాజ్ కార్యాలయం, మండల ప్రజాపరిషత్ పాత భవనం, వెనకబడిన తరగతుల బాలుర వసతి గృహం, గ్రామపంచాయతీ అధికారుల రెసిడెన్స్‌గృహాలు, కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని తరగతి గదులు, మైనార్టీ కాలనీలో నిర్మించి ప్రారంభానికి నోచుకోకుండానే శిథిలావస్థకు చేరుకుంటున్న పాఠశాల భవనం, రెండు లక్షల పైచిలుకు ప్రభుత్వంతో ఆధునికీకరించి వాడుకోకుండా వదిలేయడంతో శిథిలావస్థకు చేరుకుంటున్న పంచాయతీరాజ్ వసతి గృహం (డాగ్ బంగ్లా), పోలీస్ క్వార్టర్స్, విద్యుత్ కార్యాలయంలోని అధికారుల నివాస గృహాలు, ఇలా అనేక భవనాలు అధికారుల పర్యవేక్షణ లోపంతో శిథిలావస్థకు చేరాయని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. రోడ్లు, భవనాల శాఖ ఉన్నప్పటికీ అది రోడ్డు తప్ప భవనాల పర్యవేక్షణ చూడదని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాల భవనాలపై చెత్తాచెదారం చేరి వర్షాలు వచ్చిన సందర్భంలో వర్షపు నీరు పోయి మార్గం లేక రోజుల తరబడి నిలిచి ఉండడంతో భవనాల పైకప్పులు నీరు కారుతూ శిథిలావస్థలకు చేరుతున్నాయని, కనీసం ఆ భవనాల అధికారులు సైతం పట్టించుకోకపోవడం మూలంగానే అవి శిథిలావస్థకు చేరుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఒక సమగ్రమైన కార్యాచరణ రూపొందించి, ప్రభుత్వ భవనాల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, సమయానుకూలంగా మరమ్మతులకు నిధులు విడుదల చేయాలని, ప్రజాధనంతో నిర్మించిన ప్రభుత్వ భవనాల ను పరిరక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రభుత్వ భవనాల పరిరక్షణకు అధికారులు చొరవ తీసుకోవాలి.
బొడ్డుపల్లి వెంకటేశం, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి

మండల కేంద్రంలో కొన్ని భవనాలు ప్రభుత్వ అధికారులు చొరవ తీసుకుని మరమ్మతులు చేయిస్తే కొంతకాలం వినియోగంలో ఉంటాయి.కానీ వాటిపై పర్యవేక్షణ పూర్తిగా కొరవడింది.దీనిమూలంగా ఉన్న భవనాలు వినియోగించకుండా అనేక కార్యాలయాలు అద్దెభవనాల్లో కొనసాగుతున్నాయి.వీటికి ప్రభుత్వం ప్రత్యేకకమిటీ వేసి పరిరక్షించాలి.

ఎప్పటికప్పుడు మరమ్మతులు చేపట్టాలి
బీఆర్ఎస్ సీనియర్ నాయకులు- సాల్వేరు అశోక్



ప్రభుత్వ కార్యాలయాల భవనాలపై అధికారుల నిరంతర పర్యవేక్షణ ఉండాలి. చిన్నచిన్న మరమ్మతులు ఉన్నట్టయితే ఎప్పటికప్పుడు ప్రభుత్వం నిధులు విడుదల చేసి మరమ్మతులు చేపట్టాలి.ఆ శాఖల అధికారులు వారంలో ఒకరోజు భవనాలను, కార్యాలయాల ఆవరణలో సమగ్రంగా పరిశీలించాలి.ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయడం ద్వారా ఆ భవనాల కాలపరిమితి పెరిగి మరికొన్నేండ్లు మనుగడలో ఉంటాయి.తద్వారా ప్రభుత్వ ఖజానాకు భారం కాకుండా ఉంటుంది.ఆ నిధులు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగించొచ్చు.



గవర్నర్‌ను కలిసిన రాష్ట్ర మాజీ సర్పంచుల ఫోరం

నవతెలంగాణ-రాజపేట

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణన్‌ను ఆదివారం రాజ్ భవన్‌లో రాష్ట్ర సర్పంచుల సంఘం తరపున కలిసి గ్రామ పంచాయతీల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని వినతిపత్రం అందజేశారు.సానుకూలంగా స్పందించిన ఆయన సర్పంచుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని ప్రభుత్వానికి నివేదిస్తానని తెలిపారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూర్ మున్సిప లీకేం ద్రంలోని సుందరయ్యకాలనీకి చెందిన పంగ వెంకటయ్య పూలబండి నిర్వహిస్తూ జీవనం సాగిస్తుండగా,అనారోగ్యంతో ఇటీవల మృతిచెందగా మన మోత్కూర్ వాట్సప్ గ్రూప్ దాతలు అందించిన రూ.26 వేల చెక్కును ఆదివారం మృతుని భార్య మంగమ్మకు, వాట్సప్ గ్రూప్ సభ్యులు స్వయంగా అందజేశారు. గ్రూప్ ఆధ్వర్యంలో ఎన్నో కుటుంబాలకు ఆర్థిక సహాయాలు అందించి,ఆపదలో ఆదుకోవడం పట్ల పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రూప్ సభ్యులు దబ్బేటి సోంబాబు, కారుపోతుల వెంకన్న,కోమటి మచ్చగిరి,పిట్టల బాలయ్య,బండారు ప్రసాద్,కౌన్సిలర్ కూరేళ్లకుమార్,అవిశెట్టి స్వామి,ప్రకాష్‌రెడ్డి, బొల్లెపల్లి శ్రావణ్,నల్ల మధు,నిమ్మల శ్రీనివాస్,కొంతం నరేందర్‌రెడ్డి,ఎండి.సమీర్, దండ్లకల్యాణ్, గొలుసుల దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

3న మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 3న మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఉమేష్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశానికి అధికారులు పూర్తి సమాచారంతో సకాలంలో హాజరు కవాలని ఆయన సూచించారు.

సరస్వతి పుత్రుడు ఆపన్న హస్తం కోసం ఎదురు చూపు

.నవతెలంగాణ-మిర్యాలగూడ



మండలం లోని యాదగిరి పల్లి గ్రామానికి చెందిన కుంచం. శివ 2024 జె ఈ ఈ అడ్వాన్స్ జనరల్ విభాగంలో ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరీలో 211ర్యాంకు, రిజర్వు కేటగిరీ విభాగంలో 24 ర్యాంక్ సాధించాడు. కానీ శివకి సరస్వతి కటాక్షం అయితే వుంది కానీ లక్ష్మి కటాక్షం లేదు.శివ తల్లి చిన్న తనం లో చనిపోగా, తండ్రి 4 ఏండ్ల క్రితం విధి నిర్వహణలో చనిపోయాడు. శివ పరిస్థితి ని చూసి మానవతా దృక్పథం తో కొంత మంది దయా హృదయులు, దాతల సహకారంతో 9,10, ఇంటర్మీడియట్ విద్యను పూర్తి చేసి. జెఈఈ అడ్వాన్స్‌లో ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరీలో 211 రిజర్వు కేటగిరీ లో 24 ర్యాంక్ సాధించి, కంప్యూటర్ సైన్స్ విభాగంలో ఐఐటి బొంబాయ్లో సీట్ పొందాడు. కానీ తన ఖర్చుల నిమిత్తం కూడా శివ దగ్గర డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నాడు. ఎవరైనా దాతలు పెద్ద మనసు చేసుకొని, శివ కి చేయూత ని అందిస్తే తను చదువులో ఇంకా రాణిస్తానని చెప్పు తున్నాడు. సరస్వతి పుత్రుడి కి మీ వంతు సహాయం అందించి అతని భవిష్యత్తు కి తోడ్పాటు అందిచగలరని వేడుకుంటున్నారు. సహాయం చేయదల్చిన వారు ఈ క్రింది అకౌంట్ కి కానీ కింది ఫోన్ పే నెంబర్ కి కానీ మీకు తోచినంత సహాయం పంపగలరు.

పేరు : కుంచెం శివ
అకౌంట్ నెంబర్ : 49628100018208
ఐఎఫ్‌ఎస్సి కోడ్ : బిఎఆర్ఓఎమ్ఐఆర్ఏఎల్.
బ్యాంకు పేరు : బ్యాంకు ఆఫ్ బరోడా
ఫోన్ పే 9182871768.

గ్రామాల్లో పారిశుధ్యం అస్తవ్యస్తం

నవతెలంగాణ-నిడమనూరు

మండలంలోని అన్ని గ్రామాల్లో పారిశుధ్య పనులు ఎక్కడికి అక్కడ పేరుకుపోయి అస్తవ్యస్తంగా తయారయ్యాయని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను మండల కార్యదర్శి కందుకూరి కోటేశ్ ఆరోపించారు. ఆదివారం ఆయా గ్రామాలలో వారు పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకొని వారు ఈ సందర్భంగా నిడమానూరులో మాట్లాడారు. గ్రామపంచాయతీ పాలకవర్గాల పరిపాలన పూర్తయి ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుందని, అధికారులు శాఖా పరమైన విధుల వల్ల గ్రామాలలో సమస్యలపై కేంద్రీకరించలేకపోతున్నారని వారన్నారు. గ్రామాలలో సమస్యలు ఎక్కడికక్కడ పేరుకుపోతున్నాయని పారిశుధ్య పనులు, వీధి దీపాలు మంచినీటి సమస్యలతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అనేక గ్రామాలలో మంచింటి కొరత తీవ్రంగా ఉందని, వీధిదీపాలు రావట్లేదని చెత్త పేరుకుపోయి మురికి కాలువలు కంపు కొడుతున్న పట్టించుకున్న వారే లేరని సమస్యలపై ప్రజలు అధికారులకు ఫోన్లు చేస్తే స్పందించడం లేదని వారు తెలిపారు. అధికారులు తమను అడిగేవారే లేరన్నట్లు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని, గ్రామాలకు వస్తున్నరో లేదో తెలియట్లేదని వారన్నారు. గ్రామాలలో తీవ్రంగా ఉన్న మంచి నీటి సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, వర్షాకాలం ప్రారంభమైతున్న సందర్భంగా రోడ్ల వెంట చెత్తాచెదారం లేకుండా చూడాలని మురికి కాలువలు శుభ్రం చేయించి పారిశుధ్యపనులపై దృష్టి సారించి సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించి ముందు జాగ్రత్తగా అప్రమత్తత వహించాలని వారి సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటి సభ్యులు కుంచం శేఖర్ వింజమూరి శివ వెంకన్న తదితరులు పాల్గొన్నారు

రైతుల అభిప్రాయాలు ప్రభుత్వానికి నివేదిస్తాం

నవతెలంగాణ-కేతపల్లి



రైతుబంధు అమలుపై ప్రభుత్వ మేరకు సేకరించిన రైతులు, గ్రామ పెద్దలు అభిప్రాయాలను ప్రభుత్వానికి నివేదిస్తామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పి శ్రవణ్ కుమార్ అన్నారు. కేతేపల్లి రైతు వేదికలో స్థానిక పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు భరోసా పై రైతులు, రైతు ప్రతినిధుల అభిప్రార సేకరణ పై ఆది వారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ రైతు భరోసా పై విధివిధానాలను ప్రభుత్వం రూపొందించే విధంగా పీఏసీఎస్ ఆధ్వర్యంలో సేకరిస్తున్న సమాచారాన్ని ఈనెల4తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తామని చెప్పారు. స్థానిక పీఏసీఎస్ చైర్మెన్, డీసీఎంఎస్ చైర్మెన్ బోల వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో, ఎంపీపీ పెరుమాల శేఖర్ మండల వ్యవసాయ అధికారి బి .పురుషోత్తం సీఈవో నరసయ్య సహకార సంఘం పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఆలేరులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆలేరు మండలంలోని పలు గ్రామాలలో ఆదివారం జెడ్పీ ఫ్లోర్‌లీడర్ డాక్టర్ కుడుదుల నగేష్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.కొలనుపాక గ్రామంలో జిల్లా పరిషత్ చైర్మెన్ ఎలిమినేట్ సందీప్‌రెడ్డితో కలిసి మొత్తం రూ.14 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. గోలనుకొండ అదనపు గది నిర్మాణం కొరకు రూ.5 లక్షలు, మూడు కల్వర్టులకు రూ.6 లక్షలు, మంతపురి గ్రామంలో కల్వర్టుకు రూ.4.5లక్షలు, రెండు లక్షలు, శర్బనాపురం గ్రామంలో అండర్‌గ్రౌండ్ డ్రయినేజీ నిర్మాణపనులకు రూ.1.73 లక్షలు, మదనపల్లి గ్రామంలో కల్వర్టు పనులకు రూ.2 లక్షలు, కొల్లూరు గ్రామంలో ఫ్రెండ్స్ క్లబ్‌కు రూ.2లక్షలు, కల్వర్టుకు రూ. 2 లక్షలు, కొలనుపాక గ్రామంలో కల్వర్టుకు రూ.6 లక్షలు,లైబ్రరీ బిల్డింగుకు రూ.4.5 లక్షలు, మరో రెండు కల్వర్టులకు రూ.4 లక్షలు, రగావపురం గ్రామంలో గ్రౌండ్ డ్రయినేజీకి రూ.2 లక్షలు, కల్వర్టుకు రూ.2.2 లక్షలు మొత్తం 45 లక్షలా 95 వేల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల మాజీ సర్పంచులు లావణ్య, శ్రీశైలం, బక్కా రాంప్రసాద్, గంగుల శ్రీనివాస్, నార్మల్ డైరెక్టర్ సోమిరెడ్డి, మామిడాల అంజయ్య, మొరిగాడి రమేష్, పరదే సంతోష్ పాల్గొన్నారు.

అనధికారిక రేషనలైజేషన్ ప్రక్రియను ఆపాలి

- ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో నిరసన

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

రాత్రికి రాత్రి ఎస్జీటీ పోస్టులను తగ్గిస్తూ జిల్లాలో చేసినటువంటి రేషనలైజేషన్ కార్యక్రమాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ టీపీఆర్‌టీయూ, తపస్, టీయూటీఎఫ్, బీసీటీయూ, టీఆర్‌టీఎఫ్ తదితర సంఘాల ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కేంద్రంలోని డీఈవో కార్యాలయం ఎదుట ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీపీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి భిక్షం గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వానికి తెలియకుండా ప్రక్రియను వెంటనే ఆపాలని, అదేవిధంగా ఎస్జీటీలకు ఇచ్చినటువంటి వెబ్ ఆప్షన్ టైమింగ్స్‌ను కూడా పొడిగించాలని,ఆ మేరకు ప్రభుత్వం వెంటనే కల్పించుకొని ఎస్జీటీలకు న్యాయం చేయాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ, టీపీయూఎస్ జిల్లా అధ్యక్షులు ఇరుగు శ్రీరాం, టీయూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు వంగూరు నారాయణ యాదవ్, బీసీటీయూ జిల్లా అధ్యక్షులు కొన్ని శంకర్ గౌడ్, టీపీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు భాస్కర్ గౌడ్, టీఆర్‌టీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిబాబా యాదవ్, పీఈటీయూ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



అనధికారికంగా అధికారుల స్థాయిలో నిర్వహిస్తున్న రేషనలైజేషన్

మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి

- ఆలేరు జెడ్పీటీసి డాక్టర్ కుడుదల నాగేష్

నవతెలంగాణ-ఆలేరుటౌను



ఆలేరు మండల పరిధిలో మౌలిక వసతుల కొరకు నిరంతరం తన వంతుగా కృషి చేసినట్లు, ఆలేరు జడ్పీటిసి సభ్యులు, జిల్లా జెడ్పీ ఫ్లోర్ లీడర్, మాజీ శాసనసభ్యులు డాక్టర్ కుడుదల నాగేష్ అన్నారు. ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆలేరు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించేందుకు గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో ప్రణాళిక బద్ధంగా పనిచేసినట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఆయాంలో మరింత అభివృద్ధి పనులు జరుగుతాయని భావిస్తున్నట్లు చెప్పారు. ఆలేరును నాలెడ్జి సొసైటీగా చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నాను అన్నారు. ఆలేర్ రెవిన్యూ డివిజన్ ఏర్పాటు, గంధమల్ల రిజర్వాయర్ ద్వారా ఆలేరు మండలానికి సాగు, త్రాగునీరు అందేలా చూస్తానన్నారు. జెడ్పీ ఫ్లోర్ లీడర్‌గా జిల్లాలోని అన్ని మండలాలలో, ఎం సి హెచ్ ఆసుపత్రి కోసం కొట్లాడానని, సాధించలేకపోయాను ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ప్రజల పక్షాన ఎల్లవేళలా తను పనిచేస్తానని పేర్కొన్నారు. అదేవిధంగా ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో ఉండాల్సిన ప్రభుత్వ కార్యాలయాలు ఇతర చోటకు తరలించకుండా నిరంతరం ప్రజల తరపున పనిచేస్తానని తెలియజేశారు. ఈ సమావేశంలో గంగుల శ్రీనివాస్, బక్క రాం ప్రసాద్, మామిడాల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు జిల్లాలో మంత్రి కోమటిరెడ్డి పర్యటన

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సోమవారం నల్లగొండ జిల్లాలో పర్యటించనున్నారు. మంత్రి ఉదయం 8 గంటలకు హైదరాబాద్ నుండి బయలుదేరి 10 గంటలకు జిల్లా కేంద్రానికి చేరుకుంటారు. హైదరాబాద్ రోడ్డులోని బీట్ మార్కెట్లో సమీపంలో 33/11 కెవి సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేస్తారు. 11 గంటలకు డిసిసిబి బ్యాంకులో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్న 12 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జనరల్ బాడీ సమావేశంలో పాల్గొంటారు. 3.10 గంటలకు గంధవారి గూడెంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాలను సందర్శిస్తారు. 4.30 గంటలకు తిరిగి హైదరాబాద్ బయలుదేరి వెళతారు.

రైతు భరోసా సాగు చేస్తున్న రైతులందరికీ ఇవ్వండి

నవతెలంగాణ-నకిరేకల్



భూమి సాగు చేస్తున్న రైతులందరితో పాటు పది ఎకరాలు వరకు భూమి ఉన్న రైతులకు రైతు భరోసా ఇవ్వాలని రైతులు అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఆదివారం పిఏసిఎస్ తాటికల్ కార్యాలయంలో ఆ సంఘం సర్వసభ్య సమావేశం అధ్యక్షుడు నాగులంచ వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు రైతులందరూ 10 ఎకరాల భూమి ఉన్న రైతులకు రైతు భరోసా ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో కో-ఆపరేటివ్ డిప్యూటీ రిజిస్టర్ గోలి శ్రీనివాస్, అసిస్టెంట్ రిజిస్టర్ మహమూద్ అలీ, ఏఈఓ నాగరాజు, సీఈవో జగన్మోహన్ రెడ్డి, డైరెక్టర్ సామ సత్తి రెడ్డి, మేడే లింగయ్య, నూకల యశోద, రైతులు బుచ్చి రాములు, కొండ సైదులు, తండు సైదులు, బొప్పని కిష్టాపర్ పాల్గొన్నారు.

197

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట యాదాద్రిభువనగిరి

సోమవారం | జులై 01, 2024 | www.navatelangana.com

నేడు మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండల సర్వసభ్య సమావేశం సోమవారం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు, ఆలేరు ఎంపీడీవో సత్యఆంజనేయ ప్రసాద్ ఆదివారం విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా ప్రతినిధులు అధికారులు సకాలంలో హాజరుకావాలని సూచించారు. శాఖల పనితీరు, అభివృద్ధి అంశాలకు గురించి చర్చిస్తామన్నారు. ఈ సమావేశానికి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హాజరు కానున్నట్లు తెలిపారు.

అవినీతికి అడ్డాగా తహసీల్దార్ కార్యాలయం



- పైసలు ఇస్తేనే కదులుతున్న ఫైళ్లు
- డాక్యుమెంట్ రైటర్ల ద్వారా డబ్బుల వసూళ్లు



నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం

తహసీల్దార్ కార్యాలయం అవినీతికి అడ్డాగా మారిందని పలువురు ప్రజలు, రైతులు ఆరోపిస్తున్నారు. కులం, ఆదాయం సర్టిఫికెట్లనుంచి మొదలుకొని పౌతి, వారసత్వం, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, మ్యానువల్ పహాని,సర్వేయర్ రిపోర్ట్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ల పూర్తి వరకు డబ్బులు ఇవ్వనిదే పనులు చేయడం లేదని పలువురు రైతులు, ప్రజలు ఆరోపిస్తున్నారు. మ్యానువల్ పహానీ,భూ సర్వే, వారసత్వ పట్టా మార్పిడి(పౌతి), వారసత్వ సర్టిఫికెట్, ఒక్కో డాక్యుమెంట్ ధరలు నిర్ణయించి రైతుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. భూ రికార్డుల ఆన్లైన్ ముందుకు ముందు ఉన్న రికార్డులకు సంబంధించి మ్యానువల్ పని అవసరం ఉన్న వారికి రికార్డుల్లో ఉన్నది ఉన్నట్టు ఇవ్వడానికి రికార్డులు దొరకడం లేదని కొంతకాలం కార్యాలయం చుట్టూ తిప్పుతూ డబ్బులు ఇవ్వనిదే రికార్డు జిరాక్స్ ప్రతులు ఇవ్వడం లేదని ఆరోపిస్తున్నారు. జిరాక్స్ లకు అయ్యే ఖర్చులు కాకుండా రూ.వేలకు వేలు వసూలు చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. భూ సర్వే కోసం సర్వే ఫీజు (టీపన్) కట్టిన రైతులకు సీరియల్ ప్రకారం సర్వే చేయాల్సిన సర్వేయర్ భూమి సర్వే చేయకుండా డబ్బులు ఇచ్చిన వారికి ముందు, డబ్బులు ఇవ్వని వారికి తన ఇష్టం వచ్చినప్పుడు భూములను సర్వే చేస్తున్నట్లు రైతుల ఆరోపిస్తున్నారు. డబ్బులు ఇచ్చిన రైతులకు ఎక్కువ, డబ్బులు ఇవ్వని రైతులకు తక్కువ భూ కొలతలు చూపిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పట్టాదారు చనిపోతే మరణ ధ్రువీకరణ సర్టిఫికెట్ ఆధారంగా వారి వారసులకు పట్టా భూమిని బదిలీ(పౌతీ)చేయాల్సిన రెవెన్యూ అధికారులు డబ్బులు ఇవ్వని వారిని వారసులు అందరూ కార్యాలయం వద్దకు రావాలని, సంతకాలు పెట్టాలని కాలయాపన చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. వారసత్వం సర్టిఫికెట్ల విషయంలో డబ్బులు ఇచ్చినట్లయితే వారసులు కాకపోయినా సర్టిఫికెట్లు ఇవ్వడమే కాకుండా భూమిని పట్టా చేస్తున్నారని,డబ్బులు ఇవ్వకపోతే నిజమైన వారసులైనప్పటికీ సర్టిఫికెట్ జారీ విషయంలో అలసత్వం చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారనే విమర్శలున్నాయి. మండలంలోని పుట్టపాక, కోతులాపురం గ్రామాల్లో ఇటువంటి సంఘటనలు జరిగినట్టు ఆ గ్రామ రైతులు వాపోతున్నారు. భూ రిజిస్ట్రేషన్లలో రైతులకు ఇబ్బందులు జరగకుండా ఉండేందుకు గత ప్రభుత్వం ధరణి యాప్ ద్వారా తహసీల్దార్ కార్యాలయంలోనే నేరుగా రైతులకు భూమి పట్ట మార్పిడి చేయాలని ఉండగా అందుకు విరుద్ధంగా తాసిల్దార్ కార్యాలయం ముందే 10 నుంచి 15 ధరణి యాపకు సంబంధించిన డాక్యుమెంటు రైటర్లను దుకాణాలు స్థాపించిన రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదు. డాక్యుమెంట్ రైటర్లు రైతులకు తహసీల్దార్‌కు మధ్య మీడియేటర్ గా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. సమస్యలు ఉన్న భూములను రిజిస్ట్రేషన్ చేస్తే ఇంత,స్లాట్ బుకింగ్ తేదీ ప్రకారం రిజిస్ట్రేషన్ చేస్తే ఇంత అని ధరలు నిర్ణయించి రైతుల నుంచి అదనపు డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. తహసీల్దార్‌కు భూ రిజిస్ట్రేషన్ లతోపాటు కార్యాలయం బాధ్యతలు ఉండడంతో కార్యాలయం పని ఉందంటూ,ఫీల్డ్ కు వెళ్లాలంటూ,సెట్ కాన్ఫరెన్స్ లో మీటింగ్ అంటూ,నానా కారణాలు చెప్పి రిజిస్ట్రేషన్ కి వచ్చిన రైతులను సాయంత్రం వరకు నిరీక్షణ చేయిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.ఇదే రోజు రిజిస్ట్రేషన్ చేస్తే ఒక ధర,మరుసటి రోజు రిజిస్ట్రేషన్ చేస్తే ఇంకో ధర,లేదంటే స్లాట్ రద్దయిపోతుందని భయభ్రాంతులకు గురిచేస్తూ రైతుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి.ఇప్పటికైనా సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని తాసిల్దార్ కార్యాలయం అవినీతిపై చర్య తీసుకోవాలని కోరుతున్నారు. కార్యాలయంలో జరుగుతున్న అవినీతిపై వివరణ కోరెందుకు నవతెలంగాణ పలుమార్లు తాసిల్దార్ కృష్ణకు ఫోన్ చేయగా ఫోన్ తీయడం లేదు.వాట్సప్ ద్వారా మెసేజ్ ని పంపడంతో స్పందించిన తాసిల్దార్ వాట్సప్ మెసేజ్ ద్వారానే వివరణ ఇచ్చారు.

నా దృష్టికి రాలేదు : తహసీల్దార్ ఎం.కృష్ణ

తహసీల్దార్ కార్యాలయానికి వివిధ పనుల కోసం వచ్చే రైతులు ప్రజల వద్ద డబ్బులు తీసుకోవడం లేదు. డబ్బులు తీసుకుంటున్నట్లు నా దృష్టికి రాలేదు. బాధితులు రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తే విచారించి చర్యలు తీసుకుంటా



రైతుబంధుపై సలహాలు, సూచనలపై మహాసభ

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

భువనగిరి మండలంలో చందుపట్ల పీఏసీఎస్ బ్యాంకు పరిధిలో ఎనిమిది గ్రామాల రైతుల నుంచి చందుపట్ల రైతు వేదికలో రైతు భరోసాపై సలహాలు సూచనలపై బ్యాంకు చైర్మెన్ మందడి లక్ష్మీనర్సింహారెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ముఖ్యఅతిథిగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ హాజరై మాట్లాడారు. ప్రత్యేక మహాజన సభ సమావేశంలో రైతు భరోసా (రైతుబంధు)పై సంఘ రైతు సభ్యులు సాగుబడి చేస్తున్న భూములు, వ్యవసాయం చేస్తున్న భూములు,దున్నిన వారిదే భూమి అన్నట్టుగా దున్నిన భూమికే రైతు భరోసా (రైతు బంధు) ఇవ్వాలని, ఒక పంట దున్నిన, మరొక పంట ఖాళీగా ఉంచిన మొత్తం మీద దాదాపుగా 10 ఎకరాలు వరకు భూములు ఉన్నవారికి, ఇన్కమ్ టాక్స్(I.T) ఒక లక్ష రూపాయలు లోపు చెల్లించే వారికి, ప్రజాప్రతినిధులైన సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, ప్రభుత్వ ఉద్యోగులు కిందిస్థాయి అధికారులకు రైతు భరోసా అమలు చేయుటకు సభ్యులందరూ అభిప్రాయాలు తెలియజేశామన్నారు.కొండలకు, గుట్టలకు, ప్లాట్లకు, నాలా కలెక్షన్ ఉన్నవాటికి, భూములకు రైతు భరోసా ఇవ్వకూడదని, ప్రజాప్రతినిధులుగా ఉన్న ఎమ్మెల్యే ఎమ్మెల్సీ, ఎంపీ, ప్రభుత్వ ఉద్యోగులు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు, విదేశాలలో స్థిరపడిపోయిన వారికి రైతు భరోసా (రైతుబంధు) ఇవ్వకూడదని రైతులందరూ తెలిపారు.గత ప్రభుత్వం భూములు ఉన్న రైతులందరికీ రైతు బంధు పథకం వర్తింపజేసి, విమర్శలు ఎదుర్కొందని, ఈ రైతు భరోసా పథకంపై నియమ నిబంధనలు, అమలుపై నేటి ప్రభుత్వం, అధికారులు వారే నిర్ణయించాలని తెలిపారు. అనంతరం బ్యాంక్ అధ్యక్షులు మందడి లక్ష్మీనర్సింహారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పండిన ప్రతి గింజకు మద్దతుధర ఎలా వర్తిస్తుందో, దున్నిన ప్రతి ఎకరానికి,సాగు చేస్తున్న భూములకు రైతుభరోసా (రైతుబంధు) వర్తించాలి అన్నట్టుగా, రైతుబంధు పథకం భూములకు అకౌంట్‌లో వేసే డబ్బులకు బదులు రైతులు సాగుబడి చేసి నేలను సారవంతం చేసి వ్యవసాయ చేస్తూ పంటలు పండిస్తూ వారి, అభివృద్ధికి తోడ్పడుతూ, సాగు రైతుల మేలు కోసం, రైతులందరికీ చేయూత అందించాలన్నారు. వరి పంటలకు మద్దతు ధర, వాణిజ్య పంటలు కందులు, పెసలు, పత్తి ఇతర, పాడిపరిశ్రమ రంగాన్ని అభివృద్ధి చేసుకోవడానికి పాలకు మద్దతుధరతో పాటు, బోనస్‌గా రూ.500 బదులు రూ.1,000 బోనస్ ప్రకటిస్తే రైతు భరోసా (రైతుబంధు) పథకం అవసరం ఉండదన్నారు.ఈ సమావేశంలో ఆ సంఘం పాలకవర్గ సభ్యులు, జిల్లా సహకార శాఖకు సంబంధించిన సీనియర్ ఇన్‌స్పెక్టర్, ఫీల్డ్ ఆఫీసర్, మండల వ్యవసాయఅధికారి, గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి, పీఏసీఎస్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పారదర్శకతతో విధులు నిర్వర్తించాలి

డిప్యూటీ సీఈవో శర్మ

నవతెలంగాణ-గరిడేపల్లి



ప్రభుత్వ ఉద్యోగులు పారదర్శకతతో పాటు ప్రజాప్రతినిధులతో కలిసి సమన్వయంతో పనిచేసి రాణించాలని సూర్యాపేట జిల్లా పరిషత్ డిప్యూటి సీఈఓ శర్మ అన్నారు. గరిడేపల్లిలో ఎంపిడివోగా పనిచేసి పదవీ విరమణ పొందిన ఎంపిడివో వనజను ఆదివారం సన్మానోత్సవ సభ నిర్వహించి ఘనంగా వీడ్కోలు పలికారు. ఎంపిపి పెండెం సుజాతశ్రీనివాస్ గౌడ్ ఆధ్యక్షతన జరిగిన ఈ సన్మానసభలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీ, పదవి విరమణ అనేది సర్వ సాధారణమన్నారు. అధికారులు తమ విధులను అందరి సహకారంతో నిర్వహించినచోట అందరి గుర్తింపు పొందుతారని తెలిపారు. అధికారులు కార్యాలయంలో పనిచేసే తోటి అధికారులు, సిబ్బందితో పాటు ప్రజాప్రతినిధులతో కలిసి ప్రవన్వయంతో పనిచేస్తే లక్ష్యసాధన సులభమవుతుందన్నారు. ఎంపిడివో వనజ పదవి విరమణ పొందిన అనంతరం కూడా సమాజసేవలో భాగస్వామ్యులు కావాలని ఆయన ఆకాంక్షంచారు. మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతు ఎంపీడీఓ వనజ అందించిన సహకారంతో మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను పూర్తిచేయగలిగామని తెలిపారు. సర్పంచులు, ఎంపిటిసిలతో ఎంతో హుందాగా పనిచేస్తు వారందరితో పనిచేస్తు మండలాన్ని అభివృద్ధి చేయటంలో భాగస్వామ్యులుగా నిలిచారని తెలిపారు. మండలంలో ఎంపిడివోగా బాధ్యతలు చేపట్టిన అనంతరం కొన్ని ఒడిదుడుకులు వచ్చినప్పటికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో వాటిని అధిగమించి ముందుకెళ్లామని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనుల అమలుచేయటంలో ఎంతో చిత్తశుద్ధిని ప్రదర్శించి పూర్తిచేసేవారని తెలిపారు. ఎంపిడివో వనజ విధినిర్వహణలో అందరికి ఆదర్శంగా ఉండేవారని తెలిపారు. ఎంపిపి పెండెం సుజాత మాట్లాడుతు తాను ఎంపిపిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఎంపిడివోగా వచ్చిన వనజతో 5సంవత్సరాలు ప్రయాణం చేయటం ఎంతో అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. మొదట పదవి విరమణ పొందిన కస్మంతరెడ్డి వనజ దంపతులను పూలమాలలతో శాలువలతో ఎంపిపి పెండెం సుజాత శ్రీనివాస్ గౌడ్ దంపతులు మనంగా సన్మానించారు. కార్యక్రమంలో పెన్ పాడు మాజి ఎంపిపి భుజంగరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం. అంజన్ రెడ్డి, మండల సిపిఎం పార్టీ కార్యదర్శి షేక్ యాకూబ్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసెడెంట్ మూలగుండ్ల సీతరాంరెడ్డి, ఎంపిటిసిలు బాల్దూరి సందీప్, పరమేష్, చాంద్మాయా, వెంకటరెడ్డి, హుజుర్నగర్ ఎంపిడివో లావణ్య, మండల విద్యాధికారి చత్రునాయక్, ఎంపివో మౌలానా, సూపరెండెంట్ అబ్దుల్ సుభాని, ఏపివో సురేష్, ఈసి సుజాత, పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, మాజి సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి

నవతెలంగాణ-నాంపల్లి

శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి ప్రజలకి ఇచ్చిన వాగ్దానాలన్నిటిని అమలు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి డిమాండ్ చేశారు. ఆదివారం ఆ పార్టీ నాంపల్లి మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు 8 నెలలు అవుతున్నా ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను ఒకటి రెండు హామీలు తప్ప అన్ని హామీలను నెరవేర్చింది లేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుపరచడం కోసం టైం బాండ్ నిర్ణయించి అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాలు లేని పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని , వృద్ధులకు పింఛను 4000 వేలు వికలాంగులకు 6000 వేలకు పెంచి అమలు చేస్తానన్న వాగ్దానాన్ని అమలుపరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీం మండల కమిటీ సభ్యులు కొమ్ము లక్ష్మయ్య, వాసిపాక ముత్తిలింగం, పల్లేటి వెంకటయ్య, నాంపల్లి శంకర్, నాగభూషణ్, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

చల్లూరులో ప్రజా సేవాసమితి పరామర్శ, సాయం

నవతెలంగాణ-రాజపేట

ఇటీవల చల్లూరు గ్రామంలో చెంచు ఆయులయ్య కుర్మ మృతి చెందగా కుటుంబాన్ని ప్రజా సేవసమితి సభ్యులు ఆదివారం కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రజా సేవ సమితి కో ఆర్డినేటర్ మటూరి బాలరాజుగౌడ్ మాట్లాడుతూ చెంచు ఐలయ్య గ్రామంలో అకస్మాత్తుగా చనిపోవడం చాలా విచారకరమన్నారు.కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ నివాళలర్పించి సేవా సమితినుండి వారికి ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో సేవా సమితి జనరల్ సెక్రెటరీ పోతరాజుశేఖర్,మండల జనరల్ సెక్రెటరీ కుర్మా సంఘం,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బింగి. కర్నాకర్, చల్లూరు కురుమ సంఘం అధ్యకులు చెట్టుకురికుమార్, కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గుంటికర్నాకర్, గమ్మల ప్రభాకర్ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా వెలిమినేట్ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మెన్ ఎన్నిక

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల మండలం వెలిమినేడు గ్రామములో ఆదివారం జరిగిన పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మారగొని యాదయ్యను చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్‌ను కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, డైరెక్టర్‌లు దేవిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ఏనుగు మల్లరెడ్డి, ఏర్పుల నర్సింహ, ఏనుగు చంద్రకళ, ఉంగరాల పటేల్, మెడబోయిన అంజయ్య,అంతటి.నర్సింహ, పిఎసిఎస్ వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ,గోలి గణేష్, కాటం సత్తయ్య, దేశబోయిన లింగస్వామి, చీమల వీరేశం, కొంపల్లి వెంకటరెడ్డి, దేశబోయిన మల్లేష్, ఏనుగు.పద్మారెడ్డి, అంతటిరాజు, గోలి మహేష్, చిరగొని బాలు, చిరగొని గణేష్, గుర్రం జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.



సిరిపురం పాలసంఘం చైర్మెన్ పదవి సీపీఐ(ఎం) కైవసం

- నూతన చైర్మెన్‌గా ఎన్నికైన బల్గూరి ఉపేందర్

నవతెలంగాణ-రామన్నపేట

సిరిపురం పాల ఉత్పత్తిదారుల సొసైటీ చైర్మెన్ పదవిని సీపీఐ(ఎం) కైవసం చేసుకుంది.పార్టీకి చెందిన బల్గూరి ఉపేందర్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ పాలఉత్పత్తిదారుల సంక్షేమం కోసం పాటుపడతానని, సంఘం సక్రమంగా కొనసాగేందుకు కృషి చేస్తానని తెలిపారు.పాడి రైతుల అభివృద్ధికి పాటుపడతామని తెలిపారు.

నూతన చైర్మెన్‌ను అభినందించిన సీపీఐ(ఎం) నాయకులు

సిరిపురం పాలసంఘం నూతన చైర్మెన్‌గా ఎన్నికైన బల్గూరి ఉపేందర్‌ను రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్‌రెడ్డి, ఎంపీటీసీ బడుగు రమేష్, పార్టీ మండల నాయకులు బల్గూరి అంజయ్య, శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి, రాపోలు భాస్కర్, అంబటి సురేందర్ రెడ్డి తదితరులు శుభాకాంక్షలు తెలుపుతూ ప్రత్యేకంగా అభినందించారు.



గ్రామాలను అభివృద్ధి చేయడమే తమ లక్ష్యం

- జెడ్పీ చైర్మెన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

గ్రామాలను అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని జెడ్పీ చైర్మెన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి అన్నారు. ఆదివారం పోచంపల్లి మండలంలోని దేశ్‌ముఖి గ్రామంలో జెడ్పీ నిధులు రూ.10 లక్షలతో, ఐదు లక్షల రూపాయలు పాఠశాల అదనపు తరగతి గది బిల్డింగ్,కనుముకులలో 10 లక్షల రూపాయలు ఐదు లక్షలు, యువజన సంఘం కాంపౌండ్‌వాల్ ఐదు లక్షలు,స్మశానవాటిక కాంపౌండ్‌వాల్ దోతిగూడెం 10 లక్షల రూపాయలు బీసీ బిల్డింగ్5 లక్షల రూపాయలు గౌడ సంఘం కాంపౌండ్‌వాల్ పనులకు శంకుస్థాపన ఆయన శంకుస్థాపనచేసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి,జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, ఎంపీడీవో భాస్కర్, పీఏసీఎస్ చైర్మెన్ కందడి భూపాల్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షురాలు బత్తుల మాధవి శ్రీశైలంగౌడ్, ఎం ఓ మజీద్ ,స్పెషలాఫీసర్ స్వప్న, ఎంపీటీసీ చిల్లర జంగయ్య,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముత్యాల మహిపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ దుర్గం స్వప్న నరేష్‌యాదవ్, కోట అంజిరెడ్డి, పగిళ్ల స్వప్నరామిరెడ్డి, లింగస్వామి, కనుమోని కుమార్, శ్రీశైలంఉపేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎంపీడీవో పదవి విరమణ

నవతెలంగాణ-మఠంపల్లి

మండల ఎంపీడీవోగా పనిచేస్తు పదవీ విరమణ చేసిన మామిడి జానకి రాములుకి ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి ముదావత్ పార్వతి కొండానాయక్ అధ్యక్షతన ఉద్యోగులు, సిబ్బంది,ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో మంత్రి ఉత్తమ్ పీఆర్ ఓ కిష్టిపాటి వెంకటరెడ్డి,ధర్మయ్య, ఇన్చార్జ్ ఎంపీడీవో ఆంజనేయులు, ఏపీవో ఉమా, ఏపీఎం సౌజన్య, సందీప్, టిఏలు బుంగయ్య, నరసింహ కార్యదర్శులు నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, సుధాకర్, జైసన్ రాజా, సైదులు,ఉమా, జ్యోతి నారమ్మ,నరేష్,మహేష్,ప్రవీణ,చంద్రశేఖర్,చంటి,శ్రీకాంత్‌రెడ్డి,మట్టయ్య,ఉమాదేవి పాల్గొన్నారు

ప్రజాసేవలో మన్ననలు పొందిన నాయకులకు ఎల్లపుడూ గుర్తింపు: ఎమ్మెల్యే సామేలు

నవ తెలంగాణ-మద్దిరాల

ప్రజాసేవలో మన్ననలు పొందిన ప్రతీ ప్రజా ప్రతినిధులకు ఎల్లపుడూ గుర్తింపు వుంటుందని శాసన సభ్యులు మందుల సామేల్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపిపి గుడ్ల ఉపేంద్ర వెంకన్న అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జులై 3న ఎంపీటీసీల పదవి కాలం ముగుస్తుందని గత ఐదు సంవత్సరాలుగా ఎంపీటీసీలుగా ఎన్నుకోబడిన సభ్యులు మీ గ్రామాల్లో ప్రజలకు ఎంతో సేవా చేశారని అన్నారు. ప్రజల మన్ననలు పొందిన నాయకులు ముందు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదిగి ప్రజలకు మరింత సేవ చెయ్యాలని కోరారు. అనంతరం మండల పరిధిలోని మామిళ్ల మడవ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వాసంపల్లి వెంకటరెడ్డి తండ్రి అయిన వాసంపల్లి రాంరెడ్డి మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కాల అవిలామల్లు యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నూకల జగన్ రెడ్డి పచ్చిపాల వెంకన్న యాదవ్ ఎల్లు అశోక్ రెడ్డి ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి వైస్ ఎంపీపీ శ్రీరామ్ రెడ్డి పాల్గొన్నారు.